
జీవనదుల పరిరక్షణే లక్ష్యం



జీవనదుల పరిరక్షణే లక్ష్యంగా కృష్ణానది పరివాహక ప్రాంతంలో పర్యటిస్తున్నట్లు కృష్ణానది పరిరక్షణ కమిటీ సభ్యులు, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత డాక్టర్ రాజేంద్రసింగ్ తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద బుధవారం ప్రారంభమైన ఈ యాత్ర మద్దూరు, పాప వినాశనం, హంసలదీవి, పెనుమూడి మీదుగా గుంటూరు జిల్లా కొల్లూరు చేరుకుంటుందన్నారు.

12

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
★★★★★★
20 అమరావతి కృష్ణా
గురువారం 3 ఆగస్టు 2017



ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

- లూబ్రికెంట్స్ తయారీ పరిశ్రమ దగ్ధం
- సంస్థలో ముందస్తు జాగ్రత్త చర్యలు నిల్
- రూ. కోటి ఆస్తినష్టం

- మెయిన్‌లో

కంచికచర్ల - నందిగామ ఔటర్‌కు మోక్షం ఎప్పుడు?

- కేంద్రం నుంచి నిధుల విడుదలలో జాప్యం
- తరచూ ప్రమాదాలు

7

పంట పండాలి!

- రెయిన్‌గన్స్ వినియోగం
- ఖరీఫ్‌కు నీటి ఎద్దడి లేకుండా చర్యలు
- ఆరుతడి పంటలనూ ఆదుకోవాలి
- వ్యవసాయశాఖ కసరత్తు
- లక్షా 90వేల హెక్టార్లలో సాగు పూర్తి



రైతు పంట పండాలి. ఖరీఫ్‌కు పూర్తి స్థాయిలో నీరందాలి. ఆరుతడి పంటలనూ ఆదుకోవాలి. అందుకే నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పంటల రక్షణే లక్ష్యంగా అవసరమైన చోట రెయిన్ గన్స్ ఉపయోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ దిశగా వ్యవసాయశాఖ కసరత్తు చేస్తోంది. జిల్లాలో ఇప్పటికి లక్షా 90 వేల హెక్టార్లలో ఖరీఫ్ సాగు పూర్తికాగా, వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పలు చోట్ల సాగునీటి ఎద్దడి తలెత్తుతోంది. ఆ పరిస్థితిని నివారించేందుకు రెయిన్‌గన్స్ వినియోగమే ఏకైక మార్గం.

12లో

ఓటే వజ్రాయుధం

స్పెషల్ డ్రైవ్‌లో 52,529 మంది నమోదు

ముగిసిన స్పెషల్ డ్రైవ్

- విజయవాడ సెంట్రల్‌లో అత్యధికం, తిరువూరులో అత్యల్పం
- చేర్పులు, మార్పులకు 16,342 దరఖాస్తులు

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం. మంచి నేతలను ఎన్నుకోవడానికి సాధనం. అందుకే మాకూ ఓటు కావాలంటూ జిల్లాలో 52,529 మంది దరఖాస్తు చేశారు. కొత్త ఓటర్ల కోసం జూలై 1 నుంచి 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువత కోసం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో అత్యధికంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఓటర్ల నమోదు జరిగింది. అత్యల్పంగా నమోదు తిరువూరులో కనిపిస్తోంది. జాబితాల్లో చేర్పులు, మార్పులకు 16 వేలకు పైగా విజ్ఞప్తులు వచ్చాయి. జూలై 31తో నమోదు ప్రక్రియ పూర్తి కాగా పరిశీలన అనంతరం సెప్టెంబరులో ఓటర్ల తుది జాబితా విడుదల చేయనున్నారు.



9లో

మండు వేసవిలోనూ రక్షిత నీరందిస్తాం

- రాజుల కొట్టాడలో పైపులైన్ ప్రారంభోత్సవం
- పట్టిసీమవల్లే డెల్టాకు సాగునీరు : మంత్రి కామినేని



గోదావరి జలాలను కొల్లేరు గ్రామాలకు తరలించేందుకు ఏర్పాటు చేసిన పైప్‌లైన్ శిలాఫలకాన్ని కొట్టాడలో ఆవిష్కరిస్తున్న మంత్రి కామినేని

19



సందేహాల నివృత్తి కోసం వచ్చిన వారితో ఆడిట్ కార్యాలయాల్లో సందడి


విజయవాడలో ఎస్.ఎ.నాయుడు కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టిన్, పాన్ సౌలభ్యకేంద్రం

- అబద్దాలు చెబితే అడ్డంగా దొరికిపోతారు
- జిల్లాలో ప్రస్తుతం 40 వేలమందికి పైగా చెల్లింపుదారులు
- చెల్లింపుదారుల కోసం గాలం వేస్తున్న అధికారులు
- టాప్ పన్ను చెల్లింపుదారులు 20 వ్యాపార సంస్థలు
- రూ 6.16 కోట్లు పన్ను చెల్లించిన మిల్క్‌ఫ్యాక్టరీ యాజమాన్యం

పన్నుల వల

సాంకేతికత పట్టిస్తుంది : ప్రముఖ ఆడిటర్ ఎస్.ఎ.నాయుడు



పన్ను చెల్లింపుదారులు ఇంకా పెరగాలి. పన్ను చెల్లింపు విషయంలో ఎటువంటి జాప్యం పనికిరాదు. అలాగే రిటర్న్‌లలో వివరాలు కూడా తప్పుగా నమోదు చేయకూడదు. వివరాలు తప్పుగా నమోదు చేసి మాకేమిలే అని భరోసాగా కూర్చుంటే ఇబ్బందులలో పడతారు. ఇప్పటి వరకు రెండు మూడు పాన్‌కార్డులను కొందరు వినియోగించారు. అయితే విజయవాడలో ఇటువంటి దాఖలాలున్నట్లుగా సమాచారం లేదు. రెండు మూడు పాన్‌కార్డులుంటే, ఆదాయ వనరులను కూడా వేర్వేరుగా చూపించి టాక్స్ రిటర్న్ కోరేవారు. ఇటువంటి పనులు చేయకుండా ఉండడం కోసమే ఇప్పుడు రిటర్న్‌లకు ఆధార్ లింక్ చేయమని ఆదాయ పన్ను శాఖ సమయం కూడా ఇచ్చింది. ఆధార్ నెంబరుతో ఆ వ్యక్తికున్న ఆస్తుల వివరాలన్నీ బయటికొస్తాయి. దీంతో దాచిపెడితే చిక్కుల్లో చిక్కుకోవాల్సిందే. వాస్తవ వివరాలను వందమందిలో పదిమంది వెల్లడించరని మాకున్న సమాచారం. ఆధార్ లింక్ చేయడం వల్ల ఆడిటర్లకు కూడా మదింపు చేయడానికి చాలా సులువుగా ఉంటుంది. ఆడిటింగ్ కార్యాలయంలో పాన్, టిన్ కార్డులను, ఆధార్ అనుసంధానం కోసం ఒక విభాగాన్ని ఏర్పాటు చేశాం. ఇటువంటి విభాగం మరెక్కడా లేదు. ఆ తరువాత బయట ఉండే రెండు మూడు కంపెనీలలో ఆధార్‌కార్డును తీసుకోవచ్చు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

"ఆదాయ పన్ను రిటర్న్‌లు సకాలంలో దాఖలు చేయండి, పన్ను మినహాయింపులను కూడా ఖచ్చితమైన వివరాలతో కోరండి, పన్ను చెల్లించి దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి సహకరించండి" అనే నినాదాలతో ఆదాయ పన్నుశాఖ ప్రచార హోరు కురిపిస్తోంది. ఈ మేరకు పన్ను చెల్లింపు దారులు ఏ మేరకు సిరులు కురిపిస్తారన్నది వేచి చూడాలి. విజయవాడలో దాదాపు 12 నుంచి 15 వేల మంది పన్ను చెల్లింపు దారులు ఉన్నట్లు అంచనా. ఆదాయ పన్ను శాఖ అధికారులు పన్నుపరిధిలోకి ఎంత మంది వస్తారోనన్న దానిని అన్వేషించే క్రమంలో వ్యాపారులకు గాలం వేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,89,834 మంది ఇప్పటివరకు ఇ-ఫైలింగ్‌లో రిటర్న్‌లు దాఖలు చేశారు. జిల్లా నుంచి సుమారు 40 వేలమందికి పైగా ఉంటారని అంచనా...

ఆదాయ పన్నుశాఖ పరిధిలోకి వచ్చే వారి వివరాలను ప్రభుత్వం ప్రకటించింది. జిల్లా పరిస్థితికి వస్తే అనలిస్టుల అంచనాల మేరకు ఐదు లక్షలకు మించి ఆదాయం ఉన్న వారు సుమారు 25 వేల మంది దాకా ఉన్నారు. వీరి సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. 5 నుంచి పది లక్షల ఆదాయం పొందేవారు సుమారు పది వేల మంది వరకు ఉంటారు. 10 నుంచి 20 లక్షలలోపు ఆదాయం పొందేవారు సుమారు రెండు వేల మంది ఉన్నారని అంచనా. అలాగే 20 నుంచి 40 లక్షల ఆదాయం వచ్చేవారు 2,500 మంది ఉంటారు. 50 లక్షల నుంచి కోటి ఆదాయం ఉన్న వారు సుమారు 900 నుంచి 1000 వరకు ఉంటారని అంచనా. అయితే పూర్తిగా అధికారిక లెక్కలు వస్తే ఈ సంఖ్యలో మార్పు ఉండే అవకాశం ఉంది. ఆదాయ పన్ను శాఖ కూడా ఏరోజు కారోజు దేశవ్యాప్త, రాష్ట్రవ్యాప్తంగా రిటర్న్‌లు దాఖలు చేసిన వారు, పన్ను చెల్లింపుదారుల వివరాలను వెబ్‌సైట్‌లో పెడుతోంది.

గత ఏడాది పెద్ద నోట్ల రద్దు అనంతరం కేంద్ర ప్రభుత్వం నల్లధనాన్ని వెలికితీసేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఎక్కువ మందిని ఆదాయ పన్ను శాఖ పరిధిలోకి తీసుకురావటానికి వివిధ రకాలుగా ఒత్తిడి పెంచింది. బ్యాంకు లావాదేవీల విషయంలో కూడా పలు నియంత్రణలను ఆర్‌బీఐ ప్రకటించింది. నగదు లావాదేవీలలో పారదర్శకత పెరుగుతుండటంతో ప్రజలు కూడా తమ ఆదాయాన్ని ప్రకటించేందుకు సిద్ధపడుతున్నారు. 2017 మార్చితో ముగిసిన ఎసెస్‌మెంట్ సంవత్సరానికి రిటర్న్‌లు దాఖలు చేయడానికి జూలై 31 వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని ప్రకటించినా, రెండు, మూడు రోజుల పాటు సర్వర్ మొరాయించడంతో ఈనెల ఐదు వరకు గడువును పెంచారు. ముందుగా రిటర్న్‌లు దాఖలు చేయాలని, అధార్ నెంబరును అనుసంధానం చేయడానికి ఆగస్టు నెలాఖరు వరకు సమయం తీసుకోవచ్చునని ఆదాయ పన్నుశాఖ ప్రకటించింది. దీనిని రెండు అర్థాలుగా చెబుతున్నారు. సర్వర్ మొరాయించడం ఒక కారణం కాగా, సమయం ఇస్తే ఇంకా మరికొంతమంది రిటర్న్‌లు దాఖలు చేయడానికి అవకాశం ఉంటుందని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

విజయవాడలో అత్యధికంగా పన్ను చెల్లించేవారు సుమారు 20 మంది మాత్రమే ఉన్నారు. వీటిలో అత్యధికంగా పెద్ద పెద్ద వ్యాపారస్తులే ఉన్నారు. జల్లా పాల ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ కిందటి ఎసెస్‌మెంట్ ఇయర్‌కు రూ 6.16 కోట్లు పన్ను చెల్లించింది. అంతకుముందు ఎసెస్‌మెంట్ ఇయర్‌కు రూ 4.84 కోట్లు పన్ను చెల్లించింది. ఇటీవల కొద్ది రోజుల క్రితం అత్యధికంగా పన్ను చెల్లించిన వారికి ఆదాయపన్నుశాఖ సత్కారం కూడా చేసింది.. మిల్క్ ఫ్యాక్టరీ ఎండీ బాబూరావు సత్కారం అందుకున్న వారిలో ఒకరు. ఆయన మాట్లాడుతూ, పన్ను చెల్లించే విషయంలో తాము చాలా ముందుం టామని తెలి పారు. ముందు పన్ను చెల్లించిన తరువాతే తాము ఏపనైనా చేస్తామని తెలిపారు. ఏటికేడాది పన్ను చెల్లింపు మొత్తం కూడా రెండు నుంచి మూడు కోట్ల వరకు పెరుగుతోందని చెప్పారు. పన్ను చెల్లిస్తే ఉండే ఆనందం ఇంక దేంట్లోను ఉండదని వ్యాఖ్యానించారు.


డాక్టర్ బాబూరావు, మిల్క్ ఫ్యాక్టరీ ఎండీ

చైతన్యానికి సంకేతం




ప్రతి ఏడాది ఆదాయ పన్నుదారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది.. ఇంకా పెరగాలి, ఇది జనచైతన్యానికి సంకేతం. ఆదాయ పన్ను శాఖ నైపుణ్యానికి, ప్రజల నైతిక విలువలకు, పన్ను చెల్లింపు బాధ్యతకు చక్కటి నిదర్శనం. ఈ ఫైలింగ్ ద్వారా రిటర్న్‌లు దాఖలు చేయవచ్చు. పన్నుచెల్లింపుదారులకు అయకార్ సేవా సంస్థలు సహకరిస్తున్నాయి. పన్ను చెల్లించడం బాధ్యతగా భావించాలి. ముఖ్యంగా రిటర్న్‌లు దాఖలు చేసే వారు తమ పుట్టినతేదీని తప్పు వేస్తే ఇబ్బందులు ఎదురవుతాయి.

ఆదాయ పన్నుశాఖ జాయింట్ కమిషనర్ సత్యానంద్

ఎవరెవరు ఏయే రిటర్న్‌లు దాఖలు చేయాలో తెలుసా?

1 వ నెంబరు రిటర్న్ వేతనాలు, ఇల్లు ద్వారా ఆదాయం రూ. 50 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయం వచ్చేవారు
2 వ నెంబరు హిందూ అన్‌డివైడెడ్ ఫ్యామిలీకి సంబంధించినది
3 వ నెంబరు వ్యక్తులు, హిందూ ఆన్‌డివైడెడ్ ఫ్యామిలీ(హెచ్‌యుఎఫ్), ఆస్తులు, వ్యాపారాలున్నవారు
4వ నెంబరును సుగమ్ అని కూడా పిలుస్తారు. వ్యాపారులు, వృత్తిదారులు
5వ నెంబరు వ్యక్తులుగా కాకుండా హెచ్‌యుఎఫ్ తదితరులు
6వ నెంబరు సెక్షన్ 11 ప్రకారం క్లియర్ చేయని కంపెనీలు
7 139-4ఎ, 139(4బి),139(4సి),139(4డి) 139 (4ఇ),139(4ఎఫ్) కిందకు వచ్చేవారంతా.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 11 నుంచి నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ ఒకటి వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాల కారణంగా ఎటువంటి సేవా టికెట్లు దర్శనాలు, జారీచేయబడవు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపి వేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొంద వచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

రూ. 20 వేల కోట్లతో

మానవ వనరుల అభివృద్ధి

గంపలగూడెం: మానవ వికాసానికి తోడ్పడే విద్యను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మానవ వనరులకు రూ.20వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. ఆమె మండలంలోని పలు గ్రామాల్లోని హైస్కూల్స్‌లో నిర్మించిన అదనపు తరగతి గదులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో విద్యను అభివృద్ధి పరిచేందుకు మోడల్ స్కూల్స్ నిర్మించామని, జిల్లాలో రెడ్డిగూడెం, గంపలగూడెంలలో మోడల్స్ స్కూల్స్‌ను నిర్మించారన్నారు. ఇంగ్లీష్ మీడియం అవసరాన్ని గుర్తించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఆంగ్ల భాషను ప్రవేశపెట్టామన్నారు. తెలుగుభాషను కాపాడుకుంటూనే పోటీ ప్రపంచంలో రాణించేందుకు గాను నేడు ఇంగ్లీష్‌కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. మోడల్ స్కూల్లో 9 నుంచి ఇంటర్ వరకు జరిగి క్రీడల్లో నైపుణ్యం చూపించిన వారికి టీచర్లుగా పనిచేసేందుకు అవకాశం కల్పించడం ప్రయోగాత్మకంగా చేపట్టామని ఆమె తెలిపారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని, ప్రభుత్వ పాఠశాల్లో మధ్యాహ్న భోజనం, దుస్తులు, పుస్తకాలు, ఆడపిల్లలకు సైకిళ్ళు, తదితర మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. పదవ తరగతి వరకు చదివించి ఆడపిల్లలను వివాహాలు చేస్తున్నారని తాము ఉన్నత చదువులు చదివే వరకు వివాహాలు చేసుకోమని బాలికలు ప్రమాణం చేయాలని చెబుతూ వారితో ప్రమాణం చేయించారు. అంతకుముందు కనుమూరు చెన్నారెడ్డి హైస్కూల్లో ఆర్ఎంఎస్ఏ నుంచిమంజూరు చేసిన రూ.28 లక్షలు, గంపలగూడెం హైస్కూల్లో రూ.26, సత్యాలపాడు హైస్కూల్లో రూ.35 లక్షలతో నిర్మించిన అదనపు గదులు, పెదకొమిర మోడల్ స్కూల్లో రూ.1.29 కోట్లతో నిర్మించిన బాలికల వసతిగృహాన్ని గద్దె అనురాధ ప్రారంభించారు.



మోడల్ స్కూల్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ గద్దె అనురాధ

కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాసు, జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకట కృష్ణారావు, మండల టీడీపీ అధ్యక్షుడు రేగళ్ళ వీరారెడ్డి, ఎన్ఎస్‌పి ఎడమకాలువ కమిటీ ఛైర్మన్ వై. పుల్లయ్యచౌదరి, తిరువూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ సీతారామప్రసాద్, సర్పంచ్ రమాదేవి, వేముల సత్యవతి, ఎంఈవో సోమశేఖరనాయక్, ప్రభాకర్, శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ మేరీప్రతిష్ఠ, ఎంపీడీవో కుర్రా ప్రభాకరరావు పాల్గొన్నారు.


పుల్లేరు నుంచి నీరు వచ్చేందుకు తవ్వుతున్న కిష్టయ్య బోదె

కిష్టయ్య బోదె తవ్వకం ప్రారంభం

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

పామర్రు: సుమారు 400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే కిష్టయ్య బోదె తవ్వకం పనులను బుధవారం జాతీయ రహదారి విస్తరణ నిర్మాణ సంస్థ యంత్రాలతో ప్రారంభించారు. పామర్రు, బందరు రోడ్డులో పుల్లేరు నుంచి ఏర్పడిన కిష్టయ్య బోదె (పామర్రు డిపి) జాతీయ రహదారి విస్తరణలో కనుమరుగవడంతో, 400 ఎకరాల ఆయకట్టులో ఖరీఫ్ వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై ఆంధ్రజ్యోతిలో బోదెల కనుమరుగు శీర్షికతో కథనం ప్రచురితం కాగా, అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు. ఇరిగేషన్ గుడ్లవల్లేరు డివిజన్ కౌతవరం సెక్షన్ ఏఈఈ రాజ్యలక్ష్మి కనుమరుగైన బోదెను పరిశీలించి, జాతీయ రహదారుల విస్తరణ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి పలు సూచనలు చేయగా, వారు అంగీకరించి బుధవారం యంత్రాలతో తవ్వకం పనులను చేపట్టారు. విజయవాడ మచిలీపట్నం ప్రధాన రహదారికి దిగువన ఏర్పాటు చేసిన తూముల ద్వారా రహదారికి ఇరువైపులా ఉన్న పొలాలకు సాగునీరు సరఫరా అవుతుంది. రహదారి కింద తూములకు ఏర్పడిన ఆటంకాలను ఎక్స్‌కవేటర్‌తో తొలగించారు. అనంతరం జేసీబీతో పుల్లేరు నుంచి ప్రత్యామ్నాయ కిష్టయ్యబోదె తవ్వకం పనులు చేపట్టారు. బోదె తవ్వకం పూర్తయితే పుల్లేరు నుంచి నీటిని బోదెలోకి విడుదల చేస్తారు. రహదారి దిగువన ఇప్పటికే ఏర్పాటై ఉన్న తూముల ద్వారా ఇరువైపులా ఉన్న పొలాలకు సాగునీరు అందుతుంది. స్థానిక రైతులు పెరుమాళ్ళ రాధాకృష్ణ, వల్లూరుపల్లి గణేష్‌లు బోదె తవ్వకం పనులను పరిశీలించారు.

అన్ని గ్రామాలకు మౌలిక వసతులు

వత్సవాయి: తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని అన్నారు. మండలంలోని లింగాలలో బుధవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌తో కలసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. టాటా ట్రస్టు ద్వారా అన్ని గ్రామాల్లో వైద్య సదుపాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ టి. జనార్దన్ మాట్లాడుతూ తాను దత్తత తీసుకున్న లింగాల, పోచవరం, గంగవల్లి గ్రామాల్లో ఇళ్లులేని వారికి ఇంటి స్థలం, ఇళ్ల నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేయిస్తానన్నారు. రాబోయే కాలంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తాగు, సాగునీటికి ఆటంకం లేకుండా కృష్ణానది నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా నీటిని అందించేందుకు కృషి జరుగుతుందన్నారు. మాజీ మంత్రి నెట్టెం రఘురాం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని అభివృద్ధి పనులు పారదర్శకంగా జరుగుతున్నాయన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎంపీ నాని

ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటే ప్రజలు క్షమించరన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మల్లెల గాంధీ, జగ్గయ్యపేట, వత్సవాయి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కట్టా నరసింహారావు, జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, రైతు నాయకుడు తొండపు జగన్మోహనరావు, డీసీ ఛైర్మన్ పెద్ది రామారావు, సర్పంచ్ శాంతకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు ఎల్. కమల, ఎంపీటీసీ సభ్యుడు శివ, తిరుపతమ్మ దేవస్థాన మాజీ ఛైర్మన్ గింజుపల్లి రమేష్, ఆర్ అండ్ బి డీఈ సత్యనారాయణ, ఎంఈవో నాగరాజు పాల్గొన్నారు.


మునేరుకు రిటైనింగ్‌వాల్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్సీ జనార్దన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే తాతయ్య తదితరులు

లింగాలలో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

వత్సవాయి: లింగాల గ్రామంలో బుధవారం విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఎంఎల్సీ టీడీ జనార్ధన్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పలు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పాఠశాల ప్రహరీ నిర్మాణం, లింగాల నుంచి కంభంపాడు వెళ్లే రహదారి, మునేరు వద్ద దేవాలయం వద్ద రిటైనింగ్‌వాల్ ప్రారంభోత్సవం, మునేరుపై 33 కేవీ లైన్ టవర్స్ ఏర్పాటు, వైరా రోడ్డు నుంచి ఆళ్లూరుపాడు రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్:ఫిదా, కోమల: గౌతమ్‌నంద, **కమల్:** ఏజెంట్ భైరవ, **అవనిగడ్డ:** వెంకటేశ్వర: ఫిదా, **రామకృష్ణ:** గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 6 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 4న

(ఆగస్టు 3వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

20 మంది గర్భిణీలకు వైద్యపరీక్షలు

వేకనూరు (అవనిగడ్డ రూరల్): వేకనూరు ఆరోగ్య ఉపకేంద్రంలో 20 మంది గర్భిణీలకు ఏఎన్ఎం శివకృష్ణ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఆరోగ్య కార్యకర్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా రామాలయ నిర్మాణం

అవనిగడ్డ రూరల్: పాత ఎడ్లంక పల్లెపాలెంలో రామాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామస్థుల విరాళం రూ.6 లక్షలతో రామాలయ నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సైకం బాబురావు మాట్లాడుతూ, దాతల సహకారంతో త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

మరుగుదొడ్లు తక్షణమే పూర్తి చేయండి

కొక్కిలిగడ్డ (మోపిదేవి): సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, ఎంపీడీవో స్వర్ణభారతిలు లబ్ధిదారులకు సూచించారు. బుధవారం కొక్కిలిగడ్డలో పర్యటించి మరుగుదొడ్ల నిర్మాణాలను వారు పరిశీలించారు. గ్రామంలో 150 కుటుంబాలు మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సి ఉందని చెప్పారు. గ్రామ ప్రత్యేకాధికారి వి.ఎన్.భాస్కరరావు, కార్యదర్శి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తల సమావేశం నేడు

మోపిదేవి: టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గురువారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఎన్.జనార్ధనరావు బుధవారం తెలిపారు.

'పింగళి' పుట్టినరోజు భారతజాతికి పండుగ రోజు

జయంతి కార్యక్రమంలో పలువురు ఘన నివాళి



వెంకయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్

చల్లపల్లి: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య పుట్టినరోజు భారతజాతికి పండుగ రోజు అని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అభివర్ణించారు. స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో బుధవారం పింగళి జయంతి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మండలి పింగళి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యోద్యమ కాలంలో దేశానికి జెండా ఉండాలనే ఆలోచన కలిగించిన వ్యక్తి వెంకయ్య అన్నారు. చల్లపల్లి మండలం యార్లగడ్డ కరణం కుమారుడు పింగళి వెంకయ్య కావటం ఈ ప్రాంతవాసుల అదృష్టమన్నారు. మచిలీపట్నం కోనేరు సెంటర్‌లో బ్రిటిష్ పోలీసుల లాఠీలను లెక్కచేయకుండా జెండా ఎగురవేసిన జెండావీరుడు తోట నరసయ్యనాయుడు పాగోలు వాసి కావటం మండలం గొప్పతనమన్నారు. పింగళి వెంకయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అనీ, బోయర్ యుద్ధంలో పాల్గొన్న ఆయన జపాన్‌భాష నేర్చుకుని జపాన్ వెంకయ్యగా, కంబోడియా పత్తిని తీసుకువచ్చినందుకు పత్తి వెంకయ్యగా, వజ్రాలపై పరిశోధనలు చేసినందుకు వజ్రాల వెంకయ్యగా పేరుగడించారని పేర్కొన్నారు.

వ్యవసాయంపై అనుభవం ఉన్న ఆయన ఎన్నో పుస్తకాలు రాశారని చెప్పారు. మచిలీపట్నంలో పోర్టు నిర్మిస్తే ఎంతో లాభమని ఆనాడే నిజాం నవాబుకు సూచించారని తెలిపారు. పింగళి జీవితాన్ని ప్రతి విద్యార్థీ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చల్లపల్లి ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, సర్పంచ్ పద్మావతి, కార్యదర్శి ప్రసాద్, ఎంఈవో వి.మురళీకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఏడుకొండలు, చంటి, కోటేశ్వరరావు, విశ్వేశ్వర రావు, వీఆర్వోలు కృష్ణమోహన్, గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకయ్య స్వగ్రామం యార్లగడ్డలో..

యార్లగడ్డ (చల్లపల్లి): పింగళి వెంకయ్య స్వగ్రామం యార్లగడ్డలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యార్లగడ్డ పాఠశాల ఆవరణలో పింగళి విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం జరుగ్గా, మచిలీపట్నం ఆర్డీవో పి.సాయిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహసీల్దార్ బి.భిక్షారావు, సర్పంచ్ యార్లగడ్డ సాయిభార్గవి, కార్యదర్శి సాంబశివరావు, వీఆర్వో వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్ మాలతీదేవి తదితరులు పాల్గొన్నారు.



పింగళి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఆర్డీవో సాయిబాబు తదితరులు



లబ్ధిదారుల జాబితాను వెల్లడిస్తున్న ఎంపీడీవో సునీతాశర్మ

40 మంది లబ్ధిదారుల గుర్తింపు

● పీఎంఈవై, ఎన్టీఆర్ గృహనిర్మాణాలు..

పాత ఎడ్లంక (అవనిగడ్డరూరల్): పాతఎడ్లంక పంచాయతీ కార్యాలయం వద్ద పీఎంఈవై, ఎన్టీఆర్ గృహనిర్మాణాల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని సర్పంచ్ సైకం బాబురావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ అయ్యప్పనాయుడు మాట్లాడుతూ, అవనిగడ్డ మండలానికి ఎన్టీఆర్ గృహాలు 167, పీఎంఈవై 250, ప్రీ ఎన్టీఆర్ పథకం కింద 381 గృహాలు మంజూరయ్యాయన్నారు. ప్రీ ఎన్టీఆర్ గృహాలకు అదనంగా రూ.25 వేలు చెల్లించటానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. ఎంపీడీవో సునీతాశర్మ మాట్లాడుతూ, పాతఎడ్లంకలో సాధికారిత సర్వే ద్వారా 40 మందిని గుర్తించటం జరిగిందన్నారు. లబ్ధిదారులు గ్రామసభ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అర్హుల జాబితాను ఎంపీడీవో చదివి వినిపించారు. మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు, తహసీల్దార్ ఆసియానాయక్, వీఆర్వో సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు పిచ్చియ్య పాల్గొన్నారు.

రెండో రోజుకు గుల్లలమోద రైతుల దీక్షలు

నాగాయలంక: గుల్లలమోదలో డీఆర్‌డీవో ప్రాజెక్టు నిర్మాణం కోసం తీసుకున్న భూములకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలంటూ ఏపీ మత్స్యకారులు, మత్స్యకార్మికుల సంఘం అధ్యక్షుడు కొల్లాటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఏకలవ్య విగ్రహం వద్ద రైతులకు పరిహారం ఇవ్వాలని రైతులు చేపట్టిన దీక్షలు బుధవారానికి రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కొల్లాటి మాట్లాడుతూ, డీఆర్‌డీవోకు కేటాయించిన భూముల్లో 45 మంది సాగుదారులున్నారని, వారికి కూడా ప్రభుత్వం పరిహారం చెల్లించాలని కోరారు. దీక్షాపరులకు సీపీఎం నాయకుడు ఆవుల బసవయ్య, రైతు కూలీ సంఘం నేత తలశిల లీలామనోహర్, జనసేన నాయకుడు ఆర్.వేణుగోపాల్, సీపీఎం నేత బండి ఆదిశేషు సంఘీభావం తెలిపారు.



రైతులకు సంఘీభావం తెలుపుతున్న సీపీఎం నాయకులు

డంపింగ్‌యార్డు పరిశీలన

● రూ.25 లక్షలతో అభివృద్ధి

చల్లపల్లి: మన కోసం మనం ట్రస్ట్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న డంపింగ్ యార్డును ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ బుధవారం పరిశీలించారు. డంపింగ్‌యార్డులో ఉపాధి నిధులతో నిర్మాణంలో ఉన్న ఘన వ్యర్థాలతో సంపద ఉత్పత్తి కేంద్రం, రహదారి అభివృద్ధి, స్థలం అభివృద్ధి, లెవలింగ్, చిల్లలవాగు గట్టు సుందరీకరణ, ఆరువేల మొక్కలతో ల్యాండ్ స్కేపింగ్ గార్డెన్ ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. సుమారు రూ.25 లక్షలు వెచ్చించి డంపింగ్ యార్డును అభివృద్ధి చేస్తున్న డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతి సేవలు ప్రశంసనీయమన్నారు. ఎంపీపీ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, సర్పంచ్ పద్మావతి, కార్యదర్శి బి.ప్రసాద్, కొండలు, విశ్వేశ్వరరావు, మోర్ల రాంబాబు, గుత్తికొండ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న బుద్ధప్రసాద్ తదితరులు

రెవెన్యూ సమస్యల పరిష్కారానికే 'మీ ఇంటికి మీ భూమి'







కొక్కిలిగడ్డ, వి.కొత్తపాలెం గ్రామసభల్లో మాట్లాడుతున్న ఆర్డీవో సాయిబాబు, తహసీల్దార్ నారాయణరెడ్డి. పురిటిగడ్డలో అర్జీ స్వీకరిస్తున్న ప్రత్యేకాధికారి రామ్మోహనరావు

పురిటిగడ్డ (చల్లపల్లి): భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ ఇంటికి మీ భూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేకాధికారి టి.రామ్మోహనరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. పురిటిగడ్డలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, అపరిష్కృతంగా ఉన్న భూసమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. గ్రామసభల్లో అర్జీలు అందజేయాలని రైతులకు సూచించారు. రైతుల నుంచి 12 అర్జీలు స్వీకరించారు.

యార్లగడ్డలో ఆర్డీవో పి.సాయిబాబు 25 మంది రైతుల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషిచేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామసభల్లో ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, సర్పంచ్‌లు సురేష్, సాయిభార్గవి, ఎంపీటీసీ సభ్యులు డి.గోపాలకృష్ణ, వై.హేమాంజనేయప్రసాద్, తహసీల్దార్ బి.భిక్షారావు, డీటీ సతీష్, వీఆర్వో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేయాలనే..

కొక్కిలిగడ్డ (మోపిదేవి): రెవెన్యూ, భూములకు సంబంధించి సమస్యల సత్వర పరిష్కారమే మీ ఇంటికి మీ భూమి లక్ష్యమని ఆర్డీవో పి.సాయిబాబు పేర్కొన్నారు. బుధవారం కొక్కిలిగడ్డలో సర్పంచ్ కంచర్ల సరస్వతి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆర్డీవో మాట్లాడుతూ, రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, తహసీల్దార్ విమలకుమారి, ఎంపీడీవో స్వర్ణభారతి, డిప్యూటీ తహసీల్దార్ శివరామకృష్ణ, ఆర్ఐ పి.శ్రీనివాస్, వీఆర్వో పిచ్చేశ్వరరావు, కార్యదర్శి సాంబశివరావు పాల్గొన్నారు.

34 అర్జీలు స్వీకరణ

నాగాయలంక: టి.కొత్తపాలెం, పెదపాలెం పంచాయతీ కార్యాలయాల్లో బుధవారం వీఆర్వో పి.చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు జరిగాయి. భూమికి సంబంధించిన సమస్యలను గ్రామసభల్లో పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్.నరసింహారావు రైతులకు సూచించారు. పెదపాలెంలో 16, టి.కొత్తపాలెం 18 అర్జీలు అధికారులు స్వీకరించారు. సర్పంచ్‌లు మెండు లక్ష్మణరావు, నంద్యాల సౌజన్య, ఎంపీటీసీ సభ్యుడు బుచ్చిబాబు, ఎమ్మార్వై మంజూష, రైతులు పాల్గొన్నారు.

వి.కొత్తపాలెంలో 42 అర్జీలు

వి.కొత్తపాలెం (కోడూరు): రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రెండోరోజైన బుధవారం వి.కొత్తపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద మీ ఇంటికి మీభూమి గ్రామసభ నిర్వహించారు. దీనిలో భాగంగా రైతుల నుంచి వివిధ సమస్యలతో కూడిన 42 అర్జీలు స్వీకరించినట్టు తహసీల్దార్ నారాయణరెడ్డి తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అర్జీలను వెంటనే పరిష్కరించటానికి కృషి చేస్తామని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్‌బాబు, ఆర్ఐ నాగవల్లి, వీఆర్వో కె.రాజబాబు, సర్పంచ్ వై.నాంచారయ్య, రైతులు పాల్గొన్నారు.

పెదకళ్లేపల్లిలో అక్షరాభ్యాసం రేపు

మోపిదేవి: పెదకళ్లేపల్లి దుర్గానాగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఈవో ఎం.శారదాకుమారి తెలిపారు. దీనిలో భాగంగా సరస్వతీ హోమం, దుర్గమ్మకు కుంకుమార్చన పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

విద్యార్థులున్నారు.. ఉపాధ్యాయులేరీ?!

ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులున్నప్పటికీ ఉపాధ్యాయులు లేని విచిత్రమైన పరిస్థితి చల్లపల్లి మండలం రామానగరం (మెయిన్) ప్రాథమిక పాఠశాలది. ఎనిమిదేళ్లు పూర్తిచేసుకున్న ఇద్దరు టీచర్లు బదిలీపై వెళ్లిపోగా విద్యార్థులు మాత్రం మిగిలారు. రేషనలైజేషన్‌లో భాగంగా ఉపాధ్యాయులు లేని ఆ పాఠశాలను మరో పాఠశాలలో విలీనం చేయగా, తమ పిల్లలను దూరప్రాంతానికి పంపబోమని, ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

- రామానగరం పాఠశాల విలీనం
- బదిలీపై వెళ్లిన టీచర్లు
- నిబంధనల ప్రకారం విద్యార్థులు
- ఉపాధ్యాయులను నియమించని వైనం
- వేరేచోటుకు చిన్నారులను పంపమంటున్న తల్లిదండ్రులు
- పాఠశాల పునరుద్ధరించాలని డిమాండ్

సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా
వి.మురళీకృష్ణ, ఎంఈవో

గత ఏడాది రేషనలైజేషన్ జాబితా రూపొందించే నాటికి ఆరుగురు పిల్లలే పాఠశాలకు వస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి రెగ్యులర్‌గా 11 మంది వస్తున్నారు. రేషనలైజేషన్ ప్రకారం ఎనిమిదేళ్ల పూర్తయిన టీచర్లు బదిలీ కాగా, కొత్తవారి నియామకం జరగలేదు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి ఉపాధ్యాయుడి నియామకం కోసం కృషిచేస్తాం.

(రామానగరం-చల్లపల్లి)

రామానగరం మెయిన్ పాఠశాలలో గతంలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగానే ఉండేది. పాఠశాల సమీపంలోనే హాస్టల్ ఉండటంతో విద్యార్థులతో పాఠశాల కళకళలాడుతుండేది. గత ఏడాది హాస్టల్ తీసివేయటంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ఆరుగురు విద్యార్థులు మాత్రమే ఉండటంతో 2016లో రేషనలైజేషన్ జాబితాలు సిద్ధంచేసే సమయానికి నిబంధనల ప్రకారం పాఠశాలను మూసివేత జాబితాలో చేర్చారు. వేసవి సెలవుల్లో బడిపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా చిన్నారులను పాఠశాలలో చేర్చేందుకు తల్లిదండ్రులు అంగీకరించటంతో నూతన విద్యాసంవత్సరం 11 మందితో ప్రారంభమైంది. దీంతో ఇటీవల జరిగిన బదిలీల కౌన్సెలింగ్‌లో పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం జరగలేదు. అప్పటివరకూ ఉన్న ఇద్దరు టీచర్లు ఎనిమిది సంవత్సరాలు పూర్తికావటంతో మరోచోటికి బదిలీపై వెళ్లిపోయారు. దీంతో టీచర్లు లేకున్నా విద్యార్థులు మాత్రం పాఠశాలకు వస్తున్నారు. అధికారికంగా పాఠశాలను 9వ వార్డు పాఠశాలలోకి విలీనం చేయగా, అక్కడకు పిల్లలను పంపేందుకు తల్లిదండ్రులు ఇష్టపడటంలేదు. నిబంధనల ప్రకారం పిల్లలు ఉన్నపుడు ఉపాధ్యాయుడిని నియమించాలని, అవసరమైతే విద్యార్థులను చేర్పించేందుకు కృషిచేస్తామని మహిళలు చెబుతున్నారు. 9వ వార్డు పాఠశాలకు వెళ్లాలంటే పిల్లలు ఇబ్బందులు పడాల్సివస్తుందని, వేరే పాఠశాలలో తమ పిల్లలను చేర్చబోమని స్పష్టంచేస్తున్నారు. పాఠశాల మూతబడుతుందని తెలిసిన నాటి నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నామని తెలిపారు. కె.విజయలక్ష్మి, కె.శాంతకుమారి, పోతార్లంక వెంకటమరణ, గూడపాటి నాగమణి తదితరులు పాఠశాల వద్ద బుధవారం నిరసన వ్యక్తంచేశారు.



పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

పాఠశాలను పునరుద్ధరించాలి
రాయవరపు సుజలకుమారి, విద్యార్థి తల్లి



ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపుతామన్నా ఉపాధ్యాయులు లేరని మూసివేస్తే ఎలా? ఈ పాఠశాలను కాదని దూరప్రాంతానికి పిల్లలను పంపించలేం. మెయిన్ పాఠశాలను పునరుద్ధరించి ఉపాధ్యాయుడిని నియమించాలి.

పిల్లలుంటే పాఠశాలను ఎలా మూస్తారు?
జాలాది నాగేంద్రం, విద్యార్థి తల్లి



మూసివేసిన పాఠశాలను తెరిపించి టీచర్‌ను నియమించాలి. ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపుతుంటే మేం మూసివేస్తాం..వేరేచోటకి పంపమనటం సరికాదు. పిల్లలున్న పాఠశాలను ఎలా మూసివేస్తారు?

నాగాయలంక ఎంపీడీవోగా అన్నే లక్ష్మీరామకృష్ణ ప్రసాద్



నాగాయలంక: నాగాయలంక ఎంపీడీవోగా అన్నే లక్ష్మీ రామకృష్ణ ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా పనిచేస్తున్న డి.సుబ్బారావు ప్రకాశం జిల్లా చినగంజాం పదోన్నతిపై వెళ్లారు. చల్లపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న లక్ష్మీ రామకృష్ణ ప్రసాద్ పదోన్నతిపై నాగాయలంక వచ్చారు.

పలువురికి సన్మానం: బదిలీ అయిన ఎంపీడీవో వి.ఆనందరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వి.శ్రీకాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డి.సుబ్బారావులను ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు కన్నా నాగరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు వర్రే రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు బొండాడ గణపతిరావు, తలశిల స్వర్ణలత, సూపరింటెండెంట్ శ్రీనివాసరావులు సత్కరించారు.

మోపిదేవి జడ్పీ పాఠశాల హెచ్‌ఎంగా వెంకటేశ్వరరావు



మోపిదేవి : మోపిదేవి జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పరిశె వెంకటేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కోడూరులో పనిచేస్తూ బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. ఇటీవల జరిగిన బదిలీల కౌన్సెలింగ్‌లో భాగంగా పాఠశాల నుంచి 13 మంది ఉపాధ్యాయులు బదిలీకాగా, 17 మంది ఇక్కడ విధులు చేపట్టినట్టు హెచ్‌ఎం చెప్పారు.

భూ సమస్యల పరిష్కారానికి 45 అర్జీలు

ఘంటసాల: అచ్చెంపాలెం, పాపవినాశనం గ్రామాల్లో బుధవారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు జరిగాయి. భూ సమస్యల పరిష్కార నిమిత్తం అచ్చెంపాలెంలో 14, పాపవినాశనంలో 31 అర్జీలు స్వీకరించినట్టు తహసీల్దార్ శివరామకృష్ణారావు తెలిపారు. భూమి యాజమాన్య హక్కు పత్రంలో ఉన్న తప్పొప్పు లను సరిదిద్దుకునేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. సర్పంచ్‌లు రాంబాబు, లక్ష్మి, వీఆర్వోలు ప్రసాద్, కాళి వరప్రసాద్ పాల్గొన్నారు.

తల్లిపాలే శిశువుకు శ్రేయస్కరం

అవనిగడ్డ: తల్లిపాలతో శిశువుకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని, దీనిపై బాలింతలు, గర్భిణీలు చిన్నారుల విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తలశిల స్వర్ణలత, బండే నాగవెంకట కనకదుర్గలు అన్నారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు అందించాలని, తద్వారా ఎన్నో పోషక విలువలు శిశువుకు ఉపయోగకారి కాగలవన్నారు. పిల్లలకు పాలిచ్చే తల్లులకు ఈ సందర్భంగా బహుమతులు అందించారు. జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావుతోపాటు అవనిగడ్డ, కోడూరు, మోపిదేవి, నాగాయలంక మండలాల సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



గర్భిణీలు, బాలింతలకు బహుమతులు అందజేస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

కొబ్బరిమొక్కల పెంపకంతో కూలీలకు ఉపాధి

అవనిగడ్డ: ఉపాధి కూలీలు కొబ్బరిమొక్కలను పెంచి ఉపాధిని పెంపొందించుకోవాలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్థానిక ఎస్సీ కాలనీ వద్ద బుధవారం కొబ్బరిమొక్కల పెంపకం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, 100 కొబ్బరిమొక్కల నిర్వహణకు ఏడాది రూ.17,040 ప్రభుత్వం చెల్లిస్తుందని, వీటి ద్వారా కూలీలు తమ ఉపాధిని పెంపొందించుకోవచ్చన్నారు. నాటిన ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అందుబాటులో 25 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు

వ్యవసాయశాఖ ఉపసంచాలకులు మోహనరావు

అవనిగడ్డ: రైతాంగానికి ఎరువుల కొరత రానివ్వమని, ఇప్పటికే జిల్లాలో వ్యవసాయశాఖ గోదాముల్లో 25 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల ప్రత్యేకాధికారి, వ్యవసాయశాఖ ఉపసంచాలకులు టి.మోహనరావు చెప్పారు. బుధవారం స్థానిక మండల కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, అవసరమైతే మరో 25 వేల మెట్రిక్ టన్నులు ఎరువులు దిగుమతి చేసుకుంటామన్నారు.

ఇదిలా ఉండగా, పట్టిసీమ నీటితో పాటు కురిసిన వర్షాలతో ఈ ఖరీఫ్ సీజన్‌లో ముదినేపల్లి మండలంలో 7244 హెక్టార్లలో అత్యధికంగా వరినాట్లు పడగా, జిల్లాలో మొత్తం 1.12 లక్షల హెక్టార్లలో రైతాంగం వరినాట్లు వేసినట్లు చెప్పారు. జిల్లాలో 3.44 లక్షల హెక్టార్లు వివిధ పంటల సాగుకు అనుకూలంగా ఉండగా, 1.77 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేస్తున్నట్లు చెప్పారు. 1.70 లక్షల హెక్టార్లలోని పంటలను ఈ-క్రాప్ చేసినట్లు వెల్లడించారు. పమిడిముక్కల మండలంలో 5887 హెక్టార్లు, మోపిదేవి 4180, అవనిగడ్డ 20.23, నాగాయలంక 3060, కోడూరు మండలంలో 2692 హెక్టార్లలో వరినాట్లు వేసినట్లు ఆయన వివరించారు. వరి వంగడాలను కిలోకి రూ.5 సబ్సిడీగా ఇచ్చామని, ఇప్పటివరకు తమ శాఖ ద్వారా బీపీటీ 5204, ఎంపీయూ 1061 వరి వంగడాలను రాయితీపై 10474 క్వింటాళ్లు రైతులకు సరఫరా చేశామన్నారు.



బ్యాక్‌లాగ్ పోస్టులకు ఓకే

- చక్రపాణి కమిటీ నివేదిక పరిశీలనకు మరో కమిటీ
- వర్సిటీలో ఎమ్మెస్సీ యోగా కోర్సు ప్రారంభానికి అంగీకారం
- పలు తీర్మానాలకు ఆమోదం తెలిపిన పాలకమండలి సభ్యులు

ఏఎన్‌యూ: వర్సిటీలో గతంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు వర్సిటీ పాలకమండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రజ్యోతి ప్రధాన సంచికలో వెలువడిన వార్తా కథనాలకు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డాక్టర్ చక్రపాణి కమిటీ నివేదికను పాలక మండలి ఆమోదించింది. ఈ నివేదిక ఆధారంగా ఆ తదుపరి చర్యలు చేపట్టేందుకు ఈసీచే సబ్ కమిటీ ఏర్పాటుకు సిఫార్సు చేసింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కమిటీ హాలులో బుధవారం జరిగిన పాలకమండలి సమావేశంలో చేపట్టిన తీర్మానాలను సభ్యులు ఆమోదించారు. సమావేశం అనంతరం వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య జాన్‌పాల్ ఆయా అంశాలను విలేకర్లకు వివరించారు. జియాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్, మైక్రో బయాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ జరిగాయి. నాన్ టీచింగ్ పోస్టుల విషయంలో, గతంలో పరీక్ష నిర్వహించి ఫలితాలు వెల్లడించ లేదు. ఈ అంశంపై పాలక మండలి సబ్ కమిటీ నియమించడానికి ఆమోదంతో పాటు కమిటీ పరిశీలన అనంతరం తగిన నిర్ణయం తీసుకోవడానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. వర్సిటీలో రెగ్యులర్ ప్రాతిపదికన రెండేళ్ల ఎమ్మెస్సీ యోగా కోర్సు ప్రారంభానికి సభ్యులు ఆమోదం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 41 అమలుకు తీర్మానం చేశారు. ప్రొఫెసర్‌లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియామకానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభానికి గ్రీన్‌సిగ్నల్ పడింది. పోస్టుల రోస్టర్ పాయింట్స్ నిర్ణయించి ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆమోదం లభించిన తరువాత నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియమకానికి ప్రభుత్వం కామన్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని నిర్ణయించింది. జీవో నెంబర్ 107, 121లను అడాప్ట్ చేసుకునేందుకు సభ్యులు తీర్మానించారు. వర్సిటీ పరిధిలో వివిధ హోదాల్లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఆఖరి వేతనాన్ని బట్టి పెన్షన్ ఫిక్స్ చేయాలని నిర్ణయించారు. ఇటీవల వర్సిటీ అర్కిటెక్చర్ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించిన 16 పోస్టులను కాంట్రాక్ట్, అడహాక్ ప్రాతిపదికగా నియమించేందుకు ఆమోదం లభించింది. వర్సిటీ ఫార్మసీ కళాశాలలో 5 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికగా భర్తీ చేయడానికి అనుమతి లభించింది. ఇటీవల మృతి చెందిన వర్సిటీ ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాల కింద పెట్టుకున్న మూడు అర్జీలను ఆమోదించారు. లా విభాగం పూర్వ విద్యార్థుల వినతి మేరకు లీగల్ రీసెర్చ్‌సెంటర్ భవన నిర్మాణానికి అనుమతి లభించింది. సెప్టెంబర్‌లో నిర్వహించే వర్సిటీ స్నాతకోత్సవంలో ప్రముఖులకు డాక్టరేట్ ప్రదానం చేయడానికి మూడు పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపారు. 20 సంవత్సరాల పైబడి బోధనానుభవం ఉన్న అధ్యాపకులకు 50 శాతం వేతనం పెంపుదల చేస్తూ పాలక మండలి ఆమోదం తెలిపింది. వర్సిటీ ఆర్కిటెక్చర్ కళాశాలలో హిస్టరీ విభాగంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు కిరణ్‌కుమార్, సుధాకర్‌పై విచారణ అధికారి ఆచార్య ఎల్ జయశ్రీ అందజేసిన నివేదికకు ఆమోదం లభించింది. డాక్టర్ సుధాకర్‌కు ఉద్యోగం రెన్యూవల్‌కు పాలకమండలి తిరస్కరించింది.

రూసా నిధులతో రీడింగ్ హాలు, స్విమ్మింగ్ పూల్

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ పరిధిలోని రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్(రూసా) నిధులతో వర్సిటీలో రీడింగ్ హాలు, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేస్తున్నట్లు వీసీ తెలిపారు. గ్రంథాలయం పక్కన రూ.2.08 కోట్లతో లోటస్ మాదిరిగా రీడింగ్ హాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.5 కోట్లతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు త్వరలో చేపడతామన్నారు.

జీఎస్టీపై ముక్స్ కోర్సు ప్రారంభం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నూతనంగా జీఎస్‌టీ పై ముక్స్ కోర్సును బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్ ప్రారంభించారు. వర్సిటీ కమిటీ హాలులో జరిగిన కోర్సు ప్రారంభం అనంతరం ఆదిత్యానాథ్ దాస్ మాట్లాడుతూ వినియోగదారులు, వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలకు కోర్సు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రధానంగా కామర్స్ విద్యార్థులకు ఉపయోకరంగా ఉంటుందన్నారు. కోర్సును ఐదు విభాగాలుగా రూపొందించారు. పన్ను, సేవ దారులకు సులభతరంగా ఉండేటట్లు కోర్సును రూపొందించారు. కార్యక్రమంలో టాక్స్ కన్సల్టెంట్ మనీష్ భల్లా, వీసీ ఆచార్య ఎ రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కే జాన్‌పాల్, అంతర్జాతీయ విద్యార్థి విభాగ కో ఆర్డినేటర్ ఆచార్య జీఎస్‌ఆర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వర్సిటీలో జీఎస్టీ, ముక్స్ కోర్సును ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్

మిర్చి రైతులకు నాట్స్ సహకారం

యార్డును సందర్శించిన ప్రతినిధులు

ఆంధ్రజ్యోతి - **గుంటూరు:** అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మిర్చి రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ హామీ ఇచ్చారు. బుధవారం గుంటూరుకు వచ్చిన ఆయన ఎన్‌ఆర్‌ఐ ప్రతినిధులతో కలిసి మిర్చియార్డుని సందర్శించారు. యార్డులో అమలు జరుగుతున్న ఈ-మార్కెటింగ్ విధానాన్ని పరిశీలించి సిబ్బందితో చర్చించారు. అనంతరం యార్డు పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో ప్రసంగించారు. సాంకేతిక సహకారంతో మిర్చియార్డును మరింత అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు, రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకు సహకరిస్తామన్నారు. ఇటీవలే యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు అమెరికా పర్యటనలో ఎన్‌ఆర్‌ఐలను కలిసి యార్డు అభివృద్ధిలో భాగాస్వామ్యం కావాలని కోరారని తెలిపారు. యార్డు నుంచి అమెరికాకు ఎగుమతులు పెరగాల్సి ఉందన్నారు. యూఎస్ ప్రమాణాలకు అనుగుణంగా మిర్చిని పండించాలన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా పండించిన మిర్చికి డిమాండ్ ఉందన్నారు. చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ అమెరికాలో నివాసం ఉంటూ మాతృభూమిని మరువకుండా ఈ ప్రాంతంలోని రైతుల స్థితిగతులను తెలుసుకుని వారికి సహకరించేందుకు నాట్స్ ప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈనామ్ పద్ధతిని సజావుగా అమలు చేస్తామన్నారు. నాట్స్ సౌజన్యంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యార్డును కాగిత రహిత పాలనకు తీసుకువస్తామన్నారు. సాంకేతికంగా కల్తీ విత్తనాలు, కల్తీ క్రిమి సంహారక మందులను ఏ విధంగా గుర్తించవచ్చునో చర్చిస్తామన్నారు. ఇప్పటికే భూసార పరీక్ష ద్వారా ఏ పంట ఏ నేలకు సరిపోతుందో అమెరికాలో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎన్‌ఆర్‌ఐ ప్రతినిధి నందూ మాట్లాడుతూ యార్డుతో తనకు దీర్ఘకాలంగా అనుబంధం ఉందన్నారు. యార్డులో గేటు ఎంట్రీ, బిడ్డింగ్, కొనుగోలు లాంటి ప్రతీ అంశాన్ని తాము క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. లోపాలను సవరించేందుకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యార్డు సెక్రెటరీ ఎం దివాకర్, వైస్ చైర్మన్ కొత్తూరి వెంకట్, డైరెక్టర్లు దర్శి వెంకటేశ్వరరావు, బాణావత్ రాజీ, తాళ్ల నాగరాజు, సింగంశెట్టి వీరయ్య, శ్రీరాం రాజీవ్ ఆనంద్, పసుపులేటి శ్రీనివాసరావు, ఎస్ఎస్‌పీ జాదా, మన్నవ వెంకటేశ్వరరావు, షేక్ చినబాజీ, జంపని శ్రీనివాసరావు, ఎగుమతిదారుల సంఘం నాయకుడు జుగరాజ్ భండారి, వినయ్, దిగుమతిదారుల సంఘం నాయకుడు పమిడి కృష్ణ, యార్డు అధికారులు ఇస్మాయిల్, శ్రీకాంత్, ఎన్‌ఆర్‌ఐ శ్రీహరి మందాడి తదితరులు పాల్గొన్నారు.



మిర్చియార్డులో ఈ-మార్కెటింగ్ విధానాన్ని పరిశీలిస్తున్న నాట్స్ ప్రతినిధులు, చైర్మన్ మన్నవ

సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు రుణాలు ఇవ్వాలి

● ఎంఎస్ఈ డీసీ అధ్యక్షుడు రామారావు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు పెద్దఎత్తున బ్యాంకులు రుణాలు ఇవ్వాలని సూక్ష్మ, చిన్న పరిశ్రమల వ్యాపారాల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు బీవీ రామారావు అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సూక్ష్మ, చిన్న పరిశ్రమలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆ సంస్థ చైర్మన్ రామారావు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమాన్ని ఎస్‌బీఐ డీజీఎం ఎం.నారాయణప్రసాద్ మిశ్రా, ఎల్‌డీఎం మానం సుదర్శనరావు, ఇండియన్ బ్యాంక్‌కు చెందిన బుల్లి కుమార్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. చైర్మన్ రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రప్రభుత్వం క్షేత్రస్థాయిలో సూక్ష్మ, చిన్నపరిశ్రమలకు పెద్దఎత్తున రాయితీలు ఇస్తున్నట్లు చెప్పారు. బ్యాంకులు పారిశ్రామికవేత్తలకు రుణాలిస్తే వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. విభజన తరువాత రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న పరిశ్రమలు పెరిగితే క్షేత్రస్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలస్థాపనకు సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇస్తున్నట్లు చెప్పారు.

ఎస్‌బీఐ డీజీఎం ఎం.నారాయణప్రసాద్ మిశ్రా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు పెద్దఎత్తున రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమల స్థాపనకు జిల్లాలో అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మానం సుదర్శనరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాల ద్వారా పరిశ్రమలకు రాయితీలిచ్చి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ప్రతినెలా పరిశ్రమల స్థాపన, అభివృద్ధి, మౌలిక వసతులు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రాబ్యాంక్‌కు చెందిన ఆర్‌వీ రాజు మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో చిన్నతరహా పరిశ్రమలు అభివృద్ధి చెందితే పట్టణ ప్రాంతాలకు వలసలు ఆగిపోతాయన్నారు. ఇండియన్ బ్యాంక్‌కు చెందిన కె. బుల్లికుమార్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ రకాల వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నాబార్డు సబ్సిడీలతో వస్తున్నట్లు చెప్పారు. సిండికేట్ బ్యాంక్ ఆర్ఎం ఎస్ . హరీష్‌బాబు మాట్లాడుతూ రాజధాని పరిసర ప్రాంతాల్లో ఐటీ రంగం అభివృద్ధికి కొత్త ప్రణాళికలు వస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పలువురు పారిశ్రామిక వేత్తలు మాట్లాడుతూ బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు ఉన్నా పదేపదే బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థి పీవీ నారాయణ, రొంపిచర్ల మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంఎస్ఈ డీసీ అధ్యక్షుడు రామారావు, వేదికపై ఎస్‌బీఐ డీజీఎం మిశ్రా, ఎల్‌డీఎం సుదర్శనరావు తదితరులు

సహకార గిడ్డంగులకు స్థలాలు

● పంచాయతీల్లో కేటాయించాలి

● మంత్రి లోకేష్‌కు మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు వినతి



మంత్రి లోకేష్‌తో భేటీ అయిన మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు, గుంటూరు డీసీఎంఎస్ చైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావు తదితరులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి క్షేత్రస్థాయిలో సహకార సంఘాలకు గ్రామ పంచాయతీలలో గిడ్డంగుల నిర్మాణానికి స్థలం కేటాయించాలని మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. సహకార వ్యవస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘాలకు గిడ్డంగుల నిర్మాణం, ఇతర అంశాలపై వెలగపూడి సచివాలయంలో బుధవారం మంత్రి లోకేష్‌తో కంచి రామారావు, గుంటూరు డీసీఎంఎస్ చైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మార్క్‌ఫెడ్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసే గిడ్డంగులు ఎక్కువగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో గిడ్డంగులు ఉంటే ధరలు లేని సమయంలో రైతుబంధు పథకం ద్వారా రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇక్కుర్తి సాంబశివరావు మాట్లాడుతూ డీసీఎంఎస్‌ల ద్వారా కందులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ నిర్వహణలో ఉన్న హాస్టళ్ల, అంగన్‌వాడీ కేంద్రాలకు డీసీఎంఎస్‌ల ద్వారా కందిపప్పు, ఇతర వస్తువులు పంపిణీచేసే అవకాశం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ సహకార వ్యవస్థలను బలోపేతం చేస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో పంచాయతీ రాజ్, సహకార, ఇతర ప్రభుత్వ సంస్థలు సమన్వయంగా పనిచేస్తే రైతులు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మంత్రిని కలిసిన వారిలో రఘు ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



బీఆర్ శెట్టి హెల్త్ ఇనిస్టిట్యూట్‌కి కేటాయించనున్న పిచుకలపాలెం రెవెన్యూలోని భూములను పరిశీలిస్తున్న సీఆర్‌డీఏ అధికారులు

రాజధాని సిగలో ఆరోగ్య సంస్థలు

● అమరావతికి రెండు అంతర్జాతీయ హెల్త్ ఇనిస్టిట్యూట్‌లు రాక

● 10న బీఆర్ శెట్టి మెడికల్ హెల్త్ కేర్ సెంటర్‌కు సీఎం శంకుస్థాపన

● పిచుకలపాలెంలో వంద ఎకరాల కేటాయింపు

● 16న నవులూరులో ఇండో- యూకే ఇనిస్టిట్యూట్‌కు శంకుస్థాపన

తుళ్లూరు: రాజధాని అమరావతి విజ్ఞాన ఖనిగా మారబోతుంది. ఇప్పటి కే జాతీయస్థాయి గుర్తింపు పొందిన విట్, ఎస్ఆర్ఎం విద్యాసంస్థలు ప్రవేశించి బోధనను ఆరంభించిన సంగతి తెలిసిందే. మరో రెండు అంతర్జాతీయ హెల్త్ విద్యాసంస్థలైన బీఆర్ శెట్టి మెడికల్ సిటీ హెల్త్ కేర్ అండ్ రీసెర్చ్, కింగ్ కాలేజీ ఆఫ్ లండన్‌కు చెందిన ఇండో-యూకే హెల్త్ ఇనిస్టిట్యూట్‌లు రాజధాని అమరావతిలో ఏర్పడబోతున్నాయి. ఈ నెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిచుకలపాలెం రెవెన్యూలోని వంద ఎకరాల్లో నెలకొల్పుతున్న బీఆర్ శెట్టి మెడికల్ ఇనిస్టిట్యూట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఇదే నెల 16న మంగళగిరి మండలం నవులూరు రెవెన్యూలోని 50 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఇండో- యూకే హెల్త్ ఇనిస్టిట్యూట్‌కు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. పిచుకలపాలెంలో శెట్టి ఇనిస్టిట్యూట్‌కి కేటాయించే భూములను బుధవారం సీఆర్‌డీఏ భూ వ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు, సర్వే అధికారులు, ఎకనామిక్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ నాగిరెడ్డి, బీఆర్ శెట్టి ప్రతినిధి ప్రజీత్ వాసుదేవన్ పరిశీలించారు. బీఆర్ శెట్టి ప్రధాన ఇనిస్టిట్యూట్ అబుదాబీ దేశంలో నెలకొల్పబడి ఉంది. మన దేశంలో కూడా ఇనిస్టిట్యూట్‌లు ఉన్నాయి. రాజధాని అమరావతిలో ఆ సంస్థ తన ఇనిస్టిట్యూట్‌ను నెలకొల్పటానికి ఆసక్తి కనబరచటంతో వంద ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది.

కంచికచర్ల, నందిగామ పట్టణాల వెలుపల ఔటర్‌కు మోక్షం ఎప్పుడు?

ఏళ్లు గడుస్తున్నా కంచికచర్ల, నందిగామ పట్టణాల వెలుపల గల ఔటర్ రోడ్డు (బైపాస్) విస్తరణకు మోక్షం కలగటం లేదు. తరుచూగా ప్రమాదాలు జరుగుతుండటంతో బైపాస్ డేంజర్ జోన్‌గా మారింది. విజయవాడ ఎంపీ కేశినేని నాని కృషి వల్ల విస్తరణ ప్రాజెక్టుకు కేంద్రం పచ్చజెండా ఊపినప్పటికీ నిధులు మాత్రం మంజూరు కాలేదు.

కంచికచర్ల చెరువు కట్ట ప్రారంభమైన అవుటర్ రోడ్డు



● కేంద్రం నుంచి నిధుల విడుదలలో జాప్యం

● తరచూ ప్రమాదాలు

కంచికచర్ల: దశాబ్దన్నర క్రితం విజయవాడ - నందిగామ మధ్య జాతీయ రహదారిని నాలుగులైన్ల రోడ్డుగా అభివృద్ధి చేశారు కానీ కంచికచర్ల, నందిగామ పట్టణాల మీదుగా వెళుతున్న రెండు లైన్ల రోడ్డును నాలుగులైన్లగా విస్తరించలేదు. పట్టణాల వెలుపల కొత్తగా రెండు లైన్ల రోడ్డు నిర్మించారు. వాస్తవానికి వెలుపల రోడ్డు బైపాస్ కాదు. హైదరాబాదు వైపు వెళ్లే వాహనాలు కొత్త రోడ్డు మీదుగా, విజయవాడ వైపు వెళ్లే వాహనాలు ఈ రెండు పట్టణాల్లోని పాత రోడ్డు మీదుగా వెళ్లాలి. ఈ రెండు పట్టణాల వద్ద వాహన చోదకులు వన్‌వే పాటించటం లేదు. వాహనాలు ఎదురురావటం వల్ల తరుచూగా ప్రమాదాలు జరుగు తున్నాయి. 15 ఏళ్లుగా ఈ రెండు పట్టణాల వద్ద కేవలం రాంగ్‌రూట్‌లో ప్రయాణించటం వల్ల జరిగిన ప్రమాదాల్లో వందల మంది మృత్యువాత పడ్డారు. రోడ్డు భద్రతాసమావేశాల్లో రోడ్డు విస్తరణ అంశం పలుసార్లు ప్రస్తావనకు వచ్చినా అమలుకు నోచుకోవడం లేదు.

ఈ అంశమై విజయవాడ ఎంపీ కేశినేని నాని లోక్‌సభలో ప్రస్తావించారు.. ఆయన కృషి వల్ల రెండు లైన్ల కొత్త రోడ్డు విస్తరణకు ఏడాది క్రితం కేంద్రం ఆమోదం తెలిపింది. సమగ్ర నివేదిక పంపాల్సిందిగా జాతీయ రహదారులశాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడెక్కడ కల్వర్టులు, వంతెనలు, అండర్‌పాస్‌లు నిర్మించాలన్నది అధికారులు సర్వే చేశారు. కొద్దినెలల క్రితం ఔటర్ రోడ్డులో పలు చోట్ల డ్రిల్లింగ్ చేసి మట్టి శాంపిల్స్ సేకరించారు. డీపీఆర్‌తో పాటుగా స్ట్రక్చర్ డిజైన్‌ను కూడా అధికారులు కేంద్రానికి పంపినట్లు తెలిసింది. ఇంతవరకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు.

విస్తరణ ప్రాజెక్టు సాధించి తీరుతా

ఔటర్‌రోడ్డు విస్తరణ ప్రాజెక్టుకు తప్పకుండా కేంద్రం నిధులు మంజూరుచేస్తుంది. ఆరులైన్ల రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు రూ. 600 కోట్లు అవసరం. గ్రామాలకు వెళ్లే రోడ్ల క్రాసింగ్‌ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించాల్సి ఉంది. ప్రమాదాలు జరగకుండా ఉన్నత భద్రతా ప్రమాణాలతో రోడ్డు అభివృద్ధి చేస్తాం. ఈ విషయంలో ఏలాంటి అనుమానాలకు తావులేదు.

- కేశినేని నాని, విజయవాడ ఎంపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, ఇతర నేతలు

చంద్రబాబుకే మళ్లీ పట్టం

● జగన్‌ను సీఎం చేయాలనే సంకల్పం ప్రజలకు లేదు
● ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు

ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం : రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకే ప్రజలు మళ్లీ పట్టం కడతారని ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు పేర్కొన్నారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జగన్‌ను సీఎం చేయాలనే సంకల్పం తెలుగుజాతికి ఏ కోశానా లేదన్నారు. తల్లి కాంగ్రెస్ మాదిరే పిల్ల కాంగ్రెస్ వైసీపీకి వచ్చే ఎన్నికల్లో పుట్టగతులుండవన్నారు. పనీపాటా లేని ప్రతిపక్షాలు పార్లమెంటులో పోలవరంపై రగడ చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 28 ప్రాజెక్టులను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసి నీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో సీఎం ఉన్నారన్నారు. జిల్లాలో 16 నియోజకవర్గాల పరిధిలో 3558 పోలింగ్ బూత్‌ల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈనెల 15 నాటికి నియామకాలు పూర్తవుతాయని, ప్రతి బూత్‌కి ఒక కన్వీనర్‌తోపాటు ప్రతి వందమందికి ఒక సభ్యుడ్ని నియమిస్తున్నట్లు తెలిపారు. పార్టీని మరింత పటిష్టం చేయడానికి ఈ కమిటీలు దోహదపడతాయన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు మాట్లాడుతూ, వ్యవసాయానికి రాష్ట్రం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పవన్‌కల్యాణ్ పట్ల ముద్రగడ వ్యాఖ్యలు సరికావన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సంతృప్తికర పాలన జరుగుతోందన్నారు. సమావేశంలో పార్టీ నేతలు కె.నరేంద్ర, ప్రసాద్, ఫణికుమార్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం రేపు

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈనెల 4వ తేదీన విజయవాడ ఐవీ ప్యాలెస్‌లో జరుగుతుందని బచ్చుల తెలిపారు. జిల్లా కార్యవర్గంతోపాటు 17 అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం కూడా అదేరోజు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఫసల్ బీమా గడువు పెంచాలి

విజయవాడ సెంట్రల్ : ప్రధాని ఫసల్ బీమా యోజన ద్వారా రైతులు ప్రీమియం చెల్లించే గడువును ఆగస్టు చివరి వరకూ పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రామచంద్రయ్య, కె.వి.వి.ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఖరీఫ్ సీజన్‌లో రైతాంగం పండించే అన్నిరకాల పంటలకు చెల్లించే ప్రీమియం గడువు జూలైతో పూర్తయిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గడువు పొడిగించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసిందన్నారు. అయినప్పటికీ కేంద్రం నుంచి స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం గడువు పొడిగింపు ఆదేశాలిచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 250 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఈ దృష్ట్యా, రైతులను ఆదుకునేలా ప్రీమియం గడువు పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వేతనాలు పెంచరూ...

● ప్రభుత్వాన్ని కోరిన 108 అంబులెన్సు సిబ్బంది

ఆంధ్రజ్యోతి, విజయవాడ : తమ వేతనాలు పెంచాలని 108 అంబులెన్సు సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాన్ని అందజేస్తున్నట్లు అంబులెన్స్ ఉద్యోగుల అసోసియేషన్ బాధ్యుడు సీతారామ్ బుధవారం పేర్కొన్నారు. 12 ఏళ్ల నుంచి తాము సేవలందిస్తున్నామని, 108 అంబులెన్స్‌లకు, కంట్రోల్ రూమ్‌లకు వచ్చే కాల్స్‌కు 24 గంటలూ అటెండ్ అయి రోగులకు సేవలందిస్తున్నామని తెలిపారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమయిందని వాపోయారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం వేతనాలె పెంచి, పెంచిన తేదీ నుంచి బకాయిలు కూడా చెల్లించేలా ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో కూడా అదే తరహాలో వేతనాలు పెంచాలని ఆ వినతి పత్రంలో కోరారు.

పదోన్నతులపైనే ఆశలు

● ఎయిడెడ్ టీచర్లు ● తరువాతే రేషనలైజేషన్

మచిలీపట్నం-టౌన్ : మునిసిపల్ ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్ పాఠశాలల టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ ముగిసిన అనంతరం ఎయిడెడ్ టీచర్ల బదిలీలు, పదోన్నతులపై విద్యాశాఖ దృష్టి సారిస్తోంది. 2004 తరువాత ఎయిడెడ్ పాఠశాలల్లో నియామకాలు, బదిలీలు ఆగిపోయాయి. 13 ఏళ్ల అనంతరం తిరిగి ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల టీచర్ల క్రమబద్ధీకరణపై దృష్టి సారిస్తోంది. యూపీ, హైస్కూళ్లల్లో అధిక సంఖ్యలో హెచ్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ముందుగా పదోన్నతుల ద్వారా ఆ పోస్టులు భర్తీ చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్టు తెలిసింది. జిల్లాలో 63 ఉన్నత పాఠశాలల్లో 1267 పోస్టులకు 529 మంది ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు. 67 యూపీ పాఠశాలల్లో 544 పోస్టులకు 244 మంది టీచర్లు పనిచేస్తున్నారు. 413 ప్రాథమిక పాఠశాలల్లో 1311 పోస్టులకు 705మంది ఎస్జీటీలు పనిచేస్తున్నారు. వారిలో అర్హతలకు అనుగుణంగా 177మందికి పదోన్నతులు దక్కే అవకాశాలున్నాయి. ఈనెల ఏడో తేదీలోగా పదోన్నతులు కల్పించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది.

185 పాఠశాలల పరిస్థితి ఏమిటి ?

మండల పరిషత్ పాఠశాలల్లో రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించగా 34 పాఠశాలలు విలీనమయ్యాయి. జిల్లాలో 413 ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల్లో 30 కన్నా తక్కువ ప్రాథమిక పాఠశాలలు 150వరకు ఉన్నాయి. అలాగే 67 యూపీ పాఠశాలల్లో 35 కన్నా తక్కువ 15 పాఠశాలలున్నాయి. 63 ఎయిడెడ్ హైస్కూళ్లలో 40 కన్నా తక్కువ హైస్కూళ్ళు 20వరకు ఉన్నాయి. ఇలా 185 పాఠశాలల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఈ పాఠశాల పరిస్థితిపై ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు.



డీఈవో కార్యాలయం







సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జాతీయ చేనేత దినోత్సవం

● వీడియో కాన్ఫరెన్స్‌లో చేనేత, జౌళిశాఖ కార్యదర్శి, ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాస్ నరేష్, కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ : తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని చేనేత, జౌళిశాఖ కార్యదర్శి, ఇన్‌చార్జ్ కమిషనర్ ఐ.శ్రీనివాస్ నరేష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం చేనేత దినోత్సవ నిర్వహణపై కలెక్టర్ బి.లక్ష్మీకాంతంతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విదేశాల్లో చేనేత వస్త్రాలకు మంచి డిమాండ్ ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ప్రదర్శనలు ఏర్పాటు చేస్తూ, చేనేత కార్మికులకు ఊతం కల్పిస్తున్నట్లు తెలిపారు.

చేనేత వస్త్రాల ప్రాధాన్యతపై ఈనెల ఏడో తేదీన చేనేత ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ర్యాలీలో వేలాదిమంది చేనేతకారులచే వివిధ కళారూపాలతో స్వరాజ్ మైదానం నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ అవగాహన ప్రదర్శన ఉంటుందన్నారు. జిల్లా పరిసర ప్రాంతాల నుంచి చేనేత ఉత్పత్తిదారులు అధికసంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జాతీయచేనేత దినోత్సవం ప్రారంభం 7న

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల ఏడో తేదీన జరిగే జాతీయ చేనేత దినోత్సవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక, సంప్రదాయ ప్రదర్శనలు, చేనేత వస్త్రాల ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ చేనేత దినోత్సవ నిర్వాహణ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం బాధ్యతగా తీసుకుకొని చేయాలన్నారు.

మీఇంటికి- మీభూమితో

రైతుల సమస్యలు పరిష్కారం

● నూతన ఇసుక పాలసీతో వినియోగదారులకు లబ్ధి

● జేసీ గంధం చంద్రుడు



విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మీఇంటికి-మీ భూమి'తో రైతులకు భూమి సంబంధ సమస్యలు పరిష్కరించ నున్నట్లు జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ ఈనెల ఒకటో తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా 'మీ ఇంటికి-మీభూమి' నిర్వహిస్తున్నామన్నారు. తొలివిడత రైతుల నుంచి లక్షా 17 వేల అర్జీలు స్వీకరించగా, లక్షా 9 వేలు పరిష్కరించామన్నారు. ఈనెల 31వ తేదీ వరకు జరిగే 'మీఇంటికి- మీ భూమి' సభలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సామాన్యులకు ఇసుక అందుబాటు ధరల్లో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. జిల్లాలో 24 ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉండగా వాటిలో ఐదు లక్షల 65 క్యూబిక్ మీటర్ల తవ్వకాలు జరిగినట్లు వివరించారు. సామాన్య ప్రజలకు ఇసుక అందుబాటు ధరల్లో ఉంచేందుకు జిల్లా స్థాయి కమిటీ కలెక్టర్ అధ్యక్షతన ధర లు నిర్ణయించనున్నట్లు తెలిపారు. సరిహద్దులో బోర్డర్ చెక్‌పోస్ట్ లు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి లారీ యజమానులతో కూడా చర్చించి ధరలు నిర్ణయించామన్నా రు. జిల్లాలో ప్రయోగాత్మకంగా రెండు రీచ్‌ల నుంచి ఇసుక రవాణాకు మీసేవ ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే అవకాశం కల్పించామని వెల్లడించారు.

నిధులు దారిమళ్లించొద్దు

● ఏజీటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు

విజయవాడ సెంట్రల్ : శ్రీకాకుళం జిల్లా ఉద్దానం కిడ్నీ బాధితులకు పింఛన్లను భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధుల నుంచి ఇవ్వాలని జారీ చేసిన మెమోను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని ఏజీటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు బుధవారం డిమాండ్ చేశారు. ఈ మెమోను తాము వ్యతిరేకిస్తున్నామని, దీన్ని వెనక్కు తీసుకోని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు. హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను టీడీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని దుయ్యబట్టారు. సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా, 1996లో కేంద్రం రూపొందించిన చట్టానికి భిన్నంగా కార్మిక సంక్షేమ బోర్డు నిధులను పక్కదోవ పట్టిస్తోందని విమర్శించారు. గతంలో చంద్రన్న బీమా, చంద్రన్న చలివేంద్రాలు పేరుతో దాదాపు రూ.100 కోట్లను వాడుకున్నారని, వాటిని ఇంతవరకు బోర్డుకు చెల్లించలేదన్నారు. తాజా గా ఉద్దానం కిడ్నీ బాధితులకు ఒక్కొక్కరికీ నెలకు రూ.2500 చొప్పున పింఛన్లు బోర్డు నిధుల నుంచి చెల్లించాలని నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ నిర్ణయం చట్టవ్యతిరేకమే కాకుండా కార్మికులకు అన్యాయం చేసే విధంగా ఉందన్నారు. దీన్ని ఏజీటీయూసీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వ వనరుల నుంచి ప్రత్యేక నిధులను కేటాయించాలే కానీ కార్మిక సంక్షేమనిధి నుంచి ఖర్చు చేయడాన్ని ఎటి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదన్నారు. మాజీ ఎమ్మెల్సీ పి.జె.చంద్రశేఖరరావు మాట్లాడుతూ సంక్షేమ నిధుల వినియోగంపై ప్రత్యేకంగా కమిటీ ని నియమించి నిర్మాణ రంగానికి చెందిన కార్మికులకు ఏవిధంగా ఖర్చు చేయాలో ఆలోచించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం

- స్పెషల్ డ్రైవ్‌లో 52,529 మంది నమోదు
- విజయవాడ సెంట్రల్‌లో అత్యధికం,
- తిరువూరులో అత్యల్పం
- చేర్పులు, మార్పులకు 16342 దరఖాస్తులు
- 31తో ముగిసిన స్పెషల్ డ్రైవ్

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం

పద్దెనిమిదేళ్ళు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం జూలైలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. గత నెల 1 నుంచి 31 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 52,529 మంది ఓటు కావాలంటూ ముందుకొచ్చారు. కళాశాలలు, తదితర చోట్ల నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌కు ఈ స్పందన కనిపించింది. మండలాల వారీగా జరిగిన ఈ కార్యక్రమం జులై 31తో ముగిసింది. ఆయా మండల తహసీల్దార్లు పంపిన నివేదికను బట్టి కలెక్టరేట్‌లో గల ఎన్నికల విభాగం నమోదు వివరాలను తెలిపింది. యువత కోసం ముఖ్యంగా ఈ డ్రైవ్ నిర్వహించి నప్పటికీ ఓటు హక్కు లేని వారందరి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలో 16 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా అత్యధికంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి 7222 మంది ఓటు కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అదే విధంగా అత్యల్పంగా తిరువూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో తక్కువ నమోదు జరిగింది. ఈ నియోజకవర్గంలో కేవలం 1726 మంది మాత్రమే నమోదు చేసుకున్నారు.. తిరువూరు తరహాలో పెడనలోను తక్కువగా 1998 మంది నమోదు జరిగింది. మిగిలిన నియోజకవర్గాల్లో రెండు వేల నుంచి నాలుగు వేల మంది నమోదు చేయించుకున్నారు.

చేర్పులు, మార్పులకు...

కొత్తగా ఓటు నమోదుతో పాటు ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 16342 దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో చేర్పులు కోసం 14232 దరఖాస్తులు రాగా మార్పులు కోసం 2110 వచ్చాయి. వీటితో పాటు ఓటరు జాబితా నుంచి చనిపోయిన వారి పేర్లు తొలగించారు. ఆ కోవలో మొత్తం 16 నియోజకవర్గాల నుంచి 23809 పేర్లు తొలగించారు.

మహిళలే అధికం

స్పెషల్ డ్రైవ్ ద్వారా నెల రోజులపాటు జరిగిన ఓటరు నమోదులో పురుషుల కంటే మహిళలే పై చేయిలో ఉన్నారు. పురుషుల నమోదు 25751 కాగా మహిళల నమోదు 26759 గా ఉంది. గన్నవరం, గుడివాడ, కైకలూరు, మచిలీపట్నం, పామర్రు, పెనమలూరుతో పాటు విజయవాడలోని మూడు నియోజక వర్గాలలో మహిళల నమోదు అధికంగా ఉంది.

కాగా, తిరువూరు, నూజివీడు, పెడన, అవనిగడ్డ, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేటలో పురుషుల నమోదు అధికంగా జరిగింది.

నియోజకవర్గం	జనవరినాటికి ఓటర్లు	స్పెషల్ డ్రైవ్‌లో నమోదు
తిరువూరు	1,84,848	1726
నూజివీడు	2,16,901	2301
గన్నవరం	2,24,642	2070
గుడివాడ	1,64,736	2306
కైకలూరు	1,77,627	4384
పెడన	1,50,700	1998
మచిలీపట్నం	1,46,046	4089
అవనిగడ్డ	1,89,548	3964
పామర్రు	1,64,612	4017
పెనమలూరు	2,02,231	3584
విజయవాడ పశ్చిమ	1,64,778	3324
విజయవాడ సెంట్రల్	1,64,196	7222
విజయవాడ తూర్పు	1,88,788	4675
మైలవరం	2,22,269	2126
నందిగామ	1,73,648	2402
జగ్గయ్యపేట	1,66,777	2360
మొత్తం	29,02,347	52,529

మైలవరం ఏఎంసీ చైర్మన్ పీఠం ఎవరికో?

మంత్రి ఉమా నిర్ణయమే కీలకం



మైలవరం : మైలవరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఈసారి ఎవరికి దక్కనుందోనన్న ఉత్కంఠ స్థానికుల్లో నెలకొంది. ప్రస్తుతం చైర్మన్ ధనేకుల సాంబశివరావు (బుల్లిబాబు) పదవీకాలం ఈనెల 10తో ముగియనుంది. బుల్లిబాబును కొనసాగిస్తారో? లేదా అన్నది మంత్రి ఉమా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. బుల్లిబాబు 2015 ఆగస్టులో మార్కెట్ యార్డు ఏడో చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నారు.. మధ్యలో పదవీకాలాన్ని పొడిగించినప్పటికీ ఈసారి మార్పు తప్పదని టీడీపీ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం ఏఎంసీ చైర్మన్ పదవిని ఆశించే వారు ఎక్కువమందే ఉండటం విశేషం. పలు సామాజిక వర్గాల నుంచి ఆశావహుల జాబితా చాంతాడంత ఉండటం విశేషం. 2014లో ఏఎంసీ చైర్మన్ పదవి కోమటి సుధాకర్‌ను వరించింది. ఆయన తిరస్కరించారు. ఆ తర్వాత ఏడాదికి జి.కొండూరు మండలం చిననందిగామకు చెందిన ధనేకులకు పదవి దక్కింది. ప్రస్తుతం రాయల లీలాప్రసాద్, గంజి కృష్ణారెడ్డి, గొల్లపూడి వెంకటేశ్వరరావు, బొందలపాటి సుధాకర్, అప్పిడి కోటి రెడ్డి, బూదేటి రామారావు, గుంటక వెంకటేశ్వరరెడ్డి, కొల్లి నాగేశ్వరరావులు చైర్మన్ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా ఈ తరుణంలో బీసీ సామాజిక వర్గాలకు ఏఎంసీ చైర్మన్ పదవిని కట్టబెడతారన్నది ప్రచారం జరుగుతోంది. బీసీ వర్గాల్లో ఉయ్యూరు నరసింహారావు, బసవబోయిన నాగేశ్వరరావు, తాతా పోతురాజు తదితరులున్నట్లు తెలుస్తోంది. ప్రతిష్ఠాత్మకమైన మైలవరం ఏఎంసీ ఛైర్మన్ నుంచి ఎవరూ ఆశించినప్పటికీ మంత్రి ఉమా చూపు ఎవరిపై ఉంటుందో వారికే ఛైర్మన్ పదవీ యోగం ఉండటం ఖాయం. ఏఎంసీ ఛైర్మన్ పదవితో పాటు భర్తీ కావలసిన మైలవరం ప్రభుత్వాసుపత్రి కమిటీ ఛైర్మన్, ఎస్టైన్‌మెంట్ కమిటీ, ఫుడ్ కమిటీలకు ఛైర్మన్‌ల నియామకం జరుగుతుందని చెబుతున్నారు.

మొరాయించిన సర్వర్

- రెండు రోజులుగా ముందు సాగని పంపిణీ
- జిల్లాలోను ఇదే దుస్థితి
- అసహనం వ్యక్తం చేస్తున్న కార్డుదారులు



సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కినా రేషన్ తీసుకునే సమయంలో కార్డుదారులకు తిప్పలు తప్పడం లేదు. ప్రతి నెల ఒకటి, రెండు తారీఖుల్లో రేషన్ తీసుకుందామని దుకాణాలకు రాగానే సర్వర్ పనిచేయడం లేదనో లేక కాసేపు పని చేస్తే మరి కాసేపు మొరాయించడమో చేస్తుండటంతో కార్డుదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడ: రేషన్ పంపిణిలో ఈ పోస్ సర్వర్ తరచూ మొరాయిస్తుండటం వల్ల దుకాణం చుట్టూ తిరగాల్సివస్తోందని కారు ్డదారులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఈ పరిస్థితి జిల్లాలోను, నగరం లోనూ ఏర్పడింది. నగరంలో 250 రేషన్ దుకాణాల్లో దాదాపు రెండు లక్షల కార్డులున్నాయి. వీటికి ప్రతి నెలా మొదటి తేదీ నుంచి రేషన్ పంపిణీ ప్రారంభం అవుతుంది. ఒకటి, రెండు తేదీల్లో దాదాపు 20 శాతం పంపిణీ పూర్తి అయ్యేది కానీ ఈ నెల ఇంకా ఐదు శాతం కూడా దాటలేదని డీలర్లు చెబుతున్నారు. కార్డుదారులను కదిలిస్తే ప్రతి నెలా ఏదో ఒక సమస్య చెబుతున్నారని అసలు అధార్ అనుసందానం వచ్చిన తరువాత ఇంకా ఈ పోస్ మీద రేషన్ ఏమిటని కార్డుదారులు చిర్రుబుర్రులాడుతున్నారు. ప్రతి నెల మూడు, నాలుగు సార్లు సర్వర్ సమస్యలు రావడంతో కార్డు దారులు డీలర్లను తిడుతున్నారని డీలర్ల సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వర్ ఒక రోజు పనిచేయకపోవడం వల్ల తరువాత రోజు జనం రెట్టింపు అవుతున్నారని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు మెసేజ్‌లు పెట్టినా పెద్దగా ఉపయోగం ఉండటం లేదని హైదరాబాద్‌లో ఎన్ఐసీలో మరమ్మతులు చేస్తారని ఇదిగో వస్తుంది, అదిగో వస్తోందని చెబుతున్నారని డీలర్లు వాపోతున్నారు.

10న విద్యా సంస్థల బంద్

విజయవాడ, సెంట్రల్ : రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల పదో తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ చేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు, పీడీఎస్ఓ విద్యార్థి సంఘాల నేతలు తెలిపారు. ఎంజీ రోడ్డులోని ఎంబీవీకెలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్. నూరుమహమ్మద్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జె.విశ్వనాథ్, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఏ. రవిచంద్ర, రామకృష్ణ, పీడీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి బాజి సైదా పాల్గొన్నారు. రోజుకు రూ.25లతో ఏ విధంగా భోజనం అందించడానికి అవకాశం ఉంటుందో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. కళాశాల హాస్టళ్లకు ప్రభుత్వం సొంత భవనాలను నిర్మించాలన్నారు. వివిధ డిమాండ్ల సాధనకు జరుగుతున్న బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

జీఎస్టీ రద్దు చేసే వరకు పోరాటం

ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు



పాతబస్తీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బి.మల్లేశ్వరరెడ్డి

వన్‌టౌన్ : వస్త్రాలపై జీఎస్టీని రద్దు చేసే వరకు వస్త్రవ్యాపారుల పోరాటం కొనసాగుతుందని టెక్స్‌టైల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బూసిరెడ్డి మల్లేశ్వర రెడ్డి తెలిపారు.పాతబస్తీలోని ఆంధ్రప్రదేశ్ టెక్స్టూటైల్ ఫెడరేషన్ రాష్ట్ర (ఎపిటిఎఫ్) కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం జరిగింది. మల్లేశ్వరరెడ్డి మాట్లాడుతూ కేంద్రం గతంలో ఎన్నడూ లేనివిధంగా వస్త్రాలపై జిఎస్టి విధించిందన్నారు. ఈ నెల ఐదో తేదిన జీఎస్టీ కోర్ కమిటి సమావేశం కానుందని, ఈ సమావేశంలోనైనా వస్త్రాలపై జీఎస్టీటీ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీఎస్టీ రద్దుకాకపోతే రానున్నకాలంలో ప్రతి మూడు జిల్లాలకొక నిరసన సభను భారీ ఎత్తున నిర్వహిస్తామన్నారు. జీఎస్టీ రద్దు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని ఆల్ ఇండియా టెక్స్‌టైల్ జీఎస్టీ సంఘర్షణ సమితి నిర్ణయించిందన్నారు. వస్త్రలత అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ రఘురామ్, బి.నరసింహారావు, నాయకులు పానకాలరావు, వి.బాలప్రసాద్, ఎన్.పూర్ణచంద్రరావు, ఏ.సాంబశివరావు, ఓ.భవానీశంకర్ పాల్గొన్నారు.

పింగళిని ప్రజలు మరువరు



పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆనంద సూర్య తదితరులు

గొల్లపూడి : పింగళి వెంకయ్యను భారతదేశ ప్రజలు ఎప్పటికి మరిచిపోరని బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వి.ఆనందసూర్య అన్నారు. గొల్లపూడిలోని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్‌లో పింగళి వెంకయ్య 141 జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని కార్యా లయంలో ఎగురవేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ .బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి ఆశించిన విధంగా ఉండే విధంగా ముందుకు తీసుకువెళుతున్నామని తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య తమ స్వగ్రామం ఒకటేనని తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు

6న ఏఆర్ గ్రౌండ్స్‌కు రావాలి

గుణదల: కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు శిక్షణకు ఈనెల ఆరో తేదీన ఏఆర్‌గ్రౌండ్స్‌కు హాజరుకావాలని సీపీ గౌతం సవాంగ్ తెలిపారు. ఆరోజు ఉదయం 8గంటలకు హాజరయ్యే అభ్యర్థులు సెలక్షన్ పత్రం, రిఫండబుల్ మెస్ చార్జీల నిమిత్తం రూ 4వేల నగదు, బెడ్‌షీట్, పిల్లో...తాళం(లాక్అండ్‌కీ) తీసుకుని హాజరు కావాలని కోరారు.



పసిడి నాణ్యతను పసిగట్టేద్దాం

శ్రావణ మాసం వచ్చిందంటే పసిడి అమ్మకాలు గణనీయంగా పెరుగుతాయి. శ్రావణ లక్ష్మి పూజలకు, వివాహాది శుభకార్యాలకు బంగారు ఆభరణాలను ఎక్కువగా కొనుగోలు చేస్తారు. కొందరు స్వర్ణకారుని వద్ద తమకు నచ్చిన రీతిలో ఆభరణాలు చేయించుకుంటారు.అయితే బంగారం అమ్మకాల్లో జరుగుతున్న మోసాల నేపథ్యంలో వినియోగదారులను ఎన్నో అనుమానాలు వెంటాడుతున్నాయి. తాము కొనుగోలు చేసిన వస్తువులో పసిడి ఎంత శాతం ఉందోనన్న సందేహం చాలా మందిలో ఉంటుంది. అనుమానాలను నివృత్తి చేసుకోవాలంటే ఆభరణాలను గోల్డ్ టెస్టింగ్ సెంటర్లలో పరీక్షించుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

- బంగారు ఆభరణంలో పసిడి శాతంపై ఎన్నో అనుమానాలు
- గోల్డ్ టెస్టింగ్ సెంటర్‌లో పరీక్షిస్తే మేలు
- వస్తువు ఫొటోతో పాటు సర్టిఫికెట్ ఇస్తున్న సెంటర్లు
- ఎంత శాతం బంగారం ఉందో తెలుసుకునే అవకాశం
- వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకు చక్కని మార్గం



పరీక్ష ఇలా..

బంగారాన్ని పరీక్షించే యూనిట్‌కు కంప్యూటర్, స్కానింగ్ మెషీన్ ఉంటాయి. ఈ సెంటర్ ఏర్పాటు చేయాలంటే ముందుగా ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందాలి. ఈ యంత్రం బంగారం, వెండి, రాగి, ఇరీడియం తదితర 24 మెటల్స్‌ను పరీక్షించగలదు. వినియోగదారుడు బంగారు ఆభరణాన్ని తీసుకువస్తే ఐదు నిమిషాల్లో పరీక్షించి సర్టిఫికెట్ జారీ చేస్తారు. బంగారు ఆభరణంలో ఎంత శాతం బంగారం ఉందో ఇట్టే చెప్పేస్తుంది. బంగారు ఆభరణం ఫొటోతో కూడిన సర్టిఫికెట్ జారీ చేసినందుకు రూ.50లు చార్జి చేస్తారు. వేలాది రూపాయలతో కొనుగోలు చేసిన ఆభరణం నాణ్యత తెలుసుకోవడానికి రూ.50లు ఖర్చు చేయడానికి వినియోగదారులు వెనకాడడం లేదు. గోల్డ్ టెస్టింగ్ అనంతరం ఆభరణంలో మోసం ఉంటే సర్టిఫికెట్‌లో తేలిపోతుంది. అదే జరిగితే వినియోగదారుడు ఆభరణం విక్రయించిన బంగారు దుకాణం యజమానిని నిలదీయవచ్చు. లేనిపక్షంలో వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చు. తద్వారా తనకు జరిగిన మోసం నుంచి బయటపడవచ్చు.


నాణ్యత ఇట్టే తెలిసిపోతుంది

పసిడి ఆభరణంలో ఎంతమేర బంగారం ఉందో పరీక్షించి వ్యాపారులు సర్టిఫికెట్ ఇస్తున్నారు. ఆ సర్టిఫికెట్‌లో ఆభరణం ఫొటో కూడా ఉంటుంది. దీనివల్ల వినియోగదారునికి తాము కొనుగోలు చేసిన ఆభరణంపై నమ్మకం ఏర్పడుతుంది. మోసపోకుండా ఉండేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. చాలా మంది వినియోగదారులు ఆభరణాలను పరీక్షించుకుని సర్టిఫికెట్ పొందుతున్నారు.

బంగారు ఆభరణాల్లో పసిడి శాతాన్ని తెలపడానికి వినియోగదారులకు గోల్డ్ టెస్టింగ్ సెంటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో గోల్డ్ టెస్టింగ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. విశాఖ పాత నగరం కురుపాం మార్కెట్ ప్రాంతంలోనే సుమారు 10 గోల్డ్ టెస్టింగ్ సెంటర్లు ఉన్నాయి. ఈ సెంటర్లలో ఆభరణంలో పసిడి శాతాన్ని పరీక్షిస్తారు. ఆ ఆభరణంలో ఎంత శాతం బంగారం ఉందో ఇట్టే తెలిసిపోతుంది.

ఆభరణంతో పాటు సర్టిఫికెట్

ఆభరణాల నాణ్యతపై నెలకొన్న అనుమానాల దృష్ట్యా స్వర్ణకారులు వారు తయారు చేసి ఆభరణంతో పాటు గోల్డ్ టెస్టింగ్ సెంటర్ సర్టిఫికెట్‌ను వినియోగదారులకు అందజేస్తున్నారు. చాలా మంది వినియోగదారులు తమకు నచ్చిన ఆభరణాలను స్వర్ణకారులకు ఆర్డర్ చేస్తుంటారు. ఆభరణంతో పాటు నాణ్యత సర్టిఫికెట్ కూడా ఇస్తుండడంతో స్వర్ణకారులపై నమ్మకం ఏర్పడి తరువాత కూడా వారి వద్దే ఆభరణాలను చేయించు కుంటున్నారు.



ఆభరణాలకు ఇస్తున్న సర్టిఫికెట్



గోల్డ్ టెస్టింగ్ మెషిన్

వినియోగదారులకు మేలు

ఆభరణం చేయించుకున్న తరువాత గోల్డ్ టెస్టింగ్ సెంటర్‌లో పరీక్షించుకోవడం ఎంతో మంచిది. బంగారు ఆభరణం నాణ్యత పక్కాగా తెలుస్తుంది. దుకాణదారులు ఇప్పుడు ఆభరణాలకు సర్టిఫికెట్ ఇస్తున్నందు వల్ల వారిపై వినియోగదారులకు నమ్మకం ఏర్పడుతోంది.



అమెరికా సంయుక్త రాష్ట్రాలు, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, స్వీడన్. జర్మనీ, సింగపూర్ తదితర పాశ్చాత్య దేశాల్లోని మేటి విశ్వవిద్యాలయాలు విదేశాల్లో ఉన్నత విద్య కొనసాగించాలని ఉవ్విళ్లూరే భారతీయ విద్యార్థులకు ఎర్రతివాచీ పరుస్తున్నాయి. లెక్కలు, ఆంగ్లంలో మన యువత కనబర్చే ప్రతిభాపాటవాలు ఆయా దేశాల్లోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించేలా చేస్తున్నాయి. అమెరికా పరిస్థితుల దృష్ట్యా కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వైపు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. మంచి కెరీర్, ఆకర్షణీయమైన జీవనశైలి, ఉపాధి అవకాశాలు విదేశీ విద్య దిశగా మన విద్యార్థులు పయనించేలా చేస్తున్నాయనేది నిపుణుల విశ్లేషణ.

రూటు మార్చారు

- కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీలకు పెరుగుతున్న మేధోవలస
- అమెరికాపై తగ్గిన మోజు
- అంతర్జాతీయ ప్రమాణాల సాధనకే నవ్యాంధ్ర విద్యార్థుల మొగ్గు
- మంచి జీవితం, భారీ వేతనాల అవకాశమే ఆకర్షణ

● ఎడ్యుకేషన్

ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్

భారతదేశంలోని ప్రముఖ నగరాలతో పాటు నవ్యాంధ్రలోని విజయవాడ, గుంటూరు. విశాఖ వంటి నగరాల్లో ఆయా విశ్వ విద్యాలయాల ప్రతినిధులు, కన్సల్టెంట్లు ఏటా అవగాహన సదస్సులు, ముఖాముఖీలు నిర్వహిస్తూ విద్యార్థులను ఆకర్షిస్తున్నారు. అమెరికాలో ఉన్న పరిస్థితుల రీత్యా కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల నుంచి ఆ దేశానికి వెళ్లే వారు 80 శాతం మేర తగ్గారని నిపుణుల అంచనా. గతంలో ఏటా ఈ జిల్లాల నుంచి 30వేల మంది ఒక్క యూఎస్‌కే వెళ్లే వారని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య ఏడు వేలకు పడిపోయింది. ప్రస్తుతం కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వెళ్లే వారి సంఖ్య ఈ విద్యా సంవత్సరంలో 30 శాతం పెరిగింది. అమెరికాయేతర దేశాలకు గతంలో ఏటా 15 వేల మంది విద్యార్థులు వెళితే ప్రస్తుత విద్యాసంవత్సరంలో 22 వేలకు పెరిగిందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వివిధ దేశాల్లోని విద్యావకాశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కావాల్సిన అర్హత, దృక్పథం తదితరాలపై నిపుణుల సూచనల సమాహారమే ఈ కథనం...

వీసా తిరస్కృతులతో ఇతర పాశ్చాత్య దేశాలపై చూపు

విదేశీ విద్య అభ్యసించాలనే ఆసక్తి కనబర్చేవారిలో అత్యధికులు అమెరికా సంయుక్త రాష్ట్రాలవైపే చూస్తారనేది నిర్వివాదాంశం. వీసా జారీలో అమెరికన్ కాన్సులేట్‌లు నిబంధనలు కఠినతరం చేయడంతో నూటికి 90 శాతం మంది తిరిగి వస్తున్నారు. ఎం.ఎస్ చేసిన తర్వాత ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ)ని ట్రంప్ రెండేళ్లకు కుదించడంతో అమెరికా వెళ్దామనే యువతను డైలమాలో పడేసింది. గ్రాడ్యుయేట్ రికార్డ్ ఎగ్జామ్(జీఆర్‌ఈ), టెస్ట్ ఆఫ్ ఇంగ్లీష్ యాజ్ ఏ ఫారిన్ లాంగ్వేజ్(టోఫెల్), ఐ.ఇ.ఎల్.టి.ఎస్(ఐల్స్) వంటి పరీక్షల్లో విద్యార్థులు సాధించిన స్కోర్లు ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడమే అత్యధిక వీసా తిరస్కృతులకు కారణంగా నిపుణులు పేర్కొంటున్నారు. దరఖాస్తులో లేని అర్హతలు నమోదు చేయడం, అమెరికాలోని విశ్వవిద్యాలయాల్లో ఆ కోర్సు ఎందుకు చేయాలనుకుంటున్నారో వివరించడంలో వైఫల్యం వీసాల తిరస్కృతికి కారణాలుగా నిలుస్తున్నాయి. ఫీజుల చెల్లింపునకు బ్యాంకుల్లో నిధులు చూపడంలో మధ్య తరగతి భారతీయ విద్యార్థులు అపసవ్య విధానాలు అవలంబిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో వడపోత విధానాలను పటిష్టం చేయడంతో అమెరికాలో విద్యాభ్యాసం సాధారణ విద్యార్థులకు ప్రస్తుత తరుణంలో గగన కుసుమంగా కన్పిస్తోంది. అమెరికాలో ప్రస్తుత తరుణంలో గ్రీన్‌కార్డ్ జారీ నిబంధనలను కఠినతరం చేయడం అమెరకా యానంపై నీలినీడలు కమ్ముకునేలా చేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ట్రంప్ చర్యలతో కలవరం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరితో ఆ దేశం వెళ్లడానికి విద్యార్థులు కొంత వెనుకంజ వేస్తున్నారు. తల్లిదండ్రుల్లో కూడా తమ పిల్లలను పంపడంపై అభద్రతాభావం నెలకొంది. దీంతో ఆస్ట్రేలియా, స్వీడన్, జర్మనీ, యూకే, కెనడా వంటి దేశాల వైపు ఆసక్తి చూపుతున్నారు. గేట్, క్యాట్‌ల ద్వారా ఇండియాలోని పేరెన్నిక గన్న బిజినెస్‌స్కూల్స్, ఐఐటీలు, ఎన్ఐటీలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థుల సంఖ్య పదింతలు పెరిగిందని నగరంలోని ప్రముఖ శిక్షణ సంస్థ ప్రతినిధి తెలిపారు.

వీసా తిరస్కరణకు గురి కాకుండా ఉండాలంటే....

వాస్తవానికి అమెరికాలో అందరూ భయపడేంత పరిస్థితులు లేవని నిపుణులు పేర్కొంటున్నారు. వీసాకు వెళ్లే క్రమంలో డాక్యుమెంటేషన్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. కాన్సులేటు అధికారులు అడిగిన ప్రశ్నలకు నిజాయతీగా సమాధానం ఇవ్వాలి. బ్యాంకులో ఫీజుల చెల్లింపునకు చూపే గ్యారంటీ మూలధనాన్ని కోర్సు పూర్తయ్యే వరకు తీయరని నమ్మకం కల్గించేలా ఆర్థిక సామర్థ్యం ఉందని ఆధారాలు సమర్పించాలి. ఆంగ్లంలో భావవ్యక్తీకరణ సామర్థ్యాలు మెరుగుపర్చుకోవాలి. కోర్సు చదివే సమయంలో కేవలం 20 గంటలు మాత్రమే అధికారికంగా పనిచేసే వెసులుబాటు ఉంటుంది. అనధికారికంగా పనిచేయరని నమ్మకం కలిగించాలి.



విదేశీ విద్యకు స్వదేశీ కన్సల్టెంట్ల ముఖాముఖి

విదేశీ విద్యా సంస్థలు ప్రధానంగా చూసేవి ఇవే

సీటు ఇవ్వడానికి విదేశీ విశ్వవిద్యాలయాలు ప్రధానంగా ఐదు ప్రమాణాలు పాటిస్తాయి. ● జీఆర్‌ఈ, టోఫెల్, ఐల్స్ , పియర్సన్ ఇంగ్లీష్ ప్రొఫీషియన్సీ టెస్ట్ లలో స్కోర్స్ ● స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్(తమ విశ్వవిద్యాలయంలో చదవాలని ఎందుకు ఆసక్తి కలిగింది అనే దానిపై లేఖ) ● ఇండియాలో తాము చదివిన కళాశాల డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ రికమెండేషన్ లేఖ ● అకడమిక్స్(పదవ తరగతి, ఇంటర్, గ్రాడ్యుయేషన్‌లలో మార్కులు) ● వర్క్ ఎక్స్‌పీరియన్స్(పని అనుభవం(డిగ్రీ పూర్తయిన తర్వాత తాము చదివిన, చదవాలనుకునే రంగంలో ప్రత్యక్ష పని అనుభం ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తున్నారు).

విదేశీ విద్యపై మోజుకు కారణాలివే : నిపుణుల విశ్లేషణ

ఉపాధి కల్పించే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విదేశాల్లోని విశ్వవిద్యాలయాలు కోర్సులను ఎప్పటికప్పుడు రీ డిజైన్ చేయడం విద్యార్థుల కెరీర్ కలల సాకారానికి దోహదం చేస్తుందని నిపుణుల అంచనా. విదేశీ విశ్వ విద్యాలయాలు మన ప్రతిష్టాత్మక ఐఐటీలు, ఎన్ఐటీలు, బిస్కూల్స్‌తో పోలిస్తే ప్రపంచ అగ్రశ్రేణి విద్యాసంస్థలే ముందంజలో ఉండటం మన విద్యార్థులకు మరింత ఆకర్షణీయంగా మారింది.

ఈ జాగ్రత్తలు పాటిస్తే మంచిది

విదేశీ విశ్వవిద్యాలయాల ఎంపికలో వాటి రేటింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. బీటెక్ మొదటి ఏడాది నుంచే ఆంగ్ల పరిజ్ఞానాన్ని పరీక్షించే అత్యంత కీలకమైన జీఆర్‌ఈ, టోఫెల్, ఐల్స్, పీటీఈ వంటి పరీక్షలకు తర్ఫీదు పొందితే విద్యాలయాల్లో సీట్లు సాధించవచ్చంటున్నారు. ఆస్ట్రేలియా, యు.కె, కెనడా దేశాల్లో విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ పొందడానికి ఐల్స్, పీటీఈల్లో సాధించే స్కోర్లను, అమెరికా విద్యాలయాలు జీఆర్‌ఈ, ఐల్స్, టోఫెల్ స్కోర్లను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. జర్మనీ, స్వీడన్ వంటి దేశాలు స్థానిక భాష నేర్చుకుని వచ్చిన వారికే అడ్మిషన్లు ఇస్తున్నాయని నిపుణుల మాట. విదేశీ విద్య కన్సల్టెన్సీలను ఆశ్రయించడంలో అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇస్తే మంచిది.

భావ వ్యక్తీకరణ సామర్థ్యాలపై చిన్ననాటి నుంచే శ్రద్ధ



భావవ్యక్తీకరణ నైపుణ్యాలపై చిన్ననాటి నుంచే శ్రద్ధ పెట్టాలి. ఆంగ్ల భాషలో ప్రావీణ్యంతోనే అత్యధిక విశ్వవిద్యాలయాలు అడ్మిషన్లు ఇస్తున్నాయి. అమెరికా తర్వాత ఆస్ట్రేలియా, కెనడా వెళ్లడానికి అత్యధిక శాతం మంది ఆసక్తి చూపుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రమాణాలు లేని ఇంజినీరింగ్ విద్య, ప్రయోగశాలలు లేకపోవడం వంటివి విదేశీ విద్య దిశగా వెళ్లేలా చేస్తోంది.

- పి.వి.నరసింహ, డైరెక్టర్, టైమ్ ఇనిస్టిట్యూట్, విజయవాడ

ఇంటర్ నుంచే విదేశీ విద్యపై పెరుగుతున్న ఆసక్తి



ఆసక్తి, అభిరుచి ఉన్న కోర్సుల్లోనే చేరాలి. ఉపాధిలో రాణించడానికి ఇది అవసరం. ఏటా వెయ్యికి పైగా అభ్యర్థులు విజయవాడ, గుంటూరులలోని కన్సెల్టెన్సీల నుంచి విదేశీ విద్య అభ్యసనానికి వెళ్తున్నారని తెలుస్తోంది. యూజీ స్థాయిలోనే బీఎస్ చేయడానికి ఇంటర్ తర్వాత నుంచే అభ్యర్థుల సంఖ్య గత ఐదేళ్లుగా ఏటా పెరుగుతోంది. యూజీలో చేరడానికి గణిత, ఆంగ్ల సామర్థ్యాలు పరీక్షించే శాట్, ఐల్స్, టోఫెల్ పరీక్షల్లో మంచి స్కోర్లు సాధించాల్సి ఉంది. పాఠశాల స్థాయి నుంచి ఐఐటీ శిక్షణ తీసుకున్న విద్యార్థులు విదేశాల్లోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఉపకార వేతనాలతో బీఎస్ కోర్సులు చేస్తున్నారు.

వి.శ్రీకాంత్, మేనేజరు ప్రఖ్యాత కన్సల్టెంట్ సంస్థ

అంతర్జాలం ఆసరాతో....



ఐల్స్‌లో 6.5 స్కోరు సాధించా. విదేశాల్లో ఐటీలో ఎంఎస్ చేయాలని ఆసక్తి ఉంది. అంతర్జాలంలో విదేశీ విద్యకు సంబంధించి సమస్త సమాచారం లభిస్తోంది. వాటి ఆసరాగా కన్సల్టెంట్లను సంప్రదించి ఆస్ట్రేలియాలోని డీకన్ విశ్వవిద్యాలయం, రాయల్ మెల్‌బోర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీలలో అడ్మిషన్‌కు ప్రయత్నిస్తున్నాను. నవంబర్ 26న నిర్వహించనున్న క్యాట్ ద్వారా ఐఐఎంలలో ఎంబీఏ చేసే అవకాశం వస్తే ఆస్ట్రేలియా వెళ్లను.

టి. సూర్య అఖిల్, బీటెక్ సీఎస్‌ఈ

అమెరికాలో అనిశ్చితితో కెనడాకు వెళ్లాలని...

ఎంటెక్ మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రొఫెషనల్స్‌లో చేయాలని ఉంది. అమెరికాలో పరిస్థితి అనిశ్చితంగా ఉండటంతో కెనడా వెళ్లాలనుకుంటున్నా. ఆస్ట్రేలియాలో ఇంజినీరింగ్‌కు ఉపాధి అవకాశాలు అపారంగా ఉన్నాయని తెల్సింది.

డి.హిమజ, బీటెక్, అన్నామలై విశ్వవిద్యాలయం

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఎం.ఎస్ చేయాలని

ప్రపంచ స్థాయి ప్రమాణాలు ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఎంఎస్ చేయాలని బీటెక్ ఆఖరి సంవత్సరంలో లక్ష్యం విధించుకున్నా. క్యాడ్, మెషిన్ డిజైన్లలో ఎంఎస్ చేస్తా. ఐల్స్, పీఈటీ, జీఆర్‌ఈలు రాసా. ఆస్ట్రేలియాలో సీఎస్‌యూలో సీటు సాధించా.

ఏ.మనోజ్, బీటెక్ సీఎస్‌ఈ, జేఎన్‌టీయూ, కాకినాడ

పంట పండాలి!

● అవసరమైనచోట రెయిన్‌గన్స్ వినియోగం ● వ్యవసాయశాఖ కసరత్తు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

ఖరీఫ్ పంటలు నీటి ఎద్దడికి గురి కాకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైనచోట రెయిన్‌గన్స్ ఉపయోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరుతడి పంటలకు రెయిన్‌గన్స్ వినియోగం లాభసాటి కానుంది. ఆ దిశగా వ్యవసాయశాఖ కసరత్తు చేస్తోంది. జిల్లాలో ఇప్పటికి లక్షా 90 వేల హెక్టార్లలో ఖరీఫ్ సాగు పూర్తికాగా, వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పలుచోట్ల సాగునీటి ఎద్దడి తలెత్తుతోంది. ఆ పరిస్థితిని నివారించేందుకు రెయిన్‌గన్స్ వినియోగించనున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం ఆశాజనకంగానే ఉన్నప్పటికీ ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. తొలకరి ప్రారంభంతో పాటు జూన్‌లోనే వర్షాలు మొదలు కావడం, పట్టిసీమ నీరు విడుదల కావడంతో ఖరీఫ్ సాగు పుంజుకుంది. జూలై లోను దాదాపు అదే పరిస్థితి ఉన్నప్పటికీ వర్షపాతం సాధారణానికి పరిమితం కావడంతో చివరి భూములకు నీటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితులు అధిగమించేందుకు రెయిన్‌గన్స్ వినియోగంపై అధికారులు దృష్టి సారించారు. కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. కాలువల నీరు వరి సాగుకు ఉపయోగించి ఆరుతడి పంటలకు రెయిన్‌గన్స్ ద్వారా నీటి సరఫరా చేయాలనే తలంపుతో ఉన్నారు. వరితో పాటు ఖరీఫ్‌లో సాగయ్యే ఆరుతడి పంటలు మినుము, పెసర, వేరుశనగ పంటలకు రెయిన్‌గన్స్ ద్వారా నీటిని సమకూర్చే పనిలో ఉన్నారు. ప్రస్తుతం వరికి ఆ పరిస్థితి లేకపోవడంతో అవసరం ఉన్నచోట ఆరుతడి పంటలకు తక్షణం నీటి సదుపాయం కల్పించనున్నారు.

వర్షాలు కురిసినా...

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు జిల్లాలో అధిక వర్షపాతమే నమోదైంది. అయితే ఆ వర్షం కొన్ని రోజులకు మాత్రమే పరిమితం కావడంతో ప్రస్తుతం నీటి ఆవశ్యకత పెరుగుతోంది. జూన్ 1 నుంచి ఇప్పటి వరకు 382 మి.మీ వర్షపాతం జిల్లాలో నమోదు కాగా, గత ఏడాది ఇదే రోజుల్లో 315 మి.మీ వర్షపాతమే నమోదైంది. నెలలు వారీగా చూస్తే జూన్‌లో సాధారణ వర్షపాతం 98 మి.మీ కాగా, ఈ ఏడాది 167.7 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇదే నెలకు సంబంధించి గత ఏడాది అత్యధికంగా 270.7 మి.మీ వర్షపాతం నమోదైంది. జులైలో సాధారణ వర్షపాతం 211 మి.మీ కాగా, గత ఏడాది కేవలం 96.3 మి.మీ వర్షపాతమే నమోదు కాగా, ఈ ఏడాది సాధారణం కంటే తక్కువగానే 206.2 మి.మీ నమోదైంది. పట్టిసీమ నీరు లేకుంటే ఖరీఫ్ సీజన్‌కు గత ఏడాది పరిస్థితులే ఈ ఏడాది తలెత్తేవి. కాని జూన్‌లోనే పట్టిసీమ నుంచి సాగునీరు విడుదల కావడంతో ఖరీఫ్ సాగు వేగవంతం కావడానికి ఉపకరించాయి. ఇప్పుడు కాలువలకు వంతుల వారీ నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ వర్షాలు లేక పోవడంతో ఆయకట్టు చివరి భూములు నీటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అయినప్పటికీ గత ఏడాదికంటే ఈ ఏడాది ఖరీఫ్ సాగు ముందంజలోనే ఉంది.

ప్రస్తుత సీజన్‌లో ఇప్పటికి లక్షా 90 వేల హెక్టార్లలో ఖరీఫ్ పంటల సాగు పూర్తి కాగా, గత ఏడాది సీజన్‌లో ఇదే సమయానికి లక్షా 30 వేల హెక్టార్లలో మాత్రమే సాగు పూర్తయింది. ముఖ్యంగా వరి, పత్తి పంటల సాగువిషయంలో పెరుగుదల అధికమైంది. వరి సాగు గత సీజన్‌లో ఈపాటికి 50 వేల హెక్టార్లలో పూర్తి కాగా, ప్రస్తుతం లక్షా 25 వేల హెక్టార్లలో పూర్తి కావడం విశేషం. అలాగే పత్తి పంటకు సంబంధించి గత ఏడాది 36383 హెక్టార్లలో సాగు పూర్తికాగా, ఈ ఏడాది 43220 హెక్టార్లలో పూర్తయింది. ఇంకా వరి పంట లక్షా 15 వేల హెక్టార్లలో పూర్తి కావాల్సి ఉంది. అలాగే నర్సరీ (నారుమళ్లు) సాగు 12500 హెక్టార్లకు గాను 9661 హెక్టార్లు పూర్తయింది. ఈ సాగు సైతం పెరగడానికి అవసరమైతే రెయిన్‌గన్స్ వినియోగించడానికి సన్నద్ధమవుతున్నారు.

రెయిన్‌గన్స్ సిద్ధం చేస్తున్నాం

యు.నరసింహారావు, వ్యవసాయశాఖ జేడీ

ఖరీఫ్ సీజన్‌లో అవసరమైన చోట వినియోగించడానికి రెయిన్‌గన్స్ సిద్ధం చేస్తున్నాం. నీటి ఎద్దడికి గురవుతున్న పంటలను గుర్తించి ఆయా పంటలకు నీటి సదుపాయం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. దానిలో భాగంగానే వ్యవసాయశాఖ ద్వారా కసరత్తు చేస్తున్నాం. ప్రస్తుతం 118 రెయిన్‌గన్స్ సిద్ధంగా ఉన్నాయి. ఇంకా ఎన్ని కావాల్సి వస్తాయో అంచనా వేస్తున్నాం. ఇందుకోసం మండలాల వారీగా వ్యవసాయశాఖ అధికారుల నుంచి నివేదికలు కోరాం. ఆ నివేదికలు ఆధారంగా అవసరమైన రెయిన్‌గన్స్ కు ఇండెంట్ పంపుతాం. వరి పంటకు రెయిన్‌గన్స్ వినియోగం ప్రస్తుత పరిస్థితుల్లో అంతగా అవసరం లేదు. మినుము, పెసర, వేరుశనగ పంటలకు వినియోగించాల్సిన అవసరం కనబడుతోంది. జిల్లాలో పెసర 4562 హెక్టార్లలో సాగులో ఉంది. అలాగే మినుము 1925 హెక్టార్లు, వేరుశనగ పంట 851 హెక్టార్లలో ఉంది. వీటితో పాటు కంది, మొక్కజొన్న, నువ్వులు, మిర్చి పసుపు తదితర పంటలు ఉన్నాయి. ఆయా పంటలకు నీటి ఎద్దడి లేకుండా రెయిన్‌గన్స్‌తో నీటి సదుపాయం కల్పిస్తాం.

జీవనదుల పరిరక్షణే లక్ష్యం

పాపవినాశనం (ఘంటసాల): జీవనదుల పరిరక్షణ లక్ష్యంగా కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో పర్యటిస్తున్నట్లు కృష్ణానది పరిరక్షణ కమిటీ సభ్యులు, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత డాక్టర్ రాజేంద్ర సింగ్ అన్నారు. మండల పరిధిలోని పాపవినాశనం ఇసుక క్వారీ ప్రాంతాన్ని బుధవారం కమిటీ సభ్యులు పరిశీలించారు. రాజేంద్రసింగ్ మాట్లాడుతూ, కృష్ణానది పరిరక్షణలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో పర్యటిస్తున్నా మన్నారు. ఈ యాత్ర ప్రకాశం బ్యారేజీ నుంచి బయలుదేరి మద్దూరు, పాప వినాశనం, హంసలదీవి, పెనుమూడి మీదుగా గుంటూరు జిల్లా కొల్లూరు చేరుకుటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జీవనదులు ఎడారిగా తయారై రాబో యే పదేళ్లలో భారతదేశంలో మంచినీటి కొరత ఏర్పడు తుందని పరిశోధకులు చెబుతున్నారని, అందువల్ల కృష్ణమ్మ తల్లిని కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ యాత్ర చేస్తూ నదీపరివాహక ప్రాంత ప్రజలను చైతన్యపరుస్తున్నా మన్నారు. ప్రొఫెసర్ విక్రమ్ టోని, పోలిశెట్టి సత్య, ఇ.సత్యనారాయణ, గాంధీ తదితరులు పాల్గొన్నారు. జిల్లా వైసీపీ నేత పర్చూరి సుభాష్ చంద్ర బోస్ తదితరులు కృష్ణానది పరివాహక ప్రాంతంలో నెలకొన్న సమస్యలను కమిటీ సభ్యులకు వివరించారు.



కమిటీ సభ్యులకు సమస్యలను వివరిస్తున్న సుభాష్‌చంద్రబోస్

కోడూరులో..

మండలంలోని ఉల్లిపాలెం, హంసలదీవి గ్రామ సమీపంలోని కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు పరిశీలించారు. నదులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పరిసర ప్రాంత ప్రజలపై ఉందన్నారు.

యువతి కిడ్నాప్‌పై కేసు

మచిలీపట్నం-టౌన్: రుస్తుంబాదకు చెందిన కళాశాల విద్యార్థిని (19) కిడ్నాప్ అయినట్టు ఆర్‌పేట పోలీసు స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసుల వివరాల మేరకు, విద్యార్థిని జూలై 30న సాయంత్రం షాపునకు వెళ్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ నెల ఒకటో తేదీన ఆ యువతిని వివాహం చేసుకున్నట్టు ఫరీద్‌బాబా అనే యువకుడు ఫేస్‌బుక్‌లో ఉంచాడు. దీంతో తన కుమార్తెను ఫరీద్‌బాబా నమ్మించి కిడ్నాప్ చేసినట్టు విద్యార్థిని తల్లి కనకదుర్గ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆర్‌పేట ఎస్సై ఎండి హబీబ్‌పాషా తెలిపారు.

‘పింగళి’కి ఘననివాళి

అవనిగడ్డ: జాతీయ పతాక రూపశిల్పిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుగడించిన పింగళి వెంకయ్య జయంతిని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ మత్తి వెంకటేశ్వరరావు పింగళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మొక్కల పెంపకం మంచి పరిణామం

అవనిగడ్డ: స్వచ్ఛ అవనిగడ్డ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం చేపట్టడం మంచి పరిణామమని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. మండలంలో 1000 మొక్కలకు ట్రీగార్డులను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ, ఒక్కో ట్రీగార్డుకు దివిసీమ రోటరీక్లబ్ రూ.100 అందించగా, స్వచ్ఛభారత్ మిషన్ రూ.50 సమకూర్చిందన్నారు. మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి కార్యకర్త భుజస్కందాలపై ఉందన్నారు. ట్రీగార్డుల ఏర్పాటుతో మొక్కలకు పూర్తి రక్షణ ఉంటుందని చెప్పారు. సీతాయిలంక - పులిగడ్డల మధ్య ఏర్పాటు చేసిన ట్రీగార్డులను స్వచ్ఛ కార్యకర్తలతో కలసి మండలి ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, ఎంపీపీ కనకదుర్గ, స్వచ్ఛ అవనిగడ్డ సొసైటీ ప్రధాన కార్యదర్శి బి.వి.శేషగిరిరావు, బండే రాఘవ, ఎ.నళినిరామ్, జి.వి.నగరాయులు, చిలకా శ్రీనుబాబు, యాసం శ్రీరాములు, బాయమ్మ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, కర్రా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ట్రీ గార్డులను ప్రారంభిస్తున్న ఉపసభాపతి బుద్ధప్రసాద్

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?




ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..

మేని ఛాయ (స్కిన్ కలర్)



తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70

జాతీయత




ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1

కంప్యూటర్



సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93

లైంగికత



మహిళలు - 52
పురుషులు - 48

విద్య




కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99

హెచ్ఐవీ


(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99




ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్లు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరక్కపోయేవాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించేవారు - 1



స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)



అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14




విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్

వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ....
2. లఆస్యం ....
3. మాదంప్ర ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

విద్యుత్ స్తంభాల ఏర్పాటులో నిర్లక్ష్యం

● తరచూ ఒరిగి, విరిగిపోతున్నా.. ● ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు ● భయాందోళనలో ప్రజలు


చినగట్టు దగ్గర ఒరిగిపోయిన విద్యుత్ స్తంభం

కృత్తివెన్ను: జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఏర్పాటుచేస్తున్న నూతన విద్యుత్ లైన్ ఏర్పాటులో నిర్లక్ష్యం కనిపిస్తోందని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొత్తగా వేసిన విద్యుత్ స్తంభాలు తరచూ చిన్న చిన్న గాలులకు, వానలకు కూడా ఒరిగి, విరిగిపోతున్న సంఘటనలకు ఇందుకు అద్దం పడుతున్నాయి. నూతనంగా వేసిన విద్యుత్ లైన్‌కు పవర్ సప్లయి కూడా ఇచ్చేయటంతో విద్యుత్ స్తంభాలు ఒరిగినప్పుడు ప్రజలు భయాందోళన చెందుతున్నారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటులో నాణ్యత లోపం కొట్టొచ్చినట్టు కన్పిస్తుంది. మండలంలో 216 జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈపనుల్లో భాగంగా గతంలోనున్న పాత విద్యుత్ లైన్లను తొలగించి, నూతన విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు పనుల్లో ఏమాత్రం నాణ్యత కనిపించడంలేదు. ఇందులో వినియోగిస్తున్న విద్యుత్ స్తంభాలు తరచూ విరిగిపోతున్నాయంటే, వాటి నాణ్యత ఇట్టే తెలిసిపోతుంది. పైగా నిబంధనలకు విరుద్ధంగా, విద్యుత్ స్తంభాలను బోర్‌లతో కాకుండా ప్రొక్లెయిన్‌లతో తవ్విన గోతుల్లో పాతి, తూతూమంత్రంగా పనులు జరపటంతో విద్యుత్ స్తంభాలు తరచూ చిన్న గాలికి సైతం ఒరిగిపోతున్నాయి. మండల పరిధిలోని చినగట్టు నుంచి అండర్ టన్నెల్ వరకు ఏఒక్క కిలోమీటరు పరిధిలో చూసినా కనీసం పది స్తంభాలుపైనే ఒరిగి కన్పిస్తున్నాయి. అధికారుల తీరుపై ప్రజల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి, విద్యుత్ లైన్ల ఏర్పాటు నాణ్యతగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ వారు మాత్రం స్పందించటం లేదు. దీనిపై ప్రజల నుంచి తీవ్రంగా విమర్శలు వస్తున్నాయి.


ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని ట్రాక్టర్ సహాయంతో నిలబెడుతున్న సిబ్బంది

మందుగుండు సామాను తయారీ ముఠా అరెస్టు

● మళ్లీ చేస్తే శిక్షలు తప్పవు : ఏఎస్పీ సాగర్


సీజ్ చేసిన మందుగుండు సామాను, నిందితులను మీడియాకు చూపుతున్న ఏఎస్పీ సాగర్, చిత్రంలో డీఎస్పీ హుస్సేన్, సీఐ సాయిప్రసాద్ తదితరులు

మచిలీపట్నం-టౌన్ : ఇనకుదురుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు ఇళ్లల్లో దీపావళి మందుగుండు సామాను తయారుచేస్తున్న ఏడుగురిని బుధవారం ఇనకుదురుపేట పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ మాట్లాడారు. లైసెన్సు లేకుండా జనావాసాల మధ్య రెండు ఇళ్లల్లో ప్రమాదకరమైన మందుగుండు సామాను తయారుచేస్తున్నట్టు తెలిసి సీఐ సాయిప్రసాద్, ఎస్సైలు పి.వి. నారాయణస్వామి, పి.ఉమామహేశ్వరరావు దాడి చేశారన్నారు. ఈ దాడిలో అంచుల వెంకట రమణమ్మతో పాటు మాదిరెడ్డి శ్రీనివాసరావు, దేవర చంటమ్మ, పేరే నాగేశ్వరరావు, చెరుకూరి సుబ్బారావు, పి.ప్రభుకిషోర్‌లను అరెస్టు చేశామన్నారు. ఈ ఇంటి పక్కన అంచుల లక్ష్మీ నరసమ్మతో పాటు చీలి రాధలను అరెస్టు చేశామన్నారు. పెద్దాపురం ఆంజనేయ జనరల్ స్టోర్సు నుంచి గంధకం, పొటాషియం, సూర్యకారం తీసుకుని వస్తున్నట్టు తెలిసిందన్నారు.

గతంలో కొజ్జిలి పేటలో మందుగుండు సామాను తయారుచేసే ఇళ్లల్లో పేలుళ్ళు సంభవించి పలువురు వికలాంగులయ్యారన్నారు. ఒక దుర్ఘటనలో ఒక వ్యక్తి బందరులో మృతి చెందాడన్నారు.

తారాజువ్వలు, ఉల్లిపాయలు, చిన్న ఔట్‌లు తయారు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో మందుగుండు సామాను తయారుచేసినా, నిల్వ ఉంచినా కఠినంగా శిక్షిస్తామన్నారు. ఈసమావేశంలో ట్రాఫిక్ డీఎస్పీ హుస్సేన్, సీఐ సాయిప్రసాద్, ఎస్సైలు నారాయణస్వామి, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో చోరీ నిందితులు

నిందితుల నుంచి రూ.1.94 లక్షలు స్వాధీనం

నందిగామ: ఇటీవల నందిగామ బైపాస్ రోడ్డు వద్ద రెండు కార్లు ఢీకొన్న సమయంలో ఒక కారులో నుంచి రూ.2.12 లక్షలను దోపిడీ చేసిన ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

డీఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపిన సమాచారం ప్రకారం జూలై 23న నందిగామ నుంచి చిన్నంశెట్టి రునిల్ అతని స్నేహితులు కారులో హైదరాబాద్ వెళుతుండగా, ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈఘటనలో రునిల్ అతని స్నేహితులు గాయపడగా 108లో వారిని వైద్యశాలకు తరలించారు. ఈ సమయంలో కారులో ఉన్న డబ్బు బ్యాగ్‌ను ముక్కపాటి కాలనీకి చెందిన కాటంరాజు, షేక్ మున్వర్, బొడ్డుపల్లి గోపి రాజు, షేక్ ఇమాం, బొడ్డుపల్లి రఘులు దొంగిలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. బుధవారం ముక్కపాటి కాలనీ బస్టాప్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.1.94 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచారు. ఈ సమావేశంలో సీఐ పి.వి.రమణ, ఎస్సైలు ఏసోబు, తులసీ రామకృష్ణ, కానిస్టేబుళ్లు ఇనయ్‌తుల్లా, నాగేశ్వరరావు, టి.వి.రావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ఉమామహేశ్వరరావు

కాల్వలో కొట్టుకొచ్చిన గుర్తుతెలియని మృతదేహం


వెలికితీసిన మృతదేహం

నాగాయలంక : మండలంలో వక్కపట్లవారిపాలెం గ్రామసమీపంలోని నాగాయలంక సౌత్‌ఛానల్‌లో గుర్తు తెలియని మృతదేహాన్ని బుధవారం నాగాయలంక పోలీసులు గుర్తిం చారు. మృతుడి ఒంటి మీద నల్లరంగు జీన్స్‌ఫ్యాంటు, లేత బ్లూ రంగు చేతుల చొక్కా ఉందని, వయస్సు 30-40 సంవత్సరాల మధ్య ఉంటుంది. సౌత్ ఛానల్‌లో తుంగల వారిపాలెం నుంచి వక్కపట్లవారిపాలెం వైపు వస్తుండగా, నంగేగడ్డ వీఆర్వో టి.జి.ఎస్.సాయిబాబు గుర్తించి నాగాయలంక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌చార్జ్ ఎస్సై టి.నాగేంద్రరావు, పోలీసులు ఘటనాస్థలికి వచ్చి మృతదేహాన్ని వెలికితీసి అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి ఖననం చేశారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

అవనిగడ్డ : నాగాయలంకలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న చందన వాసుదేవరావును అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎస్.కె.రమేష్ తెలిపారు. నిందితుని నుంచి 8 బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం విక్రయాలు సాగిస్తే సహించేది లేదని, ఇప్పటికే కొంతమందిని రిమాండ్‌కు పంపామన్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని, ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తుంటే ఆ సమాచారాన్ని సెల్ : 9440902445కు అందిం చాలని, అందించిన వారి పేరు గోప్యంగా ఉంచుతామన్నారు.

బాలిక పట్ల ఆటోడ్రైవర్ అసభ్య ప్రవర్తన

పెడన : పెడన పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో కేసు నమోదైంది. ఈ స్టేషన్ పరిధిలోని కాకర్లమూడి గ్రామంలో ఒంటరిగా ఉన్న బాలిక పట్ల అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గుడిసే గోపీకృష్ణ (24) అసభ్యంగా ప్రవర్తించాడు. ఈసంఘటన జరిగినప్పుడు ఆమె తల్లిదండ్రులు ఊళ్ళో లేరు. ఈ నెల 27న ఈ సంఘటన జరిగింది. ఊరెళ్ళి వచ్చిన తల్లిదండ్రులకు ఆబాలిక జరిగిన విషయం చెప్పింది. దీంతో వారు పెడన పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పురస్కరించుకుని ఎస్సై గణేష్ కుమార్ బాలికలపై అత్యాచార నిరోధక చట్టం (ఫోక్సో) కింద గోపీకృష్ణపై కేసు నమోదు చేశారు.

ఎస్‌బీఐ సీసీ టీవీ హార్డ్‌డిస్క్ స్వాధీనం

చాట్రాయి: ఎస్‌బీఐలోని సీసీ టీవీ హార్డ్‌డిస్క్‌ను కేసు దర్యాప్తులో భాగంగా బుధవారం వీఆర్వో వెంకటేశ్వరరావు సమక్షంలో మచిలీపట్నం ఎస్సీ, ఎస్టీ సెల్ ఎస్సై ప్రసాద్, విస్సన్నపేట ఎస్సై చిరంజీవి స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం గత మే 4న చీపురుగూడెంకు చెందిన పౌల్ట్రీ యజమాని బొట్టు లక్ష్మణరావు తన ఛాంబర్‌లో ప్రవేశించి దురుసుగా ప్రవర్తించినట్లు మేనేజరు ప్రతాప్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదైంది. మే26వ తేదీన లోనుఖాతా వివరాలు అడగటానికి మేనేజరు ప్రతాప్‌కుమార్ వద్దకు తానువెళ్ళగా కులంపేరుతో దూషించినట్లు పోలవరం గ్రామానికి చెందిన బిలుగుది వేణు అనే దళితుడి ఫిర్యాదుపై కూడా కేసు నమోదైంది. ఇదే సమయంలో పనికోసం మేనేజరు వద్దకు వెళ్ళగా అమర్యాదగా మాట్లాడినట్లు పౌల్ట్రీ యజమాని బొట్టు లక్ష్మణరావు భార్య శకుంతలాదేవి కూడా ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

గంపలగూడెం: ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు బుధవారం సీజ్ చేశారు. మండలంలోని కనుమూరు రెవెన్యూ పరిధిలో గల కట్టలేరు నుంచి పగడాల అంకాలరావు అనే వ్యక్తి ఇసుకను తరలిస్తుండగా ఎస్సై శివరామకృష్ణ తన సిబ్బందితో దాడిచేసి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని ఓల్టా యాక్ట్ కింద కేసు నమోదుచేసి కోర్టుకు తరలించగా జరిమానా విధించారు.

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?
ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్



5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?
ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ



24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియన్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?
ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)



37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

		13) ఎ	20) బి	27) సి	34) సి
1) సి	7) సి	14) డి	21) సి	28) సి	35) ఎ
2) డి	8) ఎ	15) బి	22) డి	29) బి	36) బి
3) బి	9) డి	16) డి	23) డి	30) డి	37) బి
4) సి	10) ఎ	17) బి	24) బి	31) బి	38) డి
5) డి	11) సి	18) సి	25) బి	32) ఎ	39) సి
6) సి	12) డి	19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.

ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ

టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్

వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.

అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే

ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25

వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)

అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.

వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు

ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న

దరఖాస్తు ఫీజు: రూ.500

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8

చిరునామా: Medical Director, GTB Hospital, Delhi

వెబ్‌సైట్: http://www.delhi.gov.in

రాజ్యసభ సెక్రటేరియెట్

రాజ్యసభ సెక్రటేరియెట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 115

పోస్టులు - ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియెట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)

అర్హత: డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.

వయసు: పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రొబెషన్: రెండేళ్లు

ఎంపిక: ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా

ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం

దరఖాస్తు ఫీజు: రూ.300


ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18


వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$ %
$= 54.28\% \approx 54\%$
4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method

Mobile + 25% Laptop − 15%
+5%
[5−(−15)] = 20% [25 −5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
$= 20 : 12 : 9$
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a - 14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a - 12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
$\Rightarrow (5b-6)(5b-12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly $= a \geq b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+b) = 0$
$\Rightarrow (9a+27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బీఏ/ బీకాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జీమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జీమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

సినిమాలు

నటరాజ్	: వైశాఖం
రేవతి	: దువ్వాడ జగన్నాధం
మినీ రేవతి	: అంధగాడు
వినాయక్	: మాయామాల్
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నిన్నుకోరి
రామ్‌శాంతి	: బాహుబలి -2
బృందావన్	: పటేల్‌సర్
రామరాజు	: వాసుకి

నిరుపయోగంగా కబేళా



ప్రాంగణంలో మద్యం సీసాలు

● ఇళ్ళ మధ్యే జంతు వధ ● అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైన ప్రాంగణం



శిథిలమైన కబేళా షెడ్డు

మచిలీపట్నం-టౌన్ : పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే కబేళా గత ఏడేళ్ళుగా మూతపడి ఉంది. దీంతో మాంస విక్రయదారులు ఇళ్ళ మధ్యనే జంతువులను వధిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో దీనివల్ల అనారోగ్య వాతావరణం ఏర్పడుతోంది. జంతువుల మాంసం సేకరించగా మిగిలిన బొమికలు, ఇతర వ్యర్థాలను డ్రెయిన్‌లో వేస్తున్నారు. ఇనకుదురుపేటలో పురపాలక సంఘానికి చెందిన కబేళా ఉంది. ఈ కబేళా చాలాకాలంగా మాంసం విక్రయదారులు వినియోగించుకున్నారు. జంతు వులను కబేళా వద్ద వధించి మాంసాన్ని మార్కెట్‌లోకి తీసుకుని వెళుతున్నారు. అయితే ఈప్రాంతంలో జంతు వులు వధించిన వ్యర్థాలను రోడ్లపక్కనే వేయడంతో వాటిని తినేందుకు కుక్కలు రావడం మొదలుపెట్టాయి. దీంతో ఆప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులకు గురై కోర్టును ఆశ్రయించారు. కబేళా వద్ద కనీస సౌకర్యాలు సమకూర్చి ప్రారంభించాలని పురపాలక సంఘ అధికారులను కోర్టు వారు ఆదేశించారు. కబేళాలోని రెండు షెడ్లు శిథిలమయ్యాయి. ఒక షెడ్డును మరమ్మతులు చేసి రంగులు వేశారు. ఈ కబేళాపై వచ్చే సెస్సులపై పాట నిర్వ హించారు. దీన్ని పాటదారులు పోటీపడి పాడుకున్నారు. అయితే అలవాటు ప్రకారం మాంసం విక్రయదారులు కబేళా వద్దకు వెళ్ళకుండా ఇళ్ళ వద్దే జంతువులను వధించి మాంసం తీసుకుని వెళుతున్నారు. ఇంకా కబేళా వద్ద తాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించలేదు. కబేళా భవనం తాళాలు తీయలేదు.

అసాంఘిక కార్యకలాపాలు

కబేళా ప్రాంగణంలో రాత్రిపూట అసాంఘిక కార్య కలాపాలు జరుగుతున్నాయి. ఆకతాయిలు ఇదే ప్రాం గణంలో మద్యం సేవిస్తున్నారు. కొంత ప్రాంగణం బహిర్భూమిగా వినియోగిస్తున్నారు. పురపాలక సంఘ అధికారులు పట్టించుకోవడం లేదు.

కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించా
- షేక్ అచ్చాబా, ప్రతిపక్ష నాయకుడు



మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో కబేళాను వినియోగించాలని పలు పర్యాయాలు ప్రస్తావించాను. కబేళా సెస్సులను ఒక కాంట్రాక్టరు పాడుకున్నాడు. అయితే వినియోగంలోకి రావడం లేదు. దీనివల్ల ఇళ్ళ మధ్య జంతువధ చేస్తున్నారు. అనారోగ్య వాతావరణం ఏర్పడు తోంది. కబేళా ప్రాంగణంలో రాత్రిపూట మద్యం సేవిస్తున్నారు. అధికారులు శాంతి భద్రతలపై చర్యలు తీసు కోవాలి. కబేళాను తెరిపించాలి.



ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా ధర్నా నిర్వహిస్తున్న ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, గంటా సురేష్,నూకల శేషయ్యనాయుడు, తదితరులు

'ముద్రగడ'ను వేదించొద్దు

మచిలీపట్నం-రూరల్ : ముద్రగడ పద్మనాభంను పోలీసుల పహారా నడుమ వేదించ వద్దని ప్రముఖ నాయ్యవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. బుధవారం మచిలీపట్నం కాపు జేఏసీ ఆధ్వర్యంలో పాదయాత్రకు మద్దుతుగా 7వ రోజు విన్నూతంగా ధర్నా నిర్వహించారు. బస్టాండ్ నుంచి ప్రయాణించే ప్రయాణికులకు గులాబీలు అందజేసి కాపులకు మద్దుతు పలకాలని కోరారు. ముద్రగడ గత ప్రభుత్వాల్లో మంత్రి పదవులను సైతం నిర్వహించి, ప్రజల సమస్యలను శాంతియుతంగా పరిష్కరించిన విషయాలను నేడు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ముద్రగడ ప్రభుత్వ నిర్వహించే పథకాలు, తదితర కార్యక్రమాల్లో లోపాలు నిందించలేదని, ఎన్నికల హామీలో ఉంచిన రిజర్వేషన్‌పై స్పష్టత కావాలని మాత్రమే పోరాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు నూకల శేషయ్యనాయుడు, మిరియాల కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంటా సురేష్, న్యాయవాది వడ్డి జితేంద్ర, ఇమాని సురేష్, పంచకర్లసాయి, లంకిశెట్టి బాను, అనుమకొండ రామకృష్ణ, అనుమకొండ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పోటీ పరీక్షలో నెల్లూరు రవీంద్ర భారతి విద్యార్థుల ప్రతిభ

మచిలీపట్నం-రూరల్ : జాతీయ స్థాయిలో ఎన్ఎంవో ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పోటీ పరీక్షలో స్థానిక సుకర్లాబాద్‌లోని నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులు ముగ్గురు బహుమతులు సాధించారు. వివిధ కేటగిరిలో బంగారు పతకం, రజత పతకం, కాంస్య పతకాలను సాధించారు. బుధవారం విజేతలకు ప్రిన్సిపాల్ తులసి మహలక్ష్మీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం శివారెడ్డి, మహేష్, డీన్లు సుబ్బలక్ష్మీ, సుమాకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఇళ్ల స్థలాల పట్టాలు ఆన్‌లైన్‌లో ...

● తహసీల్దార్ నారదముని

మచిలీపట్నం-రూరల్ : మత్స్యకారులకు గతంలో ప్రభుత్వమిచ్చిన ఇళ్ల స్థలాల పట్టాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామని తహసీల్దార్ నారదముని అన్నారు. బుధవారం మండల పరిధిలోని వాడపాలెం, పెదయాదర గ్రామాల్లో జరిగిన మీఇంటికి- మీ భూమి కార్యక్రమంలో పలువురు మత్స్య కారులు తమ గోడు వెళ్ళబోసుకోగా, తహసీల్దార్ మాట్లాడి హామీ ఇచ్చారు. వాడపాలెం, వెంకటదుర్గాంబపురంలో 112 మంది మత్స్యకారులకు గతంలో ప్రభుత్వం కుటుంబానికి హెక్టార్ పొలం, పట్టాలను పంపిణీ చేశారు. ఇన్నేళ్లుగా ఆ భూములను లబ్ధిదారుల పేరుమీద అడంగల్‌లో నమోదు కాకపోవడంతో గ్రామసభలో గ్రామస్థులు తహసీల్దార్ నారదముని దృష్టికి తీసుకొచ్చారు. కొందరు రెవెన్యూ అధికారుల తీరుతో ఇప్పటి వరకు నష్టపోయామని, ఎప్పటికప్పుడు గ్రామ వీఆర్‌వోలు కొత్తవారు రావడం, అర్జీలు పరిష్కరించే సమయానికి ఏదో కారణంగా ఆగిపోతుందని ప్రజలు పేర్కొన్నారు. దీనికి సమాధానంగా తహసీల్దార్ ఆన్‌లైన్ల ద్వారా లబ్ధిదారుల పేర్లను అడంగల్‌లో నమోదు చేయిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేసే రెవెన్యూ సభల ద్వారా తమ సమస్యలు తీరాయని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. సాయంత్రానికి వాడపాలెం, పెదయాదరలో జరిగిన సభలలో వాడపాలెం 69, యాదర 47 మొత్తం 116 అర్జీలను ఆయా గ్రామస్థులు అధికారులకు దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, టీడీపీ నాయకులు కూనపురెడ్డి యానాదిరావు, చిల్లా సీతరామయ్య, కంచర్ల కృష్ణమూర్తి, వీఆర్‌వోలు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ నారదముని, తదితరులు

భగవద్గీతలో పలు సమస్యలకు పరిష్కారాలు

● నితాయి సేవిని మాతాజీ

మచిలీపట్నం- టౌన్ : భగవద్గీత కేవలం ఆధ్యాత్మిక గ్రంథమే కాదని, మానవాళి నిత్యం ఎదుర్కొనే ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలు దొరుకుతాయని విశాఖపట్నం ఇస్కాన్ ప్రతినిధి నితాయి సేవిని మాతాజీ అన్నారు. బందరు వాసుదేవ గోసాల, దేశీయ గోవంశ సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక తితిదే కల్యాణ మండపంలో జరిగిన నితాయి సేవిని సనాతన ధర్మంపై, భగవద్గీతా రహస్యాలపై ప్రవచించారు. దశావతాలలో కృష్ణావతారానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. రాజనీతిజ్ఞత, రుజువర్తన, స్నేహం, సౌశీల్యాలకు కృష్ణావతారం మునులకు మార్గదర్శక మయిందన్నారు. బాల్యం నుంచి పిల్లలకు విలువలతో కూడిన ధార్మిక విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాలను ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. బుధవారం కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.



గీతా ప్రవచనం చేస్తున్న నితాయి సేవిని మాతాజీ

డిగ్రీ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

మచిలీపట్నం-రూరల్ : డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ సిస్టం ప్రవేశ పెట్టాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతిని బుధవారం ఏపీ విద్యార్థి యువజన జాక్ నాయకులు ఎం.సందీప్ కోరారు. డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ సిస్టంలో పరీక్షలు నిర్వహించడం వల్ల కొన్ని ఇబ్బం దులను ఎదుర్కోవల్సివస్తోందన్నారు. 6వ సెమిస్టర్ పరీక్షలు అయిన తరువాత సప్లిమెంటరీ పరీక్షలు ఏర్పాటుచేయాలని సంఘ నాయకులు చిన్నం సురేష్ కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.ల్లో)

బ్రాయిలర్ బర్డ్	73, 80, 90
చికెన్ విత్ స్కిన్	144
చికెన్ స్కిన్‌లెస్	154

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.ల్లో)

ఫారం ధర	69
రిటైల్ ధర	83
చికెన్ విత్ స్కిన్	116
చికెన్ స్కిన్‌లెస్	137

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.2,97,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,600
వెండి (కిలో)	రూ39,600
వెండి (10 గ్రా)	రూ.396

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.08

శోభనాచలుని పవిత్రోత్సవాలు ప్రారంభం

ఆగిరిపల్లి: శోభనాచలవ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయపవిత్రోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారికి విశేషా ర్చన చేశారు. సాయంత్రం విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, మృత్సం గ్రహణలతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు ప్రత్యేక పూజలను కన్నుల పండుగ్గా జరిపించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రైతుకు ఇబ్బందులుండవు

ముదినేపల్లి : రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామంలోని సర్పంచ్ పద్మావతి, కొరగుంటపాలెంలో సర్పంచ్ అచ్యుత రాంబాబు అధ్యక్షతన మీ ఇంటికి మీ భూమి సభలను తహసీల్దార్ ఎం.సూర్యారావు నిర్వహించారు. ఈ సభల్లో పాల్గొన్న మంత్రి కామినేని మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునేందుకు నిత్యం కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మీ ఇంటికి మీ భూమి చేపట్టిందన్నారు. మాజీ మంత్రి ఎర్నేని సీతాదేవి మాట్లాడుతూ రైతులకు సంబంధించి భూముల యాజమాన్యపు హక్కులు పకడ్బందీగా ఉండేందుకు ఈ సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు ,ఎంపీపీ పోసిన కుమారి, జడ్పీటిసి సభ్యురాలు భూపతి నాగకళ్యాణి, ఎంపిటిసి సభ్యురాలు చలసాని లక్ష్మీపార్వతి, అచ్యుత సుబ్బారావు, టిడిపి నాయకులు కొత్తూరి విఠల్, చలసాని జగన్‌మోహన్‌రావు, పరసా విశ్వేశ్వరరావు, దావు నాగరాజు, కైకలూరు ఎఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, కలిదిండి ఎఎంసీ మాజీచైర్మన్ నంబూరి వెంకటరామరాజు, అల్లూరు దేవస్థానం చైర్మన్ రెడ్డి రాధిక, బత్తుల రవి తదితరులు పాల్గొన్నారు. రైతులకు మంత్రి కామినేని పట్టాదారు పాస్‌పుస్తకాలు అందచేశారు.

సింగరాయపాలెం ఆలయానికి రూ.1.25లక్షల విరాళం



విరాళం అందచేస్తున్న దాత వల్లభనేని

ముదినేపల్లి : సింగరాయపాలెం వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులకు విజయవాడకు చెందిన వల్లభనేని సుబ్రహ్మణ్యేశ్వరరావు రూ.1.25 లక్షల విరాళాన్ని బుధవారం వైద్యఆరోగ్య శాఖా మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ చేతులమీదుగా దేవస్థానం చైర్మన్ పరసా విశ్వేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను మంత్రి అభినందించారు. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉందని, అందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని, దాతలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందచేయాలని మంత్రి కోరారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ పోసిన కుమారి, టీడీపీ నాయకులు యెర్నేని కిషోర్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి, బీజేపీ నాయకుడు కోటప్రోలు పూర్ణచంద్రరావు, పొట్లూరి విఠల్, చలసాని జగన్‌మోహన్‌రావు, కొడూరి శేషుబాబు, ధర్మకర్తల మండలి సభ్యులు చేబోయిన సత్యనారాయణ, రెడ్డి నాగరాజు, కాకరాల బాయమ్మ, పసుపులేటి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న మంత్రి కామినేని

కలిదిండి : ఆక్వా రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. పోతుమర్రులో బుధవారం మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఆక్వా సాగును అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించి నూతన పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. పలు రాయితీలు అందిస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలునున్న రమాదేవి, కైకలూరు, కలిదిండి మార్కెట్ యార్డు చైర్మన్లు సామర్ల శివకృష్ణ, తాడినాడ బాబు, జిల్లా టీడీపీ కార్యదర్శి చిట్టూరి రవీంద్ర, నాగబాబు, సర్పంచ్ జన్ను సహదేవుడు, ఆర్డీవో చక్రపాణి, తహసీల్దార్ వెన్నెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విస్సన్నపేట, పుట్రేల విద్యార్థులు

విస్సన్నపేట : రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విస్సన్నపేట, పుట్రేల జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.రమేష్, ఎస్.సుగుణరావు తెలిపారు. విస్సన్నపేట హైస్కూల్‌కు చెందిన బంకా రవితేజ, మొండ్రు సుధీర్, పుట్రేల హైస్కూల్‌కు చెందిన మనోజ్‌లు ఒంగోలులో జరిగిన అండర్ -14 పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, సుగుణరావులను ఉపాధ్యాయులు అభినందించారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వెళ్ళొద్దు మాష్టారూ.. విలపించిన విద్యార్థులు



విలపిస్తున్న విద్యార్థులు

చాట్రాయి : పాఠశాల అభివృద్ధికి, పిల్లల్లో విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రేమను, ప్రజల అభిమానాన్ని పొందుతారనటానికి నిదర్శనమిది. చాట్రాయి మండలం జనార్థనవరం, ఎంపీఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యా యులు జి.ఆంజనేయులు కలిదిండి మండ లం సంతోషపురం ఎలిమెంటరీ పాఠశాలకు బదిలీ కాగా బుధవారం స్కూల్లో తహసీల్దార్ షాకీర్ ఉన్నీసాబేగం, సర్పంచ్ పలగాని దుర్గారావు, గ్రామస్థాయి అధికారులు, తల్లిదండ్రు లు, విద్యార్థులు, గ్రామస్థులు ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మీరువెళ్ళొద్దు మాష్టారూ... అంటూ పిల్లలు విల పిస్తుండటంతో ఆంజనేయులు టీచర్ కూడా కంటనీరుపెట్టి.. బదిలీ అయ్యాను వెళ్ళకతప్పదు.. మీకు మంచి మాష్టారు వస్తారంటూ పిల్లలను బుజ్జగించారు. తల్లిదండ్రులు కూడా మాష్టారు మీరు ఇక్కడే ఉండండి అంటూ ప్రాధేయ పడ్డారు. సహ ఉపాధ్యాయుడు రాజాతో కలిసి ఆంజనేయులు ఈ పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశారు. పాఠశాలలో మొక్కలునాటి సంరక్షించి, అందమైన గార్డెన్‌గా తీర్చిదిద్దటం, సొంత నిధులతో విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ, ప్రజల విరాళంతో కంప్యూటర్ ఏర్పాటు, పాఠశాల భవనాలు రెండింటికి సొంత ఖర్చుతో గణితాలు మొదలైనవి రాయి ంచారు. ప్రజల అభిమానాన్ని, అధికారుల మన్ననలు పొందిన ఆంజనేయులు మాష్టారు బదిలీ అయినందుకు విద్యార్థులు, గ్రామస్థులు ఆవేదన చెందటం ఆయన పనితీరుకు నిదర్శనం.

మండు వేసవిలోనూ రక్షితనీరందిస్తాం

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్

కైకలూరు: మండు వేసవిలో కూడా ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందజేస్తామని వైద్యఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. పలు అభివృద్ధి కార్యాక్రమాలను బుధవారం ఆయన ప్రారంభించారు. కైకలూరు మండలం పెంచికలమర్రు గ్రామంలోని 18 గ్రామాలకు మంచినీటి సరఫరా చేసే సామూహిక రక్షిత మంచినీటి పథకానికి పశ్చిమగోదావరి జిల్లా నుంచి గోదావరి జలాలను తరలించేందుకు రూ.1.45 కోట్లతో నిర్మాణం చేసిన పైప్‌లైన్‌లను కొట్టాడ శివారు రాజులకొట్టాడలో ప్రారంభించారు. ప్రభుత్వం కొల్లేరు ప్రజల సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులను కేటాయిస్తుందని మంత్రి అన్నారు. పెంచికలమర్రులోని 60 ఎకరాల మంచినీటి చెరువులను నింపేందుకు మోటార్లు నిరంతరం పనిచేస్తునే ఉంటాయన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని వెంకయ్యకాల్వ నుంచి రాజుల కొట్టాడ గ్రామంలోకి గోదావరి జలాలను పూర్తి స్థాయిలో తీసుకువచ్చేందుకు మరో రూ. 1.50 కోట్లు నిధులను కేటాయిస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఉప్పుటేరుపై రెండు చోట్ల రెగ్యూలేటర్ నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం యోచన చేస్తుందన్నారు. కొల్లేరులో నీటి నిల్వలను పెంచేందుకు రెగ్యూలేటర్ నిర్మాణ ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళామని, త్వరలోనే కార్యాచరణ రూపొందుతుందన్నారు. సర్కార్ కాల్వపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 20 కోట్లను నిధులను కేటాయించిందని, రహదారులు, భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడుతో మరో పది రోజుల్లో శంకుస్థాపన చేయిస్తామన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి పైప్‌లైన్‌ల నిర్మాణం చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ సర్కార్ కాల్వపై వంతెన నిర్మాణంతో పాటు, గోకర్ణపురం- చింతపాడు గ్రామాల మధ్యన నీరు పారుదల అయ్యేందుకు కల్వర్టుల నిర్మాణం చేపట్టాలన్నారు. సంప్రదాయ వేటకు కొల్లేరు సరస్సులోని డ్రెయిన్‌లలో గుర్రపుడెక్క, కిక్కిర్స అడ్డుగా వస్తుందని, దానిని ప్రక్షాళనకు చర్యలు తీసుకోవాలని కోరారు.

కొల్లేరు గ్రామాల్లో 24 గంటలు వైద్యసేవలు

ప్రభుత్వం పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవల అందించేందుకు ప్రభుత్వం ఆధునిక పరికరాలతో కూడిన నూతన ఆసుపత్రి భవనాల నిర్మాణాలను చేపడుతున్నట్లు వైద్యఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. కైకలూరు మండలం కొల్లేటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని రూ. 1.24 కోట్లతో చేపట్టే పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అనేక ఆసుపత్రుల భవనాలు శిథిలావ్యవస్థకు చేరినా నూతన నిర్మాణాలను చేపట్టలేదు. ప్రస్తుతం ప్రభుత్వం వాటిపై దృషిసారించి రాష్ట్ర వ్యాప్తంగా 118 కొత్త భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు. గతంలో 86 లక్షలు మాత్రమే భవనాలకు నిధులను కేటాయించేవారని, ప్రస్తుతం కేంద్రప్రభుత్వం నుంచి తీసుకువచ్చిన నిధులతో రూ.1.18 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కొల్లేరు ప్రాంతంలో అదనంగా రూ. 6 లక్షల నిధులను మంజూరు చేశామన్నారు. కొల్లేరు గ్రామాల ప్రజలకు మేరుగైన వైద్యసేవలను అందజేసేందుకు కొల్లేటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్యసేవలు అందే విధంగా ఇద్దరు వైద్యులను నియమిస్తానన్నారు. ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) మాట్లాడుతూ కొల్లేరు ప్రజలకు జీవనోపాధి కల్పించేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. జిరాయితీ, సొసైటీ భూములను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్‌గా సామర్ల శివకృష్ణ , పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బలే శివరామకృష్ణ, కొల్లేరు అభివృద్ధి సంఘ ప్రధాన కార్యదర్శి బలే ఏసురాజు, ఎంపీటీసీ సభ్యుడు బలే లక్ష్మణరావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సీతారామరాజు, డీఎంహెచ్‌వో శాస్త్రి పాల్గొన్నారు.



కొల్లేటికోటలో పీహెచ్‌సీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి కామినేని, ఎంపీ మాగంటిబాబు

పట్టిసీమవల్లే డెల్టాకు సకాలంలో సాగునీరు

● మంత్రి కామినేని శ్రీనివాస్

మండవల్లి: కృష్ణాడెల్టాలో సార్వా వరిసాగు చేసేందుకు జూన్ నెలాఖరుకల్లా పుష్కలంగా నీటిని సరఫరా చేసేందుకు పట్టిసీమ ప్రాజెక్టు ఎంతో దోహద పడిందని మంత్రి డాక్టర్ కామినేనిశ్రీనివాస్ అన్నారు. మండవల్లిలో బుధవారం జరిగిన మీఇంటికి - మీ భూమి గ్రామసభలో మంత్రి మాట్లాడుతూ కృష్ణానదిలో నీరు ఇప్పటికీ నారాయణపూర్ దగ్గరే ఉన్నాయన్నారు. పట్టిసీమపై అపోహలు సృష్టిస్తూ కొందరుచేస్తున్న వాదనలో వాస్తవంలేదన్నారు. ఆక్వారంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలోనే కైకలూరు ప్రాంతానికి ఆక్వా వల్ల తలసరిఆదాయం గణనీయంగా పెరిగిందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో చేపల రైతుల అసోసిషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముదునూరి సీతారామరాజు, మండవల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము), మండవల్లి ఎంపీపీ సాకే జెసింత, ఉపాధ్యక్షుడు యార్లగడ్డ సత్యనారాయణ, ఆర్‌డీవో చక్రపాణి, తహసీల్దార్ మధుసుదనరావు, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, శ్రీభ్రమరాంబసమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బండిరంగారావు, జన్మభూమి కమిటీ సభ్యుడు ముళ్ళపూడి సత్తిబాబు, కైకలూరు మార్కెటింగ్ యార్డు చైర్మన్ సామర్ల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండవల్లిలోని శ్రీభ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి దేవస్థానాన్ని మంత్రి కామినేని సందర్శించారు.



మీ ఇంటికి మీ భూమి సభలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్



వారం రోజుల నుంచి ఎండ తీవ్రత పెరిగి, ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో.. బుధవారం దట్టంగా కమ్మిన కారుమబ్బులు రైతులను ఆనందోత్సాహాలతో ముంచెత్తాయి. వీరంకిలాకు పరిసర గ్రామాల్లో కొద్ది సేపు వర్షం కురిసింది. కాల్వలకు వస్తున్న సాగునీటికి వర్షం కూడా కురిస్తే వరికి ఎంతో మేలు చేస్తుందని ఆశగా వరుణదేవుని రాకకై ఎదురు చూస్తున్నారు. **(పమిడిముక్కల)**

ఆర్‌డబ్ల్యూఎస్‌లో అంతర్యుద్ధం

అధికారుల మధ్య తారాస్థాయికి చేరుకున్న విభేదాలు? సీనియర్ అసిస్టెంట్ బీరువాకు తాళం వేసిన డీఈ

నందిగామ: ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో అధికారుల మధ్య విభేదాలు తారా స్థాయికి చేరాయి. కార్యాలయ ముఖ్యఅధికారి డీఈ రామారావు ఏకంగా సీనియర్ అసిస్టెంట్ వద్ద ఉన్న బీరువాకు తాళం వేయడం కలకలం రేపింది.

డీఈ రామారావుకు, మండలాల్లో విధులు నిర్వహించే జేఈలకు మధ్య సంబంధాలు సరిగాలేవనే ఆరోపణలు ఉన్నాయి. వాటిని నిజంచేస్తూ ఈ సంఘటన చోటుచేసుకుంది. చందర్లపాడు జేఈ శైలజ అనారోగ్యంతో ఉంది ఆగస్టు 1, 2 తేదీల్లో సెలవు కావాలంటూ కార్యాలయంలో సెలవుచీటి అందజేసేందుకు వచ్చారు. ఆ సమయంలో డీఈ లేకపోవడంతో సిబ్బందికి అందజేశారు. సీనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాస్ టపా ద్వారా మంగళవారం డీఈ టేబుల్‌పై ఉంచారు. సెలవుచీటి చూసి ఆగ్రహంతో ఊగిపోయిన డీఈ ఆమెకు సెలవు మంజూరు చేసేది లేదని, సెలవుచీటి తనకు ఎందుకు ఇచ్చావంటూ మండిపడ్డారని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తంచేశారు. అంతేగాక కాగితాలను విసిరి కొట్టడమే కాకుండా ఫైళ్లు ఉన్న బీరువాకు తాళం వేశారన్నారు. కార్యాలయంలో మీరు పని చేయనవసరం లేదని వెళ్లిపోయారన్నారు. తనను పని చేయనీయకుండా డీఈ అడ్డుకుంటున్నారంటూ శ్రీనివాస్ ఒక కాగితంపై రాసి బీరువాకు అంటించారు. ఫైళ్లు అందుబాటులో లేక పోవడంతో రెండు రోజులుగా ఖాళీగా కూర్చున్నారు. తానేమి తప్పు చేయకపోయినా డీఈ తన పట్ల వ్యవహరించిన తీరు బాధ కలిగిస్తోందని శ్రీనివాస్ వాపోయారు. డీఈ నిత్యం వేధింపులకు గురిచేయడమే కాకుండా జీతాలు కూడా రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రెండు నెలలుగా జీతాలు రాలేదని వాపోయాడు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయంచేయాలని శ్రీనివాస్ కోరారు.



డీఈ బలవంతంగా తాళం వేశారంటూ బీరువాపై లేఖ

ఏదడిగానా తెలయదంటున్నారు..: డీఈ రామారావు

కార్యాలయంలో పనులకు సంబంధించి అదైనా సమాచారం కావాలంటే గతంలో విధులు నిర్వహించినవారు తనకు ఎటువంటి చార్జి అప్పగించలేదనే సమాధానం చెబుతున్నారు. అటువంటప్పుడు రికార్డులతో పనేంటని బీరువాకు తాళ వేశా..

ఘటనపై చర్యలు తీసుకుంటాం.. : ఈఈ

ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో జరిగిన ఘటన ఇప్పుడే నా దృష్టికి వచ్చింది. స్వయంగా కార్యాలయానికి వెళ్లి ఘటనపై ఆరా తీస్తా. అధికారులతో మాట్లాడి అన్ని సమస్యలూ పరిష్కరిస్తా.



పురుషోత్తమ కవి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్ , ఎస్పీ త్రిపాఠి



శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ, బుద్ధప్రసాద్

శ్రీకాకుళేశ్వరుని వైభవాన్ని చాటిన కాసుల

● ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

శ్రీకాకుళం (ఘంటసాల) : శ్రీకాకుళేశ్వరస్వామి వైభవాన్ని చాటిన మహోన్నతుడు కాసుల పురుషోత్తమ కవి అని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కాసుల పురుషోత్తమ కవి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని అంగన్‌వాడీ పిల్లలకు దుస్తులు, విద్యార్థులకు నోటుపుస్తకాలు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం దేవాలయ ప్రాంగణంలో బుధవారం జరిగింది. బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ, శ్రీకృష్ణదేవరాయలు 15వ శతాబ్దంలో శ్రీకాకుళేశ్వరస్వామిని దర్శించుకుని ఆయన అనుగ్రహానుసారం అముక్తమాల్యద గ్రంథాన్ని రచించారన్నారు. అనంతరం కాలంలో దేవాలయం జీర్ణోద్ధరణకు చేరుకోగా, కాసుల పురుషోత్తమ కవి ఆంధ్రనాయక శతకం రచించి పూర్వవైభవం తెచ్చారన్నారు. తెలుగు శతక సాహిత్యంలో కాసుల పురు షోత్తమ కవిది ప్రత్యేక శైలి అన్నారు. కాసుల పురుషోత్తమ కవి పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసిన చైర్మన్ కాసుల కృష్ణంరాజును ఆయన అభినందించారు. జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మాట్లాడుతూ మహావిష్ణువు చారిత్రక శ్రీకాకుళంలో కొలువై ఉండటం ఈ ప్రాంతవాసుల అదృష్టమన్నారు. అనంతరం విద్యార్థులకు నోటుపుస్తకాలు, దుస్తులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మిమిక్రీ, మ్యాజిక్ షోవిద్యార్థులను అలరించాయి. తొలుత దేవాలయ ప్రాగంణంలో ఉన్న కాసుల పురుషోత్తమ కవి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ అర్చకుల ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి, ఏపీ భట్టరాజు సంఘం అధ్యక్షుడు కూరపాటి కోటమరాజు, ఏఎంసీ చైర్మన్ చౌదరిబాబు, జడ్పీటీసీ సభ్యుడు తుమ్మల వరలక్ష్మి, ఉపసభాపతి సతీమణి మండలి విజయలక్ష్మి, ఏసీ ఎం.శారదాకుమారి, సర్పంచ్ తిరుమలశెట్టి భవాని, ఎంపీటీసీ సభ్యుడు ఆత్కూరి సీతారామరాజు, కాసుల పురుషోత్తమ కవి ఫౌండేషన్ చైర్మన్ కాసుల కృష్ణంరాజు, డీఎస్పీ ఎస్.ఖాదర్‌బాషా, ఎంపీడీవో వి.టి.రామ్‌కుమార్, ఈవోపీఆర్‌డీ దాసి సీతారామారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళేశ్వరస్వామి సేవలో ఎస్పీ

శ్రీకాకుళేశ్వరస్వామిని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎస్పీని ఘనంగా సత్కరించారు. అనంతరం కృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఎస్పీ ఖాదర్ బాషా, ఎస్సైలు సత్యనారాయణ, దాడి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



అంగనవాడీ చిన్నారులకు దుస్తులు అందిస్తున్న మండలి బుద్ధప్రసాద్, ఎస్పీ త్రిపాఠి

● చమురు తెట్టు కాదు...!





సముద్రుడు మత్స్య సంపదను తప్ప ఇతర ఏ వ్యర్థాలను తనలో ఉంచుకోడనేది మత్స్యకారుల నానుడి. పెదగొల్లపాలెం బీచ్ వద్ద సముద్రపు నీరు బుధవారం ఎరుపురంగుతో చమురు తెట్టులా మారింది. నదులు, కాలువల ద్వార సముద్రానికి చేరిన కలుషిత వరదనీరు (బురద) తెట్టగట్టి పైకి తేలింది. దీంతో సముద్రం రంగుమారింది. అదే ఈ దృశ్యం.

-కృత్తివెన్ను

తిరుపతమ్మ హుండీ ఆదాయం రూ.75 లక్షలు



పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ దేవస్థానంలోని హుండీల కానుకలను బుధవారం లెక్కించారు. 75లక్షల16వేల654 రూపాయల నగదు, 56 గ్రాముల బంగారం, 1215 గ్రాముల వెండి ఆదాయంగా వచ్చినట్లు ఈవో ఎం.రఘు నాథ్, చైర్మన్ కర్ల వెంకటనారాయణ తెలిపారు. నందిగామ గ్రూప్ టెంపుల్ కార్యనిర్వహణాధికారి కొల్లా వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో హుండీల లెక్కింపు జరిగింది. ఆలయ సిబ్బందితోపాటు శ్రీ చైతన్య టెక్నో స్కూల్, విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దినేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న కాలేజీ యాజమాన్యం

పట్టుదలతో చదవాలి

● సివిల్స్ ఆరో ర్యాంకర్ దినేష్‌కుమార్

తిరువూరు : దీక్ష, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏమీ ఉండదని సివిల్స్ ఆలిండియా ఆరో ర్యాంకర్ కె.దినేష్‌కుమార్ అన్నారు. శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్స్ విజేత దినేష్‌కుమార్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. సివిల్స్‌లో ఉత్తమ ఫలితం సాధించేదుకు తాను అనుసరించిన విధా నాన్ని విద్యార్థులకు వివరించాడు. అకుంఠిత దీక్ష, సానుకూల వైఖరి, లక్ష్యాన్ని శ్వాసగా ప్రతి విద్యార్థి చదువులో ముందుకు సాగితే అద్భుత ఫలితం ఉంటుందన్నారు. మహత్మాగాంధీ, భగత్‌సింగ్, ఏపీజే అబ్దుల్‌కలాం, అబ్రహాం లింకన్ వంటి మహోన్నతులు అనేక కష్టాలు, అపజయాల నుంచి పాఠాలు నేర్చుకొని అవరోధాలను అధిగమించి విజయాలను సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు సాధన చెయ్యాలని సూచించారు. కళశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, కరస్పాండెంట్ పి.నాగేశ్వరరావు, డైరెక్టర్ నాళ్ళా మురళి దినేష్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.

పింగళికి భారతరత్న ఇవ్వాలి

● అమరావతిలో కాంస్య విగ్రహం పెట్టాలి

భట్లపెనుమరు (కూచిపూడి) : జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న పురస్కారమిచ్చి కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని తెలుగు బ్రాహ్మణ సమాఖ్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దిట్టకవి వెంకట శ్రీనివాసాచార్యులు డిమాండ్ చేశారు. మొవ్వ మండలం భట్లపెనుమర్రులో పింగళి వెంకయ్య జయంతి కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ కొడాలి దయాకర్ పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా, మాజీ సర్పంచ్ గొట్టిపాటి వెంకట్రావ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ అమరావతిలో పింగళి వెంకయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పామర్రు నియోజకవర్గ బ్రాహ్మణ సంఘ సమన్వయకర్త శ్రీరామాంజనేయులు, గ్రామపెద్దలు త్రిపురనేని సుబ్బారావు, ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ రామానుజాచార్యులు, పశుసంవర్ధకశాఖ డాక్టర్ నందకిషోర్, పింగళి అభిమాని కందిశెట్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. కూచిపూడి సిద్ధేంద్ర ఓరియంటల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కె.ఎస్.జగదీశ్వరరావు అధ్యక్షతన విద్యార్థులు పింగళి వెంకయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పింగళికి ఘననివాళులర్పించారు.



భట్లపెనుమర్రులో పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సర్పంచ్ కొడాలి దయాకర్



కూచిపూడి శ్రీ సిద్దేంద్ర జడ్పీ పాఠశాలలో పింగళి వెంకయ్య జయంతిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆంధ్రజ్యోతి
4
మచిలీపట్నం
కృష్ణా ● గురువారం 3 ఆగస్టు 2017
మచిలీపట్నం। మచిలీపట్నం రూరల్

సినిమాలు

నటరాజ్	: వైశాఖం
రేవతి	: దువ్వాడ జగన్నాథం
మినీ రేవతి	: అంధగాడు
వినాయక్	: మాయామాల్
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నిన్నుకోరి
రామ్‌శాంతి	: బాహుబలి -2
బృందావన్	: పటేల్‌సర్
రామరాజు	: వాసుకి

నిరుపయోగంగా కబేళా

● ఇళ్ళ మధ్యే జంతు వధ ● అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైన ప్రాంగణం


శిథిలమైన కబేళా షెడ్డు

మచిలీపట్నం-టౌన్ : పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే కబేళా గత ఏడేళ్ళుగా మూతపడి ఉంది. దీంతో మాంస విక్రయదారులు ఇళ్ళ మధ్యనే జంతువులను వధిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో దీనివల్ల అనారోగ్య వాతావరణం ఏర్పడుతోంది. జంతువుల మాంసం సేకరించగా మిగిలిన బొమికలు, ఇతర వ్యర్థాలను డ్రెయిన్‌లో వేస్తున్నారు. ఇనకుదురుపేటలో పురపాలక సంఘానికి చెందిన కబేళా ఉంది. ఈ కబేళా చాలాకాలంగా మాంసం విక్రయదారులు వినియోగించుకున్నారు. జంతు వులను కబేళా వద్ద వధించి మాంసాన్ని మార్కెట్‌లోకి తీసుకుని వెళుతున్నారు. అయితే ఈప్రాంతంలో జంతు వులు వధించిన వ్యర్థాలను రోడ్లపక్కనే వేయడంతో వాటిని తినేందుకు కుక్కలు రావడం మొదలుపెట్టాయి. దీంతో ఆప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులకు గురై కోర్టును ఆశ్రయించారు. కబేళా వద్ద కనీస సౌకర్యాలు సమకూర్చి ప్రారంభించాలని పురపాలక సంఘ అధికారులను కోర్టు వారు ఆదేశించారు. కబేళాలోని రెండు షెడ్లు శిథిలమయ్యాయి. ఒక షెడ్డును మరమ్మతులు చేసి రంగులు వేశారు. ఈ కబేళాపై వచ్చే సెస్సులపై పాట నిర్వ హించారు. దీన్ని పాటదారులు పోటీపడి పాడుకున్నారు. అయితే అలవాటు ప్రకారం మాంసం విక్రయదారులు కబేళా వద్దకు వెళ్ళకుండా ఇళ్ళ వద్దే జంతువులను వధించి మాంసం తీసుకుని వెళుతున్నారు. ఇంకా కబేళా వద్ద తాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించలేదు. కబేళా భవనం తాళాలు తీయలేదు.

అసాంఘిక కార్యకలాపాలు

కబేళా ప్రాంగణంలో రాత్రిపూట అసాంఘిక కార్య కలాపాలు జరుగుతున్నాయి. ఆకతాయిలు ఇదే ప్రాం గణంలో మద్యం సేవిస్తున్నారు. కొంత ప్రాంగణం బహిర్భూమిగా వినియోగిస్తున్నారు. పురపాలక సంఘ అధికారులు పట్టించుకోవడం లేదు.


ప్రాంగణంలో మద్యం సీసాలు

కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించా

- షేక్ అచ్చాబా, ప్రతిపక్ష నాయకుడు



మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో కబేళాను వినియోగించాలని పలు పర్యాయాలు ప్రస్తావించాను. కబేళా సెస్సులను ఒక కాంట్రాక్టరు పాడుకున్నాడు. అయితే వినియోగంలోకి రావడం లేదు. దీనివల్ల ఇళ్ళ మధ్య జంతువధ చేస్తున్నారు. అనారోగ్య వాతావరణం ఏర్పడు తోంది. కబేళా ప్రాంగణంలో రాత్రిపూట మద్యం సేవిస్తున్నారు. అధికారులు శాంతి భద్రతలపై చర్యలు తీసు కోవాలి. కబేళాను తెరిపించాలి.

మత్స్యకారుల ఇళ్ల స్థలాల పట్టాలు ఆన్‌లైన్‌లో ...

● తహసీల్దార్ నారదముని

మచిలీపట్నం-రూరల్ : మత్స్యకారులకు గతంలో ప్రభుత్వమిచ్చిన ఇళ్ల స్థలాల పట్టాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామని తహసీల్దార్ నారదముని అన్నారు. బుధవారం మండల పరిధిలోని వాడపాలెం, పెదయాదర గ్రామాల్లో జరిగిన మీఇంటికి- మీ భూమి కార్యక్రమంలో పలువురు మత్స్య కారులు తమ గోడు వెళ్ళబోసుకోగా, తహసీల్దార్ మాట్లాడి హామీ ఇచ్చారు. వాడపాలెం, వెంకటదుర్గాంబపురంలో 112 మంది మత్స్యకారులకు గతంలో ప్రభుత్వం కుటుంబానికి హెక్టార్ పొలం, పట్టాలను పంపిణీ చేశారు. ఇన్నేళ్లుగా ఆ భూములను లబ్ధిదారుల పేరుమీద అడంగల్‌లో నమోదు కాకపోవడంతో గ్రామసభలో గ్రామస్థులు తహసీల్దార్ నారదముని దృష్టికి తీసుకొచ్చారు. కొందరు రెవెన్యూ అధికారుల తీరుతో ఇప్పటి వరకు నష్టపోయామని, ఎప్పటికప్పుడు గ్రామ వీఆర్‌వోలు కొత్తవారు రావడం, అర్జీలు పరిష్కరించే సమయానికి ఏదో కారణంగా ఆగిపోతుందని ప్రజలు పేర్కొన్నారు. దీనికి సమాధానంగా తహసీల్దార్ ఆన్‌లైన్ల ద్వారా లబ్ధిదారుల పేర్లను అడంగల్‌లో నమోదు చేయిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేసే రెవెన్యూ సభల ద్వారా తమ సమస్యలు తీరాయని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. సాయంత్రానికి వాడపాలెం, పెదయాదరలో జరిగిన సభలలో వాడపాలెం 69, యాదర 47 మొత్తం 116 అర్జీలను ఆయా గ్రామస్థులు అధికారులకు దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, టీడీపీ నాయకులు కూనపురెడ్డి యానాదిరావు, చిల్లా సీతరామయ్య, కంచర్ల కృష్ణమూర్తి, వీఆర్‌వోలు, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ నారదముని, తదితరులు


ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా ధర్నా నిర్వహిస్తున్న ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, గంటా సురేష్,నూకల శేషయ్యనాయుడు, తదితరులు

'ముద్రగడ'ను వేదించొద్దు

మచిలీపట్నం-రూరల్ : ముద్రగడ పద్మనాభంను పోలీసుల పహారా నడుమ వేదించ వద్దని ప్రముఖ నాయ్యవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. బుధవారం మచిలీపట్నం కాపు జేఏసీ ఆధ్వర్యంలో పాదయాత్రకు మద్దుతుగా 7వ రోజు విన్నూతంగా ధర్నా నిర్వహించారు. బస్టాండ్ నుంచి ప్రయాణించే ప్రయాణికులకు గులాబీలు అందజేసి కాపులకు మద్దుతు పలకాలని కోరారు. ముద్రగడ గత ప్రభుత్వాల్లో మంత్రి పదవులను సైతం నిర్వహించి, ప్రజల సమస్యలను శాంతియుతంగా పరిష్కరించిన విషయాలను నేడు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ముద్రగడ ప్రభుత్వ నిర్వహించే పథకాలు, తదితర కార్యక్రమాల్లో లోపాలు నిందించలేదని, ఎన్నికల హామీలో ఉంచిన రిజర్వేషన్‌పై స్పష్టత కావాలని మాత్రమే పోరాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు నూకల శేషయ్యనాయుడు, మిరియాల కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంటా సురేష్, న్యాయవాది వడ్డి జితేంద్ర, ఇమాని సురేష్, పంచకర్లసాయి, లంకిశెట్టి బాను, అనుమకొండ రామకృష్ణ, అనుమకొండ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పోటీ పరీక్షలో నెల్లూరు రవీంద్ర భారతి విద్యార్థుల ప్రతిభ

మచిలీపట్నం-రూరల్ : జాతీయ స్థాయిలో ఎన్ఎంవో ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పోటీ పరీక్షలో స్థానిక సుకర్లాబాద్‌లోని నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులు ముగ్గురు బహుమతులు సాధించారు. వివిధ కేటగిరిలో బంగారు పతకం, రజత పతకం, కాంస్య పతకాలను సాధించారు. బుధవారం విజేతలకు ప్రిన్సిపాల్ తులసి మహాలక్ష్మి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం శివారెడ్డి, మహేష్, డీన్లు సుబ్బలక్ష్మి, సుమాకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతలో పలు సమస్యలకు పరిష్కారాలు

● నితాయి సేవిని మాతాజీ


గీతా ప్రవచనం చేస్తున్న నితాయి సేవిని మాతాజీ

మచిలీపట్నం- టౌన్ : భగవద్గీత కేవలం ఆధ్యాత్మిక గ్రంథమే కాదని, మానవాళి నిత్యం ఎదుర్కొనే ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలు దొరుకుతాయని విశాఖపట్నం ఇస్కాన్ ప్రతినిధి నితాయి సేవిని మాతాజీ అన్నారు. బందరు వాసుదేవ గోసాల, దేశీయ గోవంశ సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక తితిదే కల్యాణ మండపంలో జరిగిన నితాయి సేవిని సనాతన ధర్మంపై, భగవద్గీతా రహస్యాలపై ప్రవచించారు. దశావతాలలో కృష్ణావతారానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. రాజనీతిజ్ఞత, రుజువర్తన, స్నేహం, సౌశీల్యాలకు కృష్ణావతారం మునులకు మార్గదర్శక మయిందన్నారు. బాల్యం నుంచి పిల్లలకు విలువలతో కూడిన ధార్మిక విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాలను ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. బుధవారం కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

డిగ్రీ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

మచిలీపట్నం-రూరల్ : డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ సిస్టం ప్రవేశ పెట్టాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతిని బుధవారం ఏపీ విద్యార్థి యువజన జాక్ నాయకులు ఎం.సందీప్ కోరారు. డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ సిస్టంలో పరీక్షలు నిర్వహించడం వల్ల కొన్ని ఇబ్బం దులను ఎదుర్కోవల్సివస్తోందన్నారు. 6వ సెమిస్టర్ పరీక్షలు అయిన తరువాత సప్లిమెంటరీ పరీక్షలు ఏర్పాటుచేయాలని సంఘ నాయకులు చిన్నం సురేష్ కోరారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మచిలీపట్నం- టౌన్ : పట్టణంలో గురువారం పలు ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఎలక్ట్రికల్ డీఈ శ్రీనివాసబాబు తెలిపారు. బచ్చుపేట, పరాశుపేట, ఇంగ్లీషుపాలెం, పరాశుపేట, రామానాయుడుపేట, భాస్కరపురం, జగన్నాధపురం, చిలకలపూడి, రాబర్టుసన్‌పేటల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

మునిసిపల్ ఆఫీసు వద్ద టీచర్ల ధర్నా నేడు

మచిలీపట్నం- టౌన్ : మునిసిపల్ పాఠశాలలో పాత పద్ధతిలోనే పదోన్నతులు కల్పించాలంటూ గురువారం సాయంత్రం స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్టు యూటీఎఫ్ నాయకులు కె.వెంకటేశ్వరరావు తెలిపారు.



పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి రవీంద్ర



పింగళి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ అర్జునుడు, లంకిశెట్టి బాలాజీ తదితరులు

'పింగళి'ని స్ఫూర్తిగా తీసుకోవాలి

మంత్రి రవీంద్ర

మచిలీపట్నం-టౌన్ : జాతీయ పతాక నిర్మాత పింగళివెంకయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకుని మంత్రి బుధవారం స్థానిక చిలకలపూడి పోలీస్‌స్టేషన్ పక్కన గల పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్రోద్యమ పోరాటంలో గాంధీ పిలుపు మేరకు పింగళి జాతీయ జెండాను రూపొందించగా గాంధీ ఆమోదించారన్నారు. స్వాతంత్రోద్యమంలో పోరాట పటిమ చూపిన మహామనిషి అని కొని యాడారు. ఆయన మన జిల్లా వారు కావడం గర్వకారణమన్నారు. పింగళి వెంకయ్యకు భారతరత్న ఇచ్చే విషయంలో ప్రభుత్వపరంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసి పల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, నాయకులు కొనకళ్ళ జగన్నాధరావు, కౌన్సిలర్లు కొట్టె వెంకట్రావు, శేషు, నాయకులు అమీర్, శేఖర్, రమేష్, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

చిలకలపూడి పోలీసుస్టేషన్ వద్ద ...

జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్యకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు కోరారు. పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా స్థానిక చిలకలపూడి పోలీసుస్టేషన్ వద్ద ఉన్న పింగళి వెంకయ్య విగ్రహానికి ఎమ్మెల్సీ అర్జునుడు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ, రిటైర్డు ఎఎస్పీ శాయన సుశీలరావు, ఆర్డీవో సాయిబాబు, చిలకలపూడి ఎస్సై నరేష్, భానుచందర్, వేము కోటేశ్వరరావు, అనుమకొండ అనంత్ తదితరులు పాల్గొన్నారు. జనజాగృతి సంస్థ కన్వీనర్ సికినం కాళిదాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పింగళి కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు.

● **మచిలీపట్నం-రూరల్ :** జాతీయ పతాక రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య త్యాగనిరతి కోసం నేడు ప్రభుత్వాలు భారతరత్న ఇవ్వాలని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జిల్లా అధ్యక్షుడు మోపర్తి సుబ్రమణ్య అన్నారు. బుధవారం రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో ఈడేపల్లిలోని అనీబిసెంట్ శిశు విద్యామందిరం పాఠశాలలో పింగళి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ జాతీయ పతాకం రూపొందించి తెలుగు వారందరికీ గర్వకారణమయ్యారు. నేటి యువత దేశం కోసం పింగళి ఆశయాలను ఆచరించాలన్నారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణ సంఘటన నాయకులు పి.వి.ఫణి కుమార్, వాడపల్లి బాలాజీ సువర్ణకుమార్, ప్రధానోపాధ్యాయులు రమణరావు, ఉపాధ్యాయులు, పాఠశాల కార్యదర్శి ఎ.ఆర్.ఎ.మూర్తి, విద్యార్దులు పాల్గొన్నారు.

ప్రీ స్కూల్స్ మెరుగుపర్చాలి

మచిలీపట్నం-రూరల్ : అంగన్‌వాడీ కేంద్రాలను పట్టణంలో కుదించాలని ప్రభుత్వం చూస్తోందని, అలా కాకుండా ప్రీస్కూల్స్ మెరుగుపర్చాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు బి.సుబ్రమణ్యం అన్నారు. బుధవారం మచిలీపట్నం మునిసిపాలిటీ కమిషనర్‌కు అంగన్‌వాడీ సెంటర్ల కుదించే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలు దూరమవటం వల్ల అన్న అమృత హస్తం, పథక నిర్వహణ కొరకు గర్భిణులు కేంద్రాలకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళలు, చిన్నారులు అంగన్‌వాడీల్లో అందించే పౌష్టికాహారం అందక రక్తహీనతను ఎదుర్కొంటున్నారన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ సర్వేలకు వినియోగించుకోవడం వల్ల ప్రభుత్వ లక్ష్యాలకు దూరమవుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో నరసింహారావు, రామదేవి, సుజాత, రామలక్ష్మి, సుశీల, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సంక్షేమ కమిటీదే నిర్ణయం

● వేధింపుల కేసులో అరెస్టు చేయాలా? వద్దా అనేది ...

● జిల్లా జడ్జి లక్ష్మణరావు

మచిలీపట్నం-లీగల్ : వేధింపుల కేసుల్లో న్యాయస్థానం నియమించిన కుటుంబ సంక్షేమ కమిటీ నివేదిక ప్రకారమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలా? వద్దా? అనేది మేజిస్ట్రేట్, పోలీస్‌స్టేషన్‌లకు రిపోర్టు ఇస్తుందని జిల్లా జడ్జి యడవల్లి లక్ష్మణరావు అన్నారు. బుధవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో గృహ హింసకు పాల్పడే భర్తను వారి కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసే ముందు స్థానిక సంక్షేమ కమిటీకి తెలియజేయాలని పేర్కొంది. ఈ కమిటీలో పారాలీగల్ వాలంటీర్లను, సోషల్ వర్కర్లు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి భార్యలు ఉంటారన్నారు. అలాగే ఈ కమిటీకి అందిన ఫిర్యాదును నెల రోజులలోపు పరిష్కరించడం లేదా నివేదికను మేజిస్ట్రేట్, పోలీసులకు ఇవ్వవలసి ఉంటుంది. ఆ నివేదికలో పేర్కొన్న విధంగానే బాధితులను అరెస్టు చేయవచ్చా, లేదా అనే నిర్ణయాన్ని తెలియజేస్తుంది. కుటుంబ సంక్షేమ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా సమస్య పరిష్కారమైతే జిల్లా ప్రధాన న్యాయమూర్తి, లేదా జిల్లా జడ్జి నియమించిన సీనియర్ న్యాయమూర్తి సదరు కేసును మూసివేయాలని ఆదేశాలు జారీ చేసే అధికారం ఉందన్నారు. సదరు కమిటీని ప్రతి ఏడాది జిల్లా జడ్జి పర్యవేక్షిస్తారు.

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 2 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 2 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 2 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 2 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి



డివైడర్లపై పురపాలక సంఘం ఏర్పాటుచేసిన సూక్తుల బోర్డులు

ఆకట్టుకుంటున్న సూక్తులు

పట్టణంలో డివైడర్‌లపై దట్టంగా మొక్కలు పెరిగాయి. చక్కటి హరిత వనంగా కనబడుతున్నాయి. డివైడర్లపై మొక్కలకు సంరక్షణగా ఏర్పాటుచేసిన గ్రిల్స్‌పై పురపాలక సంఘ అధికారులు ఉంచిన సూక్తులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. నీరే ప్రాణాధారమని, నీటి గుంతలు తవ్వాలని, వన రక్షణ - మన రక్షణ, చెట్లు పెంచండి- పర్యావరణాన్ని రక్షించండి, వన క్షేమం- మన క్షేమం తదితర సూక్తులు రాసిన బోర్డులు ప్రదర్శించారు.

- మచిలీపట్నం-టౌన్

కొబ్బరి మొక్కల పెంపకంతో కూలీలకు ఉపాధి

అవనిగడ్డ: ఉపాధి కూలీలు కొబ్బరిమొక్కలను పెంచి ఉపాధిని పెంపొందించుకోవాలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్థానిక ఎస్సీ కాలనీ వద్ద బుధవారం కొబ్బరిమొక్కల పెంపకం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ 100 కొబ్బరి మొక్కల నిర్వహణకు ఏడాది రూ.17,040 ప్రభుత్వం చెల్లిస్తుందని, వీటి ద్వారా కూలీలు తమ ఉపాధిని పెంపొందించుకోవచ్చన్నారు. నాటిన ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అందుబాటులో 25 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు


వ్యవసాయశాఖ ఉపసంచాలకులు మోహనరావు


అవనిగడ్డ: రైతాంగానికి ఎరువుల కొరత రానివ్వమని, ఇప్పటికే జిల్లాలో వ్యవసాయ శాఖ గోదాముల్లో 25 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల ప్రత్యేకాధికారి, వ్యవసాయశాఖ ఉప సంచాలకులు టి.మోహనరావు చెప్పారు. బుధవారం స్థానిక మండల కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ అవసరమైతే మరో 25 వేల మెట్రిక్ టన్నులు ఎరువులు దిగుమతి చేసుకుంటామన్నారు. పట్టిసీమ నీటితో పాటు కురిసిన వర్షాలతో ఈ ఖరీఫ్ సీజన్‌లో ముదినేపల్లి మండలంలో 7244 హెక్టార్లలో అత్యధికంగా వరినాట్లు పడగా, జిల్లాలో మొత్తం 1.12 లక్షల హెక్టార్లలో రైతాంగం వరినాట్లు వేసినట్లు చెప్పారు. జిల్లాలో 3.44 లక్షల హెక్టార్లు వివిధ పంటల సాగుకు అనుకూలంగా ఉండగా, 1.77 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేస్తున్నట్లు చెప్పారు. 1.70 లక్షల హెక్టార్లలోని పంటలను ఈ-క్రాప్ చేసినట్లు వెల్లడించారు.

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km

2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \approx 54\%$

4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method

Mobile + 25%   Laptop – 15%

+5%

[5–(–15)] = 20%   [25 –5)] = 20%

Required ratio = 1 : 1

C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
$= 20 : 12 : 9$
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35} =$ ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000-(83-53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a-14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \quad \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \quad \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a-12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
$\Rightarrow (5b-6)(5b-12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+b) = 0$
$\Rightarrow (9a+27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 \quad = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 1\,2 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

తల్లి పాలే బిడ్డకు అమృతం

గూడూరు: చిన్నారులకు తల్లి పాలే శ్రేష్ఠమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రహనాబేగం, నూరున్నీసా పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గర్భిణీ, బాలింతలకు తల్లి పాల ఆవశ్యకతను తెలియజేశారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదికే మీ ఇంటికి-మీ భూమి

పెడన రూరల్: ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేదికే మీ ఇంటికి -మీ భూమి అని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు పేర్కొన్నారు. ఆర్డీవో సాయిబాబుతో కలసి ఆయన బుధవారం నందమూరు, బల్లిపర్రు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తుల పరిరక్షణ కీలకమైన అంశమని, భవిష్యత్ తరాలకు ఎటువంటి సమస్యలు రాకుండా రైతులు చట్టపరంగా హక్కులు పొందాలన్నారు. సమస్యలు ఉన్న రైతులు తమ భూములను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ, సర్పంచ్ పరసా రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు పరసా నరసింహారావు, హౌసింగ్ డీఈ శ్రీనివాసరావు, ఆర్ఐ అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో భూ సంబంధ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్లవోలు, పోలవరం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి రోజా, ఇన్‌చార్జి ఎమ్డీవో ఫణికుమారి, సర్పంచ్ పర్ణం అరుణశ్రీ, ఆర్ఐ సత్యనారాయణ, దేవాదాయశాఖ అధికారులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో బర్రిపాడు పంచాయతీలో బుధవారం మచిలీపట్నం ఆర్డీవో సాయిబాబు గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేఖరరావు, ఆర్ఐ వనజాక్షి, సర్వేయర్ దాసు, వీఆర్వో కోటేశ్వరరావు, సర్పంచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

కృత్తివెన్నులో మండలంలోని నిడమర్రు పంచాయితీలో మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ త్రినాథ్, సర్పంచ్ బస్వాని బంగార్రాజు, వైస్ ఎంపీపీ తమ్ము మురళీకృష్ణ పాల్గొన్నారు.


మల్లవోలు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు



నిడమర్రులో మీ ఇంటికి-మీ భూమి సభ


బర్రిపాడు గ్రామసభలో పాల్గొన్న ఆర్డీవో సాయిబాబు

వైసీపీ కౌన్సిలర్లకు వత్తసు పలుకుతారా..!

● మునిసిపల్ అధికారులపై వైస్ చైర్మన్ ఖయూం ఆగ్రహం


అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైస్‌చైర్మన్ ఖయూం

పెడన: వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయూం మునిసిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిసిపాలిటీలో కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్న ఖయూం కుమారుడు నజీం 6వ వార్డులో రోడ్డు వేయకుండానే వేసినట్లుగా బిల్లు చేయించుకుని రూ.38 వేలు స్వాహా చేశారని మంగళవారం వైసీపీ కౌన్సిలర్లు ఆరోపించారు. నిధులు స్వాహా చేసిన కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని వారు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వైసీపీ కౌన్సిలర్లతో ఆ ప్రదేశానికి వెళ్లిన అధికారులపై బుధవారం ఖయూం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కౌన్సిలర్ల అసత్య ఆరోపణలకు వత్తాసు పలుకుతారా అంటూ వారిపై మండిపడ్డారు. సంబంధిత ఏఈ లేకుండా రోడ్డు వేయలేదని మీరు ఎలా ధ్రువీకరిస్తారంటూ వైస్ చైర్మన్ నిప్పులు చెరిగారు. చేసిన పనికి తప్ప చేయని పనికి తన కుమారుడు ఒక్క పైసా కూడా తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ కౌన్సిలర్లు విజిలెన్స్, ఇతర శాఖల అధికారులతో విచారణ చేయించి ఆరోపణలను రుజువు చేయాలని సవాల్ విసిరారు. చైర్మన్ ఆదేశాల మేరకే రోడ్డు వేయలేదని చెపుతున్న ప్రదేశానికి వెళ్లామని, అక్కడకు వెళ్లే వరకు విషయమేంటో తమ కు తెలియదని అధికారులు స్పష్టం చేశారు. చైర్మన్ ఆదేశిస్తే వెళ్లాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఆరోపణలతో తమకు సంబంధం లేదన్నారు.

సన్నిధానంలో అధికారుల విచారణ

బంటుమిల్లి: బంటుమిల్లి శివారు ఆధ్యాత్మిక కేంద్రమైన సన్నిధానంలోని సభ్యులు మీ కోసంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. సన్నిధానంలో ఉంటున్న వ్యవసాయశాఖ ఏడీఏ శాఖ నాగమణి దాదాపు 30 కుక్కలను పెంచుతున్నారు. ఈ కుక్కలకు వ్యాధి సోకడంతో వెంట్రుకలు ఊడిపో వడం వల్ల సన్నిదానంకు వచ్చే భక్తులకు ఇబ్బందికరంగా ఉందని మీ కోసంలో ఫిర్యాదు చేశారు. పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ భూములు కుక్కల వల్ల పాడవుతున్నాయని పేర్కొన్నారు. సన్నిధానానికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ జేడీ నరసింహరావు విచారణ జరిపి కుక్కలను వేరే ప్రాంతాలకు తరలించాలని, వెటర్నరీ డాక్టర్లతో వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. అవసరం మేరకు మాత్రమే కుక్కలను పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లీలాకృష్ణ, ఫణికుమార్, బుజ్జి, మురళి, సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


విచారణ జరుపుతున్న జేడీ నరసింహారావు

కొమ్మారెడ్డి దంపతులకు సన్మానం

బంటుమిల్లి: గురుబ్రహ్మ, లయన్స్ కొమ్మారెడ్డి కిషోర్ దంపతుల షష్టి పూర్తి సందర్భంగా బుధవారం పలువురు ఘనంగా సన్మానించారు. కొమ్మారెడ్డి టాలెంట్ స్కూల్ అధినేతగా, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న కొమ్మారెడ్డి కిషోర్‌ను షష్టిపూర్తి పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ సభ్యులు, కుటుంబసభ్యులు, ఉపాధ్యాయులు సన్మానించి, వారి సేవలను కొనియాడారు.


కొమ్మారెడ్డి కిషోర్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు తదితరులు

కృత్తివెన్ను ఎండీవోగా రత్నగిరిరావు

కృత్తివెన్ను: ఎండీవోగా రత్నగిరిరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎండీవోగా పనిచేసిన సత్యవతి పదవీవిరమణ చేయటంతో ఆ స్థానంలో మచిలీపట్నం జిల్లా పరిషత్‌లో సూపరిండెంట్‌గా పనిచేస్తున్న రత్నగిరిరావు పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ఆయనకు అభినందనలు తెలిపారు.


రత్నగిరిరావు

నియోజకవర్గంలో 1,53,236 ఓటర్లు

పెడన: ఓటర్ల జాబితా సవరణ అనంతరం నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 1,53,236గా అధికారులు ప్రకటించారు. సవరణకు ముందు 1,51,238 మంది ఓటర్లు ఉండగా, సవరణ అనంతరం ఆ సంఖ్య పెరిగింది. కొత్తగా 1998 మంది ఓటు హక్కు పొందారు.


దెయ్యపు చేప

బోలుగొంది గ్రామంలో బుధవారం దెయ్యపు చేప దర్శనమిచ్చింది. ఒళ్లంత గరుకుగా, చిన్న చిన్న ముళ్లతో భయం గొలిపే ఆకారం ఉన్న ఈ వింత చేప చేపల చెరువులో దొరికింది. ఈ చేపల వల్ల ఎటువంటి ఉపయోగం లేదని రైతులు తెలిపారు. - కృత్తివెన్ను

చెరువుల వేలంతో రూ.17.51 లక్షల ఆదాయం


వేలం పాట నిర్వహిస్తున్న మునిసిపల్ అధికారులు

పెడన: చెరువుల వేలం ద్వారా పెడన పురపాలక సంఘానికి రూ.17.51 లక్షల ఆదాయం లభించింది. పట్టణ పరిధిలోని ఎనిమిది చెరువులకు గాను ఏడు చెరువులకు బుధవారం మునిసిపల్ కార్యాలయ ఆవరణలో వేలం పాటలు నిర్వహించారు. ఎవరూ ముందుకు రాకపోవడంతో కొలుకులవారిచెరువు చెరువుకు వేలం పాట జరగలేదు. పైడమ్మ చెరవును రూ.6.6 లక్షలకు, కొత్త చెరువును రూ.3 లక్షలకు, తామర చెరువును రూ.5.50 లక్షలకు, బళ్లవారిచెరువును రూ.1.51 లక్షలకు, స్తంభం చెరువును రూ.31 వేలకు, మల్లి చెరువును రూ.17 వేలకు, మురుగునీటి గుంట చెరువును రూ.96 వేలకు గుత్తేదారులు పాడుకున్నారు. కార్యక్రమంలో కమిషనర్ జీవీ సుబ్బారావు, మేనేజరు వెంకటేశ్వరరావు, ఆర్ఐ రామ్మోహనరావు, మర్లమ్మ, మీనాకుమార్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

పెడన రూరల్: మండలంలోని కొంకేపూడి శివారు కట్లపల్లి గ్రామంలో బుధవారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. ముచ్చు నాంచారయ్య ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించడంతో వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు మంటలను ఆర్పారు. రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

మోటూరులో కౌలు రైతుల ధర్నా

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వద్ద బుధవారం సీపీఎం నాయకులు మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. కౌలు రైతులందరికి రుణాలు మంజూరు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని ధర్నా చేశారు. మోటూరు తదితర గ్రామాల నుంచి కౌలు రైతులు పాల్గొన్నారు.

భూసమస్యలు తీర్చడానికే 'మీ ఇంటికి-మీ భూమి'

గుడివాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిరైతుకు పట్టాదారు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు అందే విధంగా చూడడానికి మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం చేపట్టిందని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన తెలిపారు. బుధవారం సీపూడి, కాశీపూడి గ్రామంలో బుధవారం జరిగిన మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు భూసమస్యలు లేకుండా తమ భూమి యాజమాన్య హక్కు నిలుపుకునే విధంగా అన్ని రకాల రికార్డులు సక్రమంగా రైతులకు అందచేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు కార్యక్రమంలో సర్పంచ్ రాజు, వైస్ ఎంపీపీ కలతోటి థామస్, కార్యదర్శి హరికృష్ణ, రైతులు పాలొన్నారు.

నందివాడలో...

నందివాడ: ప్రభుత్వం ప్రజలకున్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మండల డిప్యూటి తహసీల్దార్ కిషోర్ అన్నారు. మండలంలోని అరిపిరాలలో జరిగిన మీ ఇంటికి మీ భూమి రెవెన్యూ సదస్సులో కిషోర్ బుధవారం పాల్గొన్నారు. సమావేశంలో ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై పి. రాంబాబు

నందివాడ: గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల స్టేషన్ ఎస్సై పి. రాంబాబు హెచ్చరించారు. మండలంలోని వెన్ననపూడి గ్రామంలో ఇటీవల తరచూ చిల్లర దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామస్థులతో ఎస్సై బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యం చేసుకొని కొందరు చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవాళ్లు పోలీస్‌స్టేషన్‌లోను, ఇంటి పక్కల వారికి సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామంలో కోతముక్క లాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాంటి వారి పేర్లను గ్రామస్థులు పోలీసులకు తెలపాలన్నారు రోడ్లపై మద్యం సేవిస్తే సహించేది లేదన్నారు.

నాణ్యమైన పరికరాలను విక్రయించాలి



ఫోటోగ్రఫీ ఫ్యాక్టరీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఫోటోగ్రఫీ నిపుణుడు శ్రీనివాసరావు


గుడివాడ టౌన్: నాణ్యమైన మన్నికైన ఫోటోగ్రఫీ పరికరాలను విక్రయించి వ్యాపారాభివృద్ధి చేసుకోవాలని ఫోటోగ్రఫీ నిపుణుడు శ్రీనివాసరావు(విజయవాడ) అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ పరికరాల తయారీ ఫ్యాక్టరీ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ తూర్పు కృష్ణాలో ఫోటోగ్రఫీ అన్ని రంగాల్లో వేళ్లూనుకుందన్నారు. ఫోటోగ్రఫీ కార్యాలయం వల్ల ఈ ప్రాంత ప్రజలకు మంచి ఫోటోగ్రఫీ పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మురళి, అనిల్, శ్యామ్, బాలాజి, చైతన్య, రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అధునాతన హంగులతో పురపాలన

● సిద్ధమైన నూతన కార్యాలయ భవనం ● సీఎంతో ప్రారంభించాలని సంకల్పం ● అన్ని శాఖలకు వసతులు



చైర్మన్ పోడియం



కౌన్సిల్‌హాల్‌కు వెళ్లే మెట్లు

(ఆంధ్రజ్యోతి, గుడివాడ)

పురపాలనను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కొనసాగించేందుకు వీలుగా మున్సిపాలిటి నూతన కార్యాలయ భవనం సర్వాంగసుందరంగా సిద్ధమైంది. మూడు అంతస్థుల భవనంలో పాలనాపరమైన అంశాలకు సంబంధించి అన్ని వసతులు ఏర్పాటు చేసి ఆయా శాఖలకు కేటాయించేందుకు రంగం సిద్ధం చేశారు. రూ. 3.50 కోటతో భవనాన్ని పూర్తిచేశారు. ఇందులో రూ.2.50 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం, ప్రహరీ, టైల్స్‌లను ఏర్పాటుచేశారు. మిగతా కోటి రూపాయలతో అధునాతనంగా చాంబర్‌లను రూపొందించారు. కౌన్సిల్‌హాల్, చైర్మన్, కమిషనర్, ఎంఈ కార్యాలయాలకు ఏసీ సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన సందర్భంగా వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేశారు.

సమావేశ మందిరానికి సౌకర్యాలు....

చైర్మన్ పోడియం, సభ్యుల ఐదు వరుసలలో 50 మందికి అనుకూలంగా కుర్చీలు, టేబుళ్ళు ఏర్పాటు చేశారు. ప్రతి ఇద్దరికి ఒక్కో మైక్‌చొప్పున అందుబాటులో ఉంచారు. అలాగే మున్సిపాలిటి లోని పట్టణ ప్రణాళికా శాఖ, రెవెన్యూ, ఇంజనీరింగ్, విభాగాలతోపాటు మెప్మా, మేనేజర్ తదితర శాఖలకు కూడా ప్రత్యేక రూమ్‌లను కేటాయించారు. పాలనాపరమైన రికార్డులను భద్రపరిచేందుకు పటిష్ట బందోబస్తుతో గదులను నిర్మించారు. ఇంటర్ టాయిలెట్‌లు, తాగునీటి సౌకర్యం కల్పించారు.

ఆహ్లాదకరంగా.....

కార్యాలయ ఆవరణలో గ్రీనరీ ఏర్పాటు చేశారు. కార్యాలయం ముందు రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించారు. నిన్న మొన్నటిదాకా ఆక్రమణలకు గురైన ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు. ఇక్కడున్న 43 మంది అక్రమణదారులకు వేరే చోట స్థలాలు కేటాయించి పట్టాలిచ్చారు. మొత్తం మీద నూతన మున్సిపల్ కార్యాలయం సౌకర్యాల పరంగా ఆధునీకత సంతరించుకుంది. పరిసరాలు కూడా ఆహ్లాదకరంగా రూపొందించారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభించేందుకు పాలకవర్గం కసరత్తు చేస్తోంది.

సురక్షిత మంచినీటి పథకాలతో

నీటి కాలుష్యానికి చెక్: రావి

నందివాడ: గ్రామాల్లో సురక్షిత మంచినీటి పథకాలను ఏర్పాటు చేయడం ద్వారా నీటి కాలుష్యాన్ని అరికట్టవచ్చని గుడివాడ టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని ఇలపర్రు శివారు ఎల్.ఎన్.పురంలో పునరుద్ధరించిన సురక్షిత మంచినీటి పథకాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దం క్రితం ఏర్పాటు చేసిన ఓజోన్ మంచినీటి పథకం పనికి రాకుండా పోయిందన్నారు. పంచాయతీవారు దీనిని పునరుద్ధరించడం అభినందనీయమన్నారు.

తూర్పు కృష్ణా డెల్టా చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) మాట్లాడుతూ ప్రతి గ్రామానికి సురక్షిత మంచినీటి పథకాలను అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు అందిస్తే మేలు చేకూరు తుం దన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఆరెకపూడి రామశాస్త్రి, మండల డీసీ ఉపాధ్యక్షుడు యల మంచిలి సతీష్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు సువారి వెంకట రంగారావు, సర్పంచ్ నానుపాత్రుని సత్యవతి, గ్రామ పార్టీ ప్రముఖులు తమ్మినేని రోమేశ్వరరావు, దానేని సన్యాసిరావు, నానుపాత్రుని సత్యనారాయణ, సింగ వరపు బాబురావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై పట్టు అవసరం

గుడివాడ (రాజేంద్రనగర్): ప్రతి విద్యార్థి ఆంగ్లభాషపై పట్టు సాధించడం అవసరమని రవీంద్రభారతి ప్రిన్సిపాల్ జి. చిత్ర అన్నారు. స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చిన్న వయస్సులోనే ఆంగ్ల భాషను మాట్లాడే సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. నేడు ఆంగ్ల భాషలో ప్రావీణ్యం కలవారికే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆంగ్లభాషలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సుమాకిరణ్, ఏజీఎం జి. శ్రీకాంత్, ఐఐటి ఇన్‌చార్జి యు. రాము తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54	క్యారెట్	58	గోరుచిక్కుడు	26	చేమదుంప	24
వంకాయ	14	బంగాళాదుంప	13	దోస	14	కంద	28
బీర	18	ఉల్లిపాయలు	13	చిక్కుళ్ళు	32	బీట్‌రూట్	30
బెండ	18					కీరదోస	28
దొండ	20					బీన్స్	56
కాకర	20					కాప్సికం	48
మిర్చి	26						

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	మరకతమణి
భాస్కర్ 35 ఎంఎం :	వైశాఖం
శ్రీరామ్ :	మాయా మహల్
శ్రీలక్ష్మి :	శమంతకమణి
శ్రీ బ్రహ్మ :	దండుపాళ్యం-2
శ్రీ బాలాజి :	టీమ్-5
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(జి3) :	ఫిదా
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నిన్ను కోరి
మినీ బొమ్మరిల్లు :	పటేల్ సార్


రెడ్‌బ్లూమ్‌డే సందర్భంగా ఎరుపు రంగులో అలంకరణ

నారాయణలో రెడ్‌బ్లూమ్ డే

గుడివాడ (రాజేంద్రనగర్): చిన్నారులకు రంగులు, వాటి ప్రాముఖ్యత తెలిపేందుకు వివిధ రకాల రంగుల దినోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డీన్ సురేష్ తెలిపారు. స్థానిక నారాయణ పాఠశాలలో రెడ్‌బ్లూమ్‌డే బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ రెడ్‌బ్లూమ్ డే సందర్భంగా తరగతి గదిని ఎరుపు రంగు పళ్ళు, పువ్వులు, వస్తువులతో అలంకరించి, చిన్నారులను ఎరుపు రంగు దుస్తులు ధరించేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.

దళితులపై దాడులు ముమ్మరం


ఎస్సై శివప్రసాద్‌తో మాట్లాడుతున్న దళిత నాయకులు

గుడ్లవల్లేరు: దేశంలో, రాష్ట్రంలో దళితులపై దౌర్జన్యాలు, ఆగడాలు, రోజు రోజుకు మితిమీరిపోతున్నాయని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఎం. అవినాష్ అన్నారు. గుడ్లవల్లేరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శివప్రసాద్‌తో ఆయన బుధవారం మాట్లాడుతూ ఆదివారం ఉలవలపూడి గంగానమ్మ జాతరలో జరిగిన వివాదంలో ఉయ్యూరు నాగేంద్రం, డోకిపర్తి అశోక్‌కుమార్‌ను కులం పేరుతో దూషించడాన్ని ఖండించారు. నిందితుడిని వెంటనే అరెస్టుచేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఎస్సై శివప్రసాద్‌ను కోరారు. ఆయన వెంట నిరంజనరావు, బి. దేవ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ వర్కర్ల ధర్నా

గుడివాడ టౌన్: రెండు మూడు అంగన్‌వాడీ కేంద్రాలను ఒకటిగా చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు టి. పద్మకుమారి మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో అంగన్‌వాడీ సెంటర్‌లను కుదిస్తే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పలు రకాల సేవలకు దూరమవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి. రెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జి.ఎస్.ఎన్. కుమారి, సెక్టార్ లీడర్‌లు శారదాకుమారి తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నందివాడ: ప్రభుత్వం గూడులేని ప్రతి ఒక్కరికి గూడు కల్పించేందుకు ప్రవేశపెట్టిన గృహనిర్మాణ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కె. సువర్ణరాజు అన్నారు. మండలంలోని పోలుకొండ, శంకరంపాడు గ్రామాల్లో గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూలేని విధంగా రాష్ట్రంలో గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఎన్‌టీఆర్ గృహ నిర్మాణం పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాలను రూపొందించిందని తెలిపారు. రెండు గ్రామాల్లో కలిపి వచ్చిన 424 దరఖాస్తుల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బోయిన నాగశ్రీనివాసరావు, దారం ఉషారాణి, సర్పంచ్ ఉప్పల వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ నాగిరెడ్డి, కార్యదర్శి లక్ష్మణరావు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఐరన్‌స్టాపర్ల వితరణ అభినందనీయం

గుడివాడ టౌన్: పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ లింగం నాగేంద్రనాథ్ 17 ఐరన్ డివైడర్ (స్టాప్‌టోల్స్)ను అందించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి), డీఎస్పీ పి. మహేష్‌లు అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని సాయిరత్న దంత వైద్యశాల వద్ద రూ. 2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 17 స్టాప్‌టోల్స్‌ను డీఎస్పీకి బుధవారం డాక్టర్ లింగం నాగేంద్రనాథ్ అందచేశారు. ఈ సందర్భంగా రావి, యలవర్తి, గుత్తా చంటిలు మాట్లాడుతూ కూడళ్ళ వద్ద స్టాపర్‌టోల్స్ ఏర్పాటుచేస్తే కొంత ట్రాఫిక్ నియంత్రణకు అవకాశం ఉంటుందన్నారు. డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో త్వరలోనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు సేఫ్టీ గుడివాడ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. బాపట్లలో అత్యధిక కేసులు నమోదయ్యేవని, సేఫ్టీ బాపట్ల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో 50 కేసులకు మించి నమోదు కాలేదన్నారు. దీని ద్వారా దొంగ తనాలను కూడా అరికట్టవచ్చన్నారు. పట్టణంలో పెట్రోలింగ్ ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని పరిశీలిస్తామని, ప్రయాణం చేసే వారి వివరాలను నమోదు చేయడం వల్ల వేరే ప్రాంతంలోకి వెళ్ళే వారు ఎక్కడికి వెళుతున్నారో వారు ఎవరో వెల్లడవుతాయన్నారు. అనంతరం దాతను సత్కరించారు.


ట్రాఫిక్ ఐరన్‌స్టాపర్లను డీఎస్పీకి అందజేస్తున్న లింగం నాగేంద్రనాథ్, చిత్రంలో రావి, యలవర్తి, గుత్తా చంటి తదితరులు

తల్లిపాలు పిల్లలకు బలం

గుడివాడ టౌన్: పిల్లకు తల్లిపాలు శ్రేష్ఠమని, వారికి తల్లిపాలు తప్పనిసరిగా పట్టిం చాలని అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం. పద్మకుమారి, వై. గీత అన్నారు. పట్టణంలోని 10, 11 అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధ వారం తల్లులు, బాలింతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డ్వాక్రా సంఘ నాయకురాలు నాగమల్లేశ్వరి, తల్లులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.


గర్భిణులకు పోషకాహార పదార్థాలు అందజేస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం

పుట్టిన బిడ్డకు తల్లిపాలే బలవర్ధకమైనవి, శ్రేష్ఠమైనవి అని ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె విజయ అన్నారు. స్థానిక అన్నే నరసింహారావు, పుష్పలీలావతి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మించిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పడితే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి వి. శారద, కోశాధికారి గీతా ప్రయదర్శిని, శ్రీలక్ష్మి, పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలకు నిర్లక్ష్యమే కారణం

గుడివాడ (రాజేంద్రనగర్): గృహాలలో జరిగే ప్రమాదాలు అధికంగా నిర్లక్ష్యం వల్ల జరుగుతాయని, వీటి నివారణ బాధ్యత యువతులపై ఉందని రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ గుడివాడ అధికారి మురళీకొండబాబు అన్నారు. స్థానిక కేటీఆర్ మహిళా కళాశాలలో గృహాలలో జరిగే అగ్నిప్రమాదాల నివారణ అనే అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండి గ్యాస్ స్టవ్, సిలిండర్ వద్ద సరైన జాగ్రత్తలు పాటిస్తే అసలు ప్రమాదాలు జరగవన్నారు. గ్యాస్‌స్టవ్ వల్ల జరిగే ప్రమాదాలు ప్రయోగాత్మకంగా ప్రదర్శించి విద్యార్థులకు వాటి నివారణోపాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.బి. సుజాత, అధ్యాపకులు, అగ్నిమాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


సిలిండర్ లీకేజ్ ప్రమాద నివారణ మార్గాలను ప్రదర్శిస్తున్న అగ్నిమాపక అధికారి మురళీకొండబాబు

మీ ఇంటికి మీ భూమిలో 68 అర్జీలు

గుడ్లవల్లేరు : మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం రెండు రోజులు అంగలూరు గ్రామ పంచాయతీలో నిర్వహించారు. సభలో 68 అర్జీలు రైతుల నుంచి వచ్చాయి. వన్‌బి, అడంగళ్ మార్పులు, కొత్త పాస్‌పుస్తకాలు కోసం సర్వేల కోసం ఈ సభలో రైతులు రెవెన్యూ అధికారులకు అర్జీలు ఇచ్చారు. కాగా అక్కడిక్కడ నలుగురు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, ఒక పట్టాదార్ పాస్‌పుస్తకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొసరాజు విజయభారతి, డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ, కార్యదర్శి సత్యనారాయణ, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ

గుడివాడ (రాజేంద్రనగర్): భవన నిర్మాణ కార్మికులకు 15 రోజులపాటు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నట్లు నాక్ గుడివాడ ట్రైనింగ్ సెంటర్ ఇన్‌చార్జి ఎ. రవిసుధాకర్ బుధవారం తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ శాఖ బోర్డు వారు తాపీ పని, పెయింటింగ్ కార్మికులకు 15 రోజులపాటు ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ తీసుకునే వారికి 15 రోజులపాటు రోజుకు రూ. 300 చొప్పున స్టైఫండ్ ఇస్తామన్నారు. ఈ శిక్షణ అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పొందిన నాక్ సర్టిఫికెట్ ఇస్తామన్నారు. 18 నుండి 45 సంవత్సరాల లోపు వయస్సు గల కార్మిక శాఖ గుర్తింపు పొందిన కార్మికులు అర్హులన్నారు. శిక్షణా కాలంలో ఉచిత టిఫిన్ మధ్యాహ్న సదుపాయాలతోపాటు షూ, హెల్మెట్, ఆప్రాన్, స్టేషనరీ ఉచితంగా అందచేస్తామన్నారు. ఆసక్తిగల వారు 9010635399, 9392345939 నంబర్లను సంప్రదించాలన్నారు.

ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు

గుడివాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి పక్కా ఇళ్ళు నిర్మించడానికి ప్రణాళిక రూపొందిస్తోందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బొమ్ములూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గృహాలు లేని వారిని గుర్తించడానికి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఏదో ఒక రూపంలో సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో 2019 నాటికి అందరికీ గృహయోగం కల్పించాడానికి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్ర మంతో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి), ఎంపీపీ బోయిన కనకదుర్గ, ఎంపీడీవో కె. జ్యోతి, సర్పంచ్ వాసే లక్ష్మి, మండల టీడీపీ అధ్యక్షులు మురళీ, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.


ఉపాధ్యాయురాలు ప్రసూనాంబ సేవలు అభినందనీయం


గుడివాడ రాజేంద్రనగర్ : ఉపాధ్యాయురాలు మైనేని వెంకట సత్య జ్ఞాన ప్రసూనాంబ అభినందనీయులని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు కొనియాడారు. ఎస్‌పిఎస్ పాఠశాలలో పనిచేస్తూ సోమవారం పదవీ విరమణ చేసిన ప్రసూనాంబ అభినందన సభ ఆఫీసర్స్ క్లబ్‌లో మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a + 7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$ %
$= 54.28\%$ » 54%
4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\%$ » 64%
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method

Mobile + 25%		Laptop – 15%
	+5%	
[5–(–15)] = 20%		[25 –5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
= 10 × 12 : 6 × 12 : 9 × 6
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a + 7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a + 10) - 3(a + 10) = 0$
$\Rightarrow (a - 3)(a + 10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a - 3) - 14(a - 3) = 0$
$\Rightarrow (6a - 14)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b + 3) + 7(b + 3) = 0$
$\Rightarrow (6b + 7)(b + 3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a - 3) - 12(a - 3) = 0$
$\Rightarrow (5a - 12)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b - 12) - 6(5b - 12) = 0$
$\Rightarrow (5b - 6)(5b - 12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a + 6) + 27(a + b) = 0$
$\Rightarrow (9a + 27)(a + 6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 1\ 2 = 0$
$\Rightarrow b(b - 4) + 3(b - 4) = 0$
$\Rightarrow (b + 3)(b - 4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బీఏ/ బీకాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జీమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జీమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : ఫిదా
విజయలక్ష్మి : మాయామాల్
మాగంటి : గౌతమ్‌నందా

ముదినేపల్లి
పూర్ణిమ : గౌతమ్‌నందా

వరలక్ష్మీదేవీగా శ్యామలాంబ అమ్మవారు

కైకలూరు: శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా శ్రీ శ్యామలాంబ అమ్మవారు వరలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్‌లు, షామియానాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కూచిపూడి భరతనాట్యం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.


కొట్టాడలో ఎన్టీఆర్ సంచార వైద్య చికిత్స వాహన సిబ్బందిని హెచ్చరిస్తున్న మంత్రి కామినేని

వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించను: మంత్రి కామినేని

కైకలూరు: ప్రజలకు వైద్యసేవలను అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం కైకలూరు మండలం కొట్టాడలో ఎన్టీఆర్ సంచార వైద్య చికిత్స వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ వాహనంలో ఐదుగురు వైద్య సిబ్బంది ఉండవలసి ఉండగా, ఇద్దరు మాత్రమే ఉండడంతో మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వాహనంలో రావాల్సిన డాక్టర్, స్టాఫ్‌నర్సు ఇద్దరు కానరాకపోవడంతో ఉన్న సిబ్బందిని ప్రశ్నించగా, వారు ఈ రోజు విధులకు రాలేదంటూ సమాధానం ఇచ్చారు. దీంతో గ్రామ ప్రజలను పిలిచి గతంలో ఈ వాహనంలో వైద్యుడు వచ్చారా.. లేదా అన్న సమాచారం తెలుసుకుని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించాలనే ప్రభుత్వం తపన పడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం వలన పక్కదారి పట్టిపోతుందన్నారు. దీనిపై ఆయన వైద్యఆరోగ్య శాఖ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్యతో ఫోన్‌లో మాట్లాడుతూ ఎన్టీఆర్ సంచార వైద్య చికిత్స నిర్వహించే సిబ్బందితో తక్షణమే సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, నా సొంత నియోజకవర్గంలోనే డాక్టర్లు డుమ్మా కొడుతుంటే రాష్ట్రంలో ఏ మేరకు వైద్య సేవలను అందుతున్నాయో పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

మండవల్లి(పులపర్రు): మండవల్లి మండలం పులపర్రులో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పులపర్రు సర్పంచ్ బలే నాగరాజు, ఎంపీటీసీ సభ్యుడు పల్లె శ్రీధర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

● **కైకలూరు:** అప్పుడే పుట్టినబిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని వాటిలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ కుమారి అన్నారు. కైకలూరులో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం తల్లులకు అవగాహన సదస్సును నిర్వహించారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

కలిదిండి: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటానని వైద్యఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. బుధవారం పోతుమర్రులో రూ. 5 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తి స్థాయిలో గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మించడానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. రాబోయే రెండు ఏళ్లలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పించడానికి కృషి చేస్తానన్నారు. రూ.6 కోట్లతో ఉప్పుటేరు వెంబడి 11 గ్రామాలకు తాగునీటి వసతి కల్పిస్తామన్నారు. మాతాశిశు మరణాలు తగ్గించడానికి గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ నున్న రమాదేవి, జిల్లా టీడీపీ కార్యదర్శి రవీంద్ర, బీజేపీ నాయకులు నాగబాబు, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ తాడినాడ బాబు, సర్పంచ్ జన్ను సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.


కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కామినేని

రేషన్ డీలర్ పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

తోట్లవల్లూరు : తోట్లవల్లూరులోని నార్తువల్లూరులో 8వ నెంబరు రేషన్‌షాపునకు డీలర్ లేకపోవడంతో దానిని భర్తీ చేసేందుకు ఈనెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జి.భద్రు బుధవారం తెలిపారు. డీలర్ మృతిచెందడంతో ఖాళీ ఏర్పడిందన్నారు.

ఆగస్టు ఒకటో తేదీకి 18 సంవత్సరాలు నిండి 10వ తరగతి ఉత్తీర్ణులైన ఎస్సీ అభ్యర్థులు అర్హులన్నారు. 20న రాత పరీక్ష, 21న ఇంటర్వ్యూ నిర్వహించి డీలరుని నియమిస్తారన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి నేరుగా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.


నిమ్మకూరులో పాస్‌బుక్ అందజేస్తున్న తహసీల్దార్ పద్మాకుమారి


కుమ్మమూరులో అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దార్ భద్రు


కూచిపూడిలో అర్జీ తీసుకుంటున్న శ్రీనివాసరావు


పాములపాడులో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు

రైతు సేవలో రెవెన్యూశాఖ

• సద్వినియోగం చేసుకోవాలంటున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పామర్రు: రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ ఇంటికి మీ భూమిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం.పద్మాకుమారి అన్నారు. నిమ్మకూరు, నిభానుపూడిలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. పద్మాకుమారి మాట్లాడుతూ వీలైనన్ని దరఖాస్తులను అప్పటికప్పుడే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రైతుల భూములకు సంబంధించి అడంగళ్లలో తేడాలుంటే సరైన ఆధారాలు చూపి సరిచేయించు కోవాలన్నారు. కొందరు రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. పాస్‌బుక్ కమ్ టైటిల్ డీడ్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జంపాని వెంకటేశ్వరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, ఆర్ఐ ఆనంద్‌కుమార్, వీఆర్వోలు సి.హెచ్.పద్మావతి, ఎల్.మీనా, కానుకొల్లు రామారావు కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మమూరు, కనకవల్లిల్లో 9 అర్జీలు

కుమ్మమూరు(తోట్లవల్లూరు) : కుమ్మమూరు, కనకవల్లి గ్రామాల్లో బుధవారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు జరిగాయి. కుమ్మమూరులో 3, కనకవల్లిలో 6 అర్జీలు రైతుల నుంచి అందాయని తహసీల్దార్ జి.భద్రు తెలిపారు. కుమ్మమూరు సర్పంచ్ సి.హెచ్.బేబిసరోజిని, కనకవల్లి సర్పంచ్ మరీదు సీతమ్మ, వ్యవసాయాధికారిని షేక్ జరీనా, వీఆర్వో సూరిబాబు, కార్యదర్శి పద్మావతిదేవి తదితరులు పాల్గొన్నారు.

30 అర్జీలు అందజేత

మంటాడ (పమిడిముక్కల): మీ ఇంటికి మీభూమి మూడో విడత గ్రామసభ బుధవారం జరిగింది. 30 మంది రైతులు తమ భూములకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందజేశారు. సర్పంచ్ విమలమ్మ, తహసీల్దార్ జి.విక్టర్‌బాబు, ఏవో సౌజన్య, మండల సర్వేయర్ హుమాయున్ బేగ్, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

గురజాడకు కలెక్టర్ రాక?

గురజాడలో గురువారం జరుగనున్న మీ ఇంటికి మీభూమి కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీకాంతం హాజరవుతారని అధికారులు భావిస్తున్నారు. దాంతో పూర్తి సమాచారంతో గ్రామసభకు హాజరైయ్యేందుకు అధికారులు సిబ్బందిని సమాయత్తం చేస్తున్నారు.

35 అర్జీలు

పెదపారుపూడి : మీ ఇంటికి మీ భూమిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కాజ విజయలక్ష్మి అన్నారు. పాములపాడు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ సేవలను రైతుల వద్దకు తీసుకువచ్చి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలనే ఉద్దేశ్యంలో కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 35 మంది రైతులు భూ సమస్యలపై అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, తహసీల్దార్ ఆదిల్, సర్పంచ్ చిగురుపాటి సమాధానం, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

రైతు సేవలో రెవెన్యూ శాఖ

కూచిపూడి: రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికై రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలు నిర్వహిస్తున్నామని, వీటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రామానాయక్ సూచించారు. కూచిపూడి, బార్ల పూడి గ్రామాల్లో గ్రామసభలను బుధవారం పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించారు. కూచిపూడిలో 15, బార్లపూడిలో 20 మంది రైతులు దరఖాస్తులు అందజేశారు. ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాసరావు, సర్పంచ్ కందుల జయరామ్, ఎంపీటీసీ సభ్యుడు కావూరి భానుమూర్తి, ఆర్ఐ వెంకటకుమారి, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వో వేణుగోపాలరావు పాల్గొన్నారు.

కొత్త మీటరు బిగించిన విద్యుత్ శాఖ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ప్రమాదకరంగా ఉంది.. పట్టించుకోండి బాబూ.. అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి మండల విద్యుత్ అధికారి శ్రీనివాసరావు స్పందించారు. సిబ్బందితో కొత్త మీటరు బిగించారు. శ్రీరంగపురం గ్రామంలో కొణతం శివపూర్ణమ్మ అనే వృద్ధురాలు తాటాకు ఇంట్లో ఒంటరిగా జీవిస్తోంది. ఇంట్లో బిగించిన విద్యుత్ మీటర్ గ్లాస్ పగిలిపోయి వైర్లు బయటకు వచ్చి ప్రమాదంగా ఉంది. కొత్త మీటరు బిగించినందుకు ఆమె ఏఈ, ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. **(పమిడిముక్కల)**

మూడో గుడ్డు తప్పనిసరిగా ఇవ్వాలి

జడ్పీటీసీ సభ్యురాలు హరీష

పెదపారుపూడి : విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మూడో గుడ్డు తప్పనిసరిగా అందించాలని వంట ఏజెన్సీలకు జడ్పీటీసీ సభ్యురాలు ఎం.హరీష అన్నారు. పాములపాడు ప్రాథమిక పాఠశాలలో బుధ వారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరే తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సమీరజ తదితరులు పాల్గొన్నారు.

రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు

పెడసనగల్లు (కూచిపూడి): పెడసనగల్లు గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో రూ.30.80 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో పలు అభివృద్ధి పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. సర్పంచ్ నన్నపనేని స్వర్ణలత, వైస్‌ఎంపీపీ నన్నపనేని వీరేంద్ర అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. పంచాయతీ భవన నిర్మాణానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలు, జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో క్రీడా ప్రాంగణ అభివృద్ధికి రూ.3.30 లక్షలు, బీసీ శ్మశానవాటిక అభివృద్ధికి రూ.7 లక్షలు, సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ అభివృద్ధికి రూ.5.50 లక్షలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో పీఆర్ ఏఈ చంద్రశేఖర్‌రావు, పంచాయతీ కార్యదర్శి సత్యబాబు, యద్దనపూడి సర్పంచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


నెమ్మలూరులో రైతులకు సూచనలు


జమీదింటకుర్రులో రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ విస్తరణాధికారి అపర్ణ


పెడసనగల్లులో పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న వైస్ ఎంపీపీ వీరేంద్ర, సర్పంచ్ స్వర్ణలత

తెగుళ్ల నివారణకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

పామర్రు : వరిసాగులో తెగుళ్ల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి బి.రంగనాథ్‌బాబు అన్నారు. నెమ్మలూరులో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా నాట్లు వేసేసమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. వరి నాట్లు వేసే యంత్రాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించారు. యంత్రంతో నాట్లు వేయడాన్ని రైతులకు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏఈవో డి. హారిక, ఎంపీఈవో లక్ష్మి, ఆమోసు, పావని తదితరులు పాల్గొన్నారు.

వరిలో కలుపు యాజమాన్య పద్ధతులపై అవగాహన

పెదపారుపూడి : వరిలో కలుపు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించినట్లు వ్యవసాయ విస్తరణాధికారి ఆర్.అపర్ణ తెలిపారు. జమీదింటకుర్రు, వానపాములల్లో పొలం పిలుస్తోంది బుధవారం నిర్వహించారు. వరి నారుమడిలో ఊద నిర్మూలనకు 15 రోజులు ఉన్నప్పుడు సైహాల్లో బిటైల్ 10 శాతం 500 ఎంఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. గడ్డి తుంగ సమపాళల్లో ఉన్నప్పుడు ఎకరాకు 4 కిలోల బ్యూటాక్లోర్ 5 శాతం గుళికలు, నాలుగు కిలోల 24డి ఇథైల్ పొడి ఇసుకలో కలిపి నాటిన మూడు రోజుల తరువాత పలుచగా నీరు ఉంచి సమానంగా వెదజల్లాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎలిసి డేవిడ్‌రాజు, జాస్తి రామచంద్రరాజు, వ్యవసాయ విస్తరణాధికారి రవికుమార్, రైతులు అక్కినేని రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మికి కుంకుమ పూజ

మంటాడ (పమిడిముక్కల): మంటాడలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజా మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం అమ్మవారికి పలువురు మహిళలు కుంకుమ పూజ చేశారు.

పామర్రులో సినిమాలు

శివరామ: గౌతమ్‌నంద
గగన్‌మహల్ : బాహుబలి-2

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 33.00, వంగ 30.00, బెండ 18.00, పచ్చిమిర్చి 25.00, కాకర 18.00, బీర 10.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 16.00, క్యారెట్ 50.00, దొండ 18.00, బంగాళాదుంప 17.00, ఉల్లిపాయలు 16.00, గోరుచిక్కుళ్ళు 23.00, దోస 18.00, సొర 10/8.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 25.00, చామదుంప 26.00, మునగ 5/4, కంద 25.00, బీట్‌రూట్ 26.00, కీర దోస 25.00, బీన్స్ 55.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.



తోట్లవల్లూరు వద్ద బందరు కాల్వలో ఉరకలెత్తుతోన్న గోదావరి



మడిలో నారు తీస్తున్న కూలీలు

కాల్వల్లో గోదావరి పరవళ్లు..

మండలంలో 70 శాతం వరి నాట్లు పూర్తి

తోట్లవలూరు : మండలంలో మూడు ప్రధాన కాల్వల్లో పట్టిసీమ నీరు పరవళ్ల తొక్కుతూ రైతాంగానికి సాగునీరు అందిస్తుంది. కేఈబీ కెనాల్, బందరు, పుల్లేటి కాల్వలు మండలం మీదుగా ప్రవహిస్తున్నాయి. కేఈబీ నుంచి రొయ్యూరు, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్ళంవారిపాలెం, దేవరపల్లి, గుర్విందపల్లి, ఐలూరు గ్రామాల పొలాలకు సాగునీరందుతుండగా, బందరు కాల్వ నుంచి తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, చినపులిపాక, బొడ్డపాడు, భద్రిరాజుపాలెం, కుమ్మమూరు, కనకవల్లి, పెనమకూరు గ్రామాల పొలాలకు నీరందుతోంది. పుల్లేటి కాల్వ నుంచి యాకమూరు పొలాలకు సాగునీరు అందితోంది. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌సాగు అనుకున్న సమయం కంటే ముందుగా మొదలు పెట్టారు. జూన్‌లో సమృద్ధిగా వర్షాలుకురవటంతో వరినాట్లు ముమ్మరంగా సాగాయి. అలాగే వేల సంఖ్యలో బోర్లు ఉండటం రైతులకు నీటి కొరత లేకుండా ఉంది. దీంతో మండలంలో 3,400 హెక్టార్లలో వరినాగు చేయనుండగా ఇప్పటికి 75 శాతం నాట్లు పూర్తయ్యాయని మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి షేక్ జరీనా బుధవారం తెలిపారు. మరో నాలుగైదు రోజుల్లో వరినాట్లు పూర్తయ్యే అవకాశం ఉంది.



తహసీల్దార్ ఎదుట హాజరుపరిచేందుకు బెల్టుషాపు నిర్వాహకులను తీసుకొచ్చిన ఎక్సైజ్ ఎస్సై

21 మందిని బైండోవర్ చేశాం

● ఉయ్యూరు ఎక్సైజ్ ఎస్సై మాధవి

పమిడిముక్కల: బెల్టుషాపుల నియంత్రణకు ప్రభుత్వ పటిష్ట చర్యలు చేపట్టింది. ఉయ్యూరు ఎక్సైజ్ ఎస్సై ఎ.మాధవి మండలంలోని 17మంది బెల్టుషాపుల నిర్వాహకులను అదుపులోకి తీసుకుని తహసీల్దార్ జి.విక్టర్‌బాబుకు బైండోవర్ చేశారు. ఎస్సై మాట్లాడుతూ గత వారంలో నలుగురు, ఈరోజు 17 మందిని మొత్తం 21 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి విరాళం

పామర్రు : మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూ శ్మశానవాటిక సుందరీకరణ, అభివృద్ధి పనులకు దాత రూ. 25 వేలు విరాళం ఇచ్చారని అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవిరెడ్డి నాగిరెడ్డి బుధవారం తెలిపారు. వల్లూరుపల్లి లక్ష్మీదాసుపండియ్య, పిచ్చమ్మ జ్ఞాపకార్థ కోడలు వల్లూరుపల్లి జగదాంబ కుటుంబ సభ్యులు ఈ విరాళాన్ని అందజేశారన్నారు.

ఈ డీలర్ మాకొద్దు..

● కార్డుదారుల అభ్యంతరం

● కలెక్టర్‌కు నివేదిస్తానన్న తహసీల్దార్

పమిడిముక్కల: ఈ రేషన్‌షాపు డీలర్ మాకొద్దు. బలవంతంగా కొనసాగిస్తే.. ఎవ్వరం నిత్యావసర సరుకులు తీసికోం.. ఎన్నోసార్లు సస్పెన్షన్ గురైన వారినే మళ్లీ షాపు నిర్వహించేందుకు చేసే ప్రయత్నాన్ని విరమించాలంటూ వినియోగదారులు రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నారు.

కూడేరులో 36వ నెంబరు రేషన్‌షాపు నిర్వాహకుడు ఆంజనేయులు గతంలో అవకతవకలకు పాల్పడ్డారని షాపును రద్దు చేసి వేరే వారికి అప్పగించారు. తరువాత ఆంజనేయులు నుంచి వివరణ తీసుకుని, రూ. ఐదు వేల అపరాధ రుసుం వసూలు చేసి, తిరిగి నిర్వహించుకొనేందుకు జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. దాంతో బుధవారం రెవెన్యూ అధికారులు రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు కూడేరు వెళ్లగా స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామంలో ఎవరికి ఇచ్చినా పర్వాలేదు, ఆంజనేయులుకు మాత్రం కేటాయించవద్దని డిమాండ్ చేశారు. దాంతో రెవెన్యూ అధికారులు గ్రామస్థుల అభ్యంతరాలను కలెక్టర్‌కు తెలియజేస్తామన్నారు. అక్కడి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విక్టర్‌బాబు తెలిపారు.

బ్యాంక్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

పెదపారుపూడి : బ్యాంక్ ఖాతాలకు తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేయించుకోవాలని ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు కోరారు. వెంట్రప్రగడ స్టేట్‌బ్యాంక్‌లో బుధవారం ఆధార్ నమోదుపై ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి కూలీలు, పెన్షన్‌దారులు తప్పనిసరిగా అనుసందానం చేయించుకోవాలన్నారు. 90 శాతం పూర్తయిందని, మిగిలిన వారు కూడా త్వరలో పూర్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫీల్ ఆఫీసర్ చలపతిరావు, బ్యాంక్ సిబ్బంది ఫణిబాబు, బ్యాంక్ కరస్పాండెంట్‌లు గాయత్రి, దివ్య భారతి, టెక్నికల్ అసిస్టెంట్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్ నెంబరు 445

వివరాలు లేవనడం విడ్డూరం

● వైస్ ఎంపీపీ కోటేశ్వరరావు

తోట్లవల్లూరు : నార్తువల్లూరులోని ఆర్‌ఎస్‌నెం 445 ఏ పంచాయతీదో కార్యాలయంలో వివరాలు లేవని రెవెన్యూ అధికారులు సమాధానం ఇవ్వటం ఆశ్చర్యంగా ఉందని వైస్ ఎంపీపీ పి.ఎస్.కోటేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఆర్‌ఎస్‌నెం 445లో తోట్లవల్లూరు పేరుతో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలని మీకోసంలో కలెక్టర్‌కు అర్జీ ఇచ్చామన్నారు. దీనిని పరిష్కరించినట్టు సమాధానం పంపారు. అందులో తహసీల్దార్ జి.భద్రు పంపించిన సమాధానం ఆశ్చర్యంగా ఉందని కోటేశ్వరరావు అన్నారు. ఆర్‌ఎస్‌నెం 445 నార్తువల్లూరు రెవెన్యూ పరిధిలో ఉందంటూ అది ఏ పంచాయతీదో తమ వద్ద ఆధారాలు లేవన్నారన్నారు. రెవన్యూ కార్యాలయంలో వివరాలు లేకపోవటం వింతగా ఉందన్నారు.

గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక

ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ

పెదపారుపూడి : ప్రజాసాధికార సర్వేలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారి వివరాలపై గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ అన్నారు. యలమర్రు, ఈదులమద్దాలి, గురువిందగుంట గ్రామాల్లో బుధవారం హౌసింగ్ నిర్మాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాసాధికారిక సర్వే చేసినప్పుడు ఇళ్లు లేనివారు ఆ సర్వేలో సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమాచారాన్ని గ్రామసభల్లో అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు. తయారు చేసిన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. చనిపోయినవారుని, గతంలో ఇళ్ళు వచ్చిన వారు వివరాలను సేకరించి వారిని ఆ జాబితా నుంచి తొలగిస్తామన్నారు. సదస్సులో పీఆర్ ఏఈ రాఘురావు, ఈవోపీఆర్‌డీ బొజ్జగాని శ్రీనివాసరావు, కార్యదర్శులు ఎలీషారావు, రాధిక తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

నాయీబ్రాహ్మణ సంఘం


మండల అధ్యక్షుడిగా బాలాజి


పెదపారుపూడి : నాయీబ్రాహ్మణ మండల అధ్యక్షుడిగా వడ్లాది బాలాజిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వెంట్రప్రగడ సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో మంగళవారం రాత్రి జరిగిన ఎన్నికల్లో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బైవరపు రామారావు (రాము), కార్యదర్శి మున్నంగి శ్రీ వెంకటరమణ, గౌరవ అధ్యక్షుడిగా ఆకునూరి వెంకటేశ్వరరావులను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రమాదంలో గాయపడినచోరగుడి గ్రామానికి చెందిన మున్నంగి నాంచారయ్య అనే కళాకారుడికి 8 వేల ఆర్థికసాయం మండల కమిటీ అందజేసింది. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాటాలు చేసి సాధించుకుంటామన్నారు.

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$

12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$

13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$

14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$

15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km

2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$ %
$= 54.28\% \approx 54\%$

4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method

Mobile		Laptop
+ 25%		– 15%
	+5%	
[5–(–15)] = 20%		[25 –5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
$= 20 : 12 : 9$
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a-14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt[3]{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a-12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
$\Rightarrow (5b-6)(5b-12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly $= a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+b) = 0$
$\Rightarrow (9a+27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

మోటూరులో కౌలు రైతుల ధర్నా

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వద్ద బుధవారం సీపీఎం నాయకులు మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. కౌలు రైతులందరికి రుణాలు మంజూరు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని ధర్నా చేశారు. మోటూరు తదితర గ్రామాల నుంచి కౌలు రైతులు పాల్గొన్నారు.

భూసమస్యలు తీర్చడానికే 'మీ ఇంటికి-మీ భూమి'

గుడివాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిరైతుకు పట్టాదారు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు అందే విధంగా చూడడానికి మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం చేపట్టిందని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన తెలిపారు. బుధవారం సీపూడి, కాశీపూడి గ్రామంలో బుధవారం జరిగిన మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు భూసమస్యలు లేకుండా తమ భూమి యాజమాన్య హక్కు నిలుపుకునే విధంగా అన్ని రకాల రికార్డులు సక్రమంగా రైతులకు అందచేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు కార్యక్రమంలో సర్పంచ్ రాజు, వైస్ ఎంపీపీ కలతోటి థామస్, కార్యదర్శి హరికృష్ణ, రైతులు పాలొన్నారు.

నందివాడలో...

నందివాడ: ప్రభుత్వం ప్రజలకున్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మండల డిప్యూటి తహసీల్దార్ కిషోర్ అన్నారు. మండలంలోని అరిపిరాలలో జరిగిన మీ ఇంటికి మీ భూమి రెవెన్యూ సదస్సులో కిషోర్ బుధవారం పాల్గొన్నారు. సమావేశంలో ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై పి. రాంబాబు

నందివాడ: గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల స్టేషన్ ఎస్సై పి. రాంబాబు హెచ్చరించారు. మండలంలోని వెన్ననపూడి గ్రామంలో ఇటీవల తరచూ చిల్లర దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామస్థులతో ఎస్సై బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యం చేసుకొని కొందరు చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవాళ్లు పోలీస్‌స్టేషన్‌లోను, ఇంటి పక్కల వారికి సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామంలో కోతముక్క లాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాంటి వారి పేర్లను గ్రామస్థులు పోలీసులకు తెలపాలన్నారు రోడ్లపై మద్యం సేవిస్తే సహించేది లేదన్నారు.

నాణ్యమైన పరికరాలను విక్రయించాలి



ఫోటోగ్రఫీ ఫ్యాక్టరీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఫోటోగ్రఫీ నిపుణుడు శ్రీనివాసరావు


గుడివాడ టౌన్: నాణ్యమైన మన్నికైన ఫోటోగ్రఫీ పరికరాలను విక్రయించి వ్యాపారాభివృద్ధి చేసుకోవాలని ఫోటోగ్రఫీ నిపుణుడు శ్రీనివాసరావు(విజయవాడ) అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ పరికరాల తయారీ ఫ్యాక్టరీ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ తూర్పు కృష్ణాలో ఫోటోగ్రఫీ అన్ని రంగాల్లో వేళ్లూనుకుందన్నారు. ఫోటోగ్రఫీ కార్యాలయం వల్ల ఈ ప్రాంత ప్రజలకు మంచి ఫోటోగ్రఫీ పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మురళి, అనిల్, శ్యామ్, బాలాజి, చైతన్య, రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అధునాతన హంగులతో పురపాలన

● సిద్ధమైన నూతన కార్యాలయ భవనం ● సీఎంతో ప్రారంభించాలని సంకల్పం ● అన్ని శాఖలకు వసతులు



చైర్మన్ పోడియం



కౌన్సిల్‌హాల్‌కు వెళ్లే మెట్లు

(ఆంధ్రజ్యోతి, గుడివాడ)

పురపాలనను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కొనసాగించేందుకు వీలుగా మున్సిపాలిటి నూతన కార్యాలయ భవనం సర్వాంగసుందరంగా సిద్ధమైంది. మూడు అంతస్థుల భవనంలో పాలనాపరమైన అంశాలకు సంబంధించి అన్ని వసతులు ఏర్పాటు చేసి ఆయా శాఖలకు కేటాయించేందుకు రంగం సిద్ధం చేశారు. రూ. 3.50 కోటతో భవనాన్ని పూర్తిచేశారు. ఇందులో రూ.2.50 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం, ప్రహరీ, టైల్స్‌లను ఏర్పాటుచేశారు. మిగతా కోటి రూపాయలతో అధునాతనంగా చాంబర్‌లను రూపొందించారు. కౌన్సిల్‌హాల్, చైర్మన్, కమిషనర్, ఎంఈ కార్యాలయాలకు ఏసీ సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన సందర్భంగా వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేశారు.

సమావేశ మందిరానికి సౌకర్యాలు....

చైర్మన్ పోడియం, సభ్యుల ఐదు వరుసలలో 50 మందికి అనుకూలంగా కుర్చీలు, టేబుళ్ళు ఏర్పాటు చేశారు. ప్రతి ఇద్దరికి ఒక్కో మైక్‌చొప్పున అందుబాటులో ఉంచారు. అలాగే మున్సిపాలిటి లోని పట్టణ ప్రణాళికా శాఖ, రెవెన్యూ, ఇంజనీరింగ్, విభాగాలతోపాటు మెప్మా, మేనేజర్ తదితర శాఖలకు కూడా ప్రత్యేక రూమ్‌లను కేటాయించారు. పాలనాపరమైన రికార్డులను భద్రపరిచేందుకు పటిష్ట బందోబస్తుతో గదులను నిర్మించారు. ఇంటర్ టాయిలెట్‌లు, తాగునీటి సౌకర్యం కల్పించారు.

ఆహ్లాదకరంగా.....

కార్యాలయ ఆవరణలో గ్లీనరీ ఏర్పాటు చేశారు. కార్యాలయం ముందు రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించారు. నిన్న మొన్నటిదాకా ఆక్రమణలకు గురైన ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు. ఇక్కడున్న 43 మంది అక్రమణదారులకు వేరే చోట స్థలాలు కేటాయించి పట్టాలిచ్చారు. మొత్తం మీద నూతన మున్సిపల్ కార్యాలయం సౌకర్యాల పరంగా ఆధునీకత సంతరించుకుంది. పరిసరాలు కూడా ఆహ్లాదకరంగా రూపొందించారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభించేందుకు పాలకవర్గం కసరత్తు చేస్తోంది.

సురక్షిత మంచినీటి పథకాలతో

నీటి కాలుష్యానికి చెక్: రావి

నందివాడ: గ్రామాల్లో సురక్షిత మంచినీటి పథకాలను ఏర్పాటు చేయడం ద్వారా నీటి కాలుష్యాన్ని అరికట్టవచ్చని గుడివాడ టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని ఇలపర్రు శివారు ఎల్.ఎన్.పురంలో పునరుద్ధరించిన సురక్షిత మంచినీటి పథకాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దం క్రితం ఏర్పాటు చేసిన ఓజోన్ మంచినీటి పథకం పనికి రాకుండా పోయిందన్నారు. పంచాయతీవారు దీనిని పునరుద్ధరించడం అభినందనీయమన్నారు.

తూర్పు కృష్ణా డెల్టా చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) మాట్లాడుతూ ప్రతి గ్రామానికి సురక్షిత మంచినీటి పథకాలను అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు అందిస్తే మేలు చేకూరు తుం దన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఆరెకపూడి రామశాస్త్రి, మండల డీసీ ఉపాధ్యక్షుడు యల మంచిలి సతీష్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు సువారి వెంకట రంగారావు, సర్పంచ్ నానుపాత్రుని సత్యవతి, గ్రామ పార్టీ ప్రముఖులు తమ్మినేని రోమేశ్వరరావు, దానేని సన్యాసిరావు, నానుపాత్రుని సత్యనారాయణ, సింగ వరపు బాబురావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై పట్టు అవసరం

గుడివాడ (రాజేంద్రనగర్): ప్రతి విద్యార్థి ఆంగ్లభాషపై పట్టు సాధించడం అవసరమని రవీంద్రభారతి ప్రిన్సిపాల్ జి. చిత్ర అన్నారు. స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చిన్న వయస్సులోనే ఆంగ్ల భాషను మాట్లాడే సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. నేడు ఆంగ్ల భాషలో ప్రావీణ్యం కలవారికే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆంగ్లభాషలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సుమాకిరణ్, ఏజీఎం జి. శ్రీకాంత్, ఐఐటి ఇన్‌చార్జి యు. రాము తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54	క్యారెట్	58	గోరుచిక్కుడు	26	చేమదుంప	24
వంకాయ	14	బంగాళాదుంప	13	దోస	14	కంద	28
బీర	18	ఉల్లిపాయలు	13	చిక్కుళ్ళు	32	బీట్‌రూట్	30
బెండ	18					కీరదోస	28
దొండ	20					బీన్స్	56
కాకర	20					కాప్సికం	48
మిర్చి	26						

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: గౌతమ్ నంద
నటరాజ్ ఏసీ	: ఫిదా
సాయికృప	: నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,670 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,280 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.39,700 (కేజీ)

డ్రైనేజీ అస్తవ్యస్తం-రోడ్లు ధ్వంసం

సిమెంట్ రోడ్లు ఉన్నా ఫలితం శూన్యం



రేణుకమ్మ, విజయ రాజరాజేశ్వరీ అమ్మవార్ల ఆలయాల వద్ద తటాకాన్ని తలపిస్తున్న రోడ్డు



చెరువుకట్ట ఆంజనేయస్వామి గుడి వెళ్లే దారిలో కల్వర్టుపై నిలిచిన నీరు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణంలో చెరువుబజార్‌లో సరైన డ్రైనేజి వ్యవస్థ లేక రోడ్డు మీద వర్షపునీరు నిలిచిపోయి రోడ్లు ధ్వంసమవుతున్నాయి. పేరుకు సిమెంటు రోడ్లు ఉన్నా అవి వర్షం పడితే నీరు నిలబడి తటాకాలుగా మారటమేకాక, రోడ్లు పాడైపోతున్నాయి. స్థానిక రేణుక పరమేశ్వరి దేవస్థానం వద్ద, విజయ రాజరాజేశ్వరి దేవస్థానం వద్ద, చెరువుకట్ట మీద ఆంజనేయస్వామి దేవస్థానానికి వెళ్లే రోడ్డులో నిర్మించిన బ్రిడ్జి మీద కూడా వర్షపునీరు ఆగుతుంది. ఈ రోడ్డుకు ఇసుక ట్రాక్టర్ల రద్దీ అధికంగా ఉండటం, మినీబైపాస్ రోడ్డు నుంచి పట్టణంలో పాతపేటకు వెళ్లేందుకు దగ్గర దారి కావటం, రోడ్డు మూలమలుపు కావటంతో రోడ్లు నామరూపాల్లేకుండా పోయాయి. దేవస్థానాల రోడ్లు కావటంతో భక్తులు రాకపోకలు, పాతపేట, యర్రయ్య బజార్, బంగారుపేట, చెరువు బజార్‌ల నివాసితులకు మినీబైపాస్ నుంచి బస్టాండ్ సెంటర్, రైతుబజార్లకు రావాలంటే సమీప దారి కావటంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. అధికారులు ఆ ప్రాంతాల్లో డ్రైనేజి వ్యవస్థను అభివృద్ధి పరిచి రోడ్డు మీద వర్షపునీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

షాదీఖానాలో చెప్పుల వ్యాపారమా!

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మదార్ అభ్యంతరం



మాట్లాడుతున్న వైసీపీ నేత మదార్

జగ్గయ్యపేట: ముస్లింలు పరమ పవిత్రంగా భావించే షాదీఖానా/ ఉర్దూఘర్‌లో చెప్పుల వ్యాపారానికి అనుమతి ఇవ్వటం దారుణమని జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి, జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ సభ్యుడు మదార్‌సాహెబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోర్డు నిబంధనల ప్రకారం షాదీఖానాలను వ్యాపార సంస్థలకు అద్దెకు ఇవ్వకూడదని, కాని అధికారులు ఇష్టారాజ్యంగా చెప్పుల వ్యాపారానికి ఇచ్చారని చెప్పారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు షాదీఖానా అభివృద్ధి పట్టటంలేదని విమర్శించారు.

వైసీపీ కార్యాలయంలో ఉదయభాను పుట్టినరోజు



కేక్‌కట్ చేస్తున్న మైనార్టీనేత బాబు సాహెబ్, మాదిరాజు కేశవరావు

జగ్గయ్యపేట: వైసీపీ పట్టణ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్ కార్యాలయంలో రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను పుట్టిన రోజును ముఖ్య నేతలు నిర్వహించారు. మైనార్టీ నేత బాబుసాహెబ్, మాదిరాజు కేశవరావు, తుమ్మల ప్రభాకర్ తదితరులు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. జగదీష్‌తో పాటు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వి.మనోహర్, పండరీనాథ్, బూడిద నరసింహారావులు పాల్గొన్నారు.

పింగళికి 'భారతరత్న' ఇవ్వాలి

జగ్గయ్యపేట: భారతదేశ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని అమరజీవి సేవాసమితి అధ్యక్షుడు, 11వ వార్డు కౌన్సిలర్ చారుగుండ్ల కొండా డిమాండ్ చేశారు. బుధవారం పింగళి వెంకయ్య జయంతిని యువజనసంఘ కార్యాలయం వద్ద నిర్వహించారు. వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నేత కొత్తా పురుషోత్తం, సన్నె రామారావు, రమేష్, సురేష్, నోముల శివకుమార్, అప్పన జగన్నాధం, సీఎస్సార్ ప్రసాద్, వరగాని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పింగళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చారుగుండ్ల కొండా తదితరులు

తల్లిపాలు తాగితే పిల్లల్లో చురుకుదనం



తల్లిపాల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఎం ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి రమ్యకృష్ణ

జగ్గయ్యపేట: పుట్టగానే తల్లి పాలు తాగిన పిల్లలు ఇతర పిల్లల కంటే చురుకుగా ఉంటారని, బుద్ధిబలం అధికంగా ఉంటుందని సీఎం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె.రమ్యకృష్ణ చెప్పారు. స్థానిక కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్వ భారతి కళాశాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ శిశువుకు ఆర్నెల్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు ఇవ్వాలని చెప్పారు. కర్లపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏటా 26 మిలియన్ల పిల్లలు పుడుతుంటే వారిలో 58శాతం మంది కూడా తల్లిపాల తాగేందుకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెప్మా సీవో కవిత తదితరులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమతో మహిళలకు ఉజ్వల భవిష్యత్



పాల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించి విక్రేతకు అందజేస్తున్న మాజీ మంత్రి నెట్టెం



పాలవిక్రయ కేంద్రంలో పూజలు చేస్తున్న కౌన్సిలర్ చిన్నా

జగ్గయ్యపేట: పట్టణంలో మహిళా రైతు కన్నెబోయిన రామలక్ష్మీ యాదవ్ ఏర్పాటు చేసిన గోపాలకృష్ణ గోకులం ఆగ్రిఫామ్స్ పాల విక్రయ కేంద్రాన్ని స్థానిక కమలా సెంటర్‌లో మాజీమంత్రి నెట్టెం రఘురామ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నెట్టెం మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్ ఉన్న పాడి పరిశ్రమలో మహిళలు రాణించే అవకాశం ఉందని చెప్పారు.

స్థానికంగా ముర్రా జాతి గేదెలను పెంచుతు పాల విక్రయాన్ని చేపట్టినందుకు రామలక్ష్మిని అభినందించారు. ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయంశక్తితో, పలువురికి ఉపాధి కల్పించే రంగాన్ని ఎన్నుకున్నందుకు ప్రశంసించారు. ఆమెను ప్రోత్సహిస్తున్న భర్త రామ్‌ప్రసాద్, తండ్రి తూమాటి వెంకన్నలను అభినందించారు. ఆగ్రిఫామ్స్ అధినేత రామలక్ష్మి మాట్లాడుతూ మొదట్నుంచి పశుపోషణపై ఆసక్తి ఉందని, దానినే ఉపాధిగా ఎంచుకున్నానని చెప్పారు.

కార్యక్రమలో ఆరో వార్డు కౌన్సిలర్ ఇంటూరి చిన్నా, చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రతినిధి మానేపల్లి నాగబ్రహ్మం, డాక్టర్ శ్రీధర్, శ్రీనునాయక్, తూమాటి వెంకన్న, శ్రీరాం కాంతారావు, ధరణికోట వెంకటరమణ, యార్డు డైరెక్టర్ నూకల బాలకృష్ణ, ఎస్‌బీఐ మేనేజర్ నాగబాబు, పేరం వెంకటేశ్వర్లు, లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్ శ్రీనివాస్, కన్నెబోయిన రాధాకృష్ణ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కోనేరును శుభ్రం చేసిన ఆలయ సిబ్బంది

తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి దేవాలయంలోని కోనేరును ఆలయ అధికారులు యుద్ధప్రాతిపదికన శుభ్రం చేశారు. బుధవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన 'పాచిపట్టిన కోనేటి నీరు' కథనంపై స్పందించిన కార్యనిర్వాహణాధికారి మోటార్‌లను ఏర్పాటు చేసి నీటిని తోడివేశారు. కోనేరును పరిశుభ్రం చేసి సున్నంతో వెల్లవేసిన తరువాత మంచినీటితో నింపుతామని ఆలయ అధికారులు తెలిపారు.

- జగ్గయ్యపేటరూరల్

అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

సినిమాలు

కమల	: గౌతమ్ నంద
నటరాజ్ ఏసీ	: ఫిదా
సాయికృప	: నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,670 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,280 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.39,700 (కేజీ)

షాదీఖానాలో చెప్పుల వ్యాపారమా!

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మదార్ అభ్యంతరం

జగ్గయ్యపేట: ముస్లింలు పరమ పవిత్రంగా భావించే షాదీఖానా/ ఉర్దూఘర్‌లో చెప్పుల వ్యాపారానికి అనుమతి ఇవ్వటం దారుణమని జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి, జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ సభ్యుడు మదార్‌సాహెబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోర్డు నిబంధనల ప్రకారం షాధీఖానాలను వ్యాపార సంస్థలకు అద్దెకు ఇవ్వకూడదని, కాని అధికారులు ఇష్టారాజ్యంగా చెప్పుల వ్యాపారానికి ఇచ్చారని చెప్పారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు షాదీఖానా అభివృద్ధి పట్టటంలేదని విమర్శించారు.


మాట్లాడుతున్న వైసీపీ నేత మదార్

వైసీపీ కార్యాలయంలో ఉదయభాను పుట్టినరోజు


కేక్‌కట్ చేస్తున్న మైనార్టీనేత బాబు సాహెబ్, మాదిరాజు కేశవరావు

జగ్గయ్యపేట: వైసీపీ పట్టణ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్ కార్యాలయంలో రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను పుట్టినరోజును ముఖ్య నేతలు నిర్వహించారు. మైనార్టీ నేత బాబుసాహెమ్, మాదిరాజు కేశవరావు, తుమ్మల ప్రభాకర్ తదితరులు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. జగదీష్‌తో పాటు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వి.మనోహర్, పండరీనాథ్, బూడిద నరసింహారావులు పాల్గొన్నారు.

పింగళికి 'భారతరత్న' ఇవ్వాలి

జగ్గయ్యపేట: భారతదేశ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని అమరజీవి సేవాసమితి అధ్యక్షుడు, 11వ వార్డు కౌన్సిలర్ చారుగుండ్ల కొండా డిమాండ్ చేశారు. బుధవారం పింగళి వెంకయ్య జయంతిని యువజనసంఘ కార్యాలయం వద్ద నిర్వహించారు. వెంకయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నేత కొత్తా పురుషోత్తం, సన్నె రామారావు, రమేష్, సురేష్, నోముల శివకుమార్, అప్పన జగన్నాధం, సీఎస్సార్ ప్రసాద్, వరగాని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


పింగళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చారుగుండ్ల కొండా తదితరులు

డ్రైనేజీ అస్తవ్యస్తం-రోడ్లు ధ్వంసం

సిమెంట్ రోడ్లు ఉన్నా ఫలితం శూన్యం


రేణుకమ్మ, విజయ రాజరాజేశ్వరీ అమ్మవార్ల ఆలయాల వద్ద తటాకాన్ని తలపిస్తున్న రోడ్డు


చెరువుకట్ట ఆంజనేయస్వామి గుడి వెళ్లే దారిలో కల్వర్టుపై నిలిచిన నీరు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణంలో చెరువుబజార్‌లో సరైన డ్రైనేజి వ్యవస్థ లేక రోడ్ల మీద వర్షపునీరు నిలిచిపోయి రోడ్లు ధ్వంసమవుతున్నాయి. పేరుకు సిమెంటు రోడ్లు ఉన్నా అవి వర్షం పడితే నీరు నిలబడి తటాకాలుగా మారటమేకాక, రోడ్లు పాడైపోతున్నాయి. స్థానిక రేణుక పరమేశ్వరి దేవస్థానం వద్ద, విజయ రాజరాజేశ్వరి దేవస్థానం వద్ద, చెరువుకట్ట మీద ఆంజనేయస్వామి దేవస్థానానికి వెళ్లే రోడ్డులో నిర్మించిన బ్రిడ్జి మీద కూడా వర్షపునీరు ఆగుతుంది. ఈ రోడ్డుకు ఇసుక ట్రాక్టర్ల రద్దీ అధికంగా ఉండటం, మినీబైపాస్ రోడ్డు నుంచి పట్టణంలో పాతపేటకు వెళ్లేందుకు దగ్గర దారి కావటం, రోడ్డు మూలమలుపు కావటంతో రోడ్లు నామరూపాల్లేకుండా పోయాయి. దేవస్థానాల రోడ్లు కావటంతో భక్తులు రాకపోకలు, పాతపేట, యర్రయ్య బజార్, బంగారుపేట, చెరువు బజార్‌ల నివాసితులకు మినీబైపాస్ నుంచి బస్టాండ్ సెంటర్, రైతుబజార్లకు రావాలంటే సమీప దారి కావటంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. అధికారులు ఆ ప్రాంతాల్లో డ్రైనేజి వ్యవస్థను అభివృద్ధి పరిచి రోడ్డు మీద వర్షపునీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

తల్లిపాలు తాగితే పిల్లల్లో చురుకుదనం



తల్లిపాల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఎం ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి రమ్యకృష్ణ

జగ్గయ్యపేట: పుట్టగానే తల్లి పాలు తాగిన పిల్లలు ఇతర పిల్లల కంటే చురుకుగా ఉంటారని, బుద్ధిబలం అధికంగా ఉంటుందని సీఎం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె.రమ్యకృష్ణ చెప్పారు. స్థానిక కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్వ భారతి కళాశాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ శిశువుకు ఆర్నెల్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు ఇవ్వాలని చెప్పారు. కర్లపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏటా 26 మిలియన్ల పిల్లలు పుడుతుంటే వారిలో 58శాతం మంది కూడా తల్లిపాల తాగేందుకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెప్మా సీవో కవిత తదితరులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమతో మహిళలకు ఉజ్వల భవిష్యత్


పాల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించి విక్రేతకు అందజేస్తున్న మాజీ మంత్రి నెట్టెం


పాలవిక్రయ కేంద్రంలో పూజలు చేస్తున్న కౌన్సిలర్ చిన్నా

జగ్గయ్యపేట: పట్టణంలో మహిళా రైతు కన్నెబోయిన రామలక్ష్మీ యాదవ్ ఏర్పాటు చేసిన గోపాలకృష్ణ గోకులం ఆగ్రిఫామ్స్ పాల విక్రయ కేంద్రాన్ని స్థానిక కమలా సెంటర్‌లో మాజీమంత్రి నెట్టెం రఘురామ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నెట్టెం మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్ ఉన్న పాడి పరిశ్రమలో మహిళలు రాణించే అవకాశం ఉందని చెప్పారు.

స్థానికంగా ముర్రా జాతి గేదెలను పెంచుతు పాల విక్రయాన్ని చేపట్టినందుకు రామలక్ష్మిని అభినందించారు. ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయంశక్తితో, పలువురికి ఉపాధి కల్పించే రంగాన్ని ఎన్నుకున్నందుకు ప్రశంసించారు. ఆమెను ప్రోత్సహిస్తున్న భర్త రామ్‌ప్రసాద్, తండ్రి తూమాటి వెంకన్నలను అభినందించారు. ఆగ్రిఫామ్స్ అధినేత రామలక్ష్మి మాట్లాడుతూ మొదట్నుంచి పశుపోషణపై ఆసక్తి ఉందని, దానినే ఉపాధిగా ఎంచుకున్నానని చెప్పారు.

కార్యక్రమలో ఆరో వార్డు కౌన్సిలర్ ఇంటూరి చిన్నా, చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రతినిధి మానేపల్లి నాగబ్రహ్మం, డాక్టర్ శ్రీధర్, శ్రీనునాయక్, తూమాటి వెంకన్న, శ్రీరాం కాంతారావు, ధరణికోట వెంకటరమణ, యార్డు డైరెక్టర్ నూకల బాలకృష్ణ, ఎస్‌బీఐ మేనేజర్ నాగబాబు, పేరం వెంకటేశ్వర్లు, లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్ శ్రీనివాస్, కన్నెబోయిన రాధాకృష్ణ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కోనేరును శుభ్రం చేసిన ఆలయ సిబ్బంది

తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి దేవాలయంలోని కోనేరును ఆలయ అధికారులు యుద్ధప్రాతిపదికన శుభ్రం చేశారు. బుధవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన 'పాచిపట్టిన కోనేటి నీరు' కథనంపై స్పందించిన కార్యనిర్వాహణాధికారి మోటార్‌లను ఏర్పాటు చేసి నీటిని తోడివేశారు. కోనేరును పరిశుభ్రం చేసి సున్నంతో వెల్లవేసిన తరువాత మంచినీటితో నింపుతామని ఆలయ అధికారులు తెలిపారు.

- జగ్గయ్యపేటరూరల్

వికలాంగుడిని... పింఛన్ ఇప్పించండి సారూ...

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు సత్రం సెంటర్‌కు చెందిన తమ్మిశెట్టి ఆంజనేయలు అను వికలాంగుడు తనకు పింఛను, ఇళ్లు, స్థలం మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌కు విజ్ఞప్తి చేశారు. ఇటీవల తాను కూలీ పనుల నిమిత్తం హైదరాబాద్ వెళ్లగా అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. తనకు ఇళ్లు, స్థలం లేవని, పింఛను కూడా మంజూరు కాలేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ వికలాంగుడు ఆంజనేయులు, భార్య మన్మెమ్మలు ఎమ్మెల్యేను వేడుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పనిసరిగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 3వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 3వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - ఫిదా
తిరుమల -గౌతమ్‌నంద
సత్యనారాయణ - వాసుకి
మినీసత్యనారాయణ -మాయామాల్

అంతర్ పంటల సాగుపై ఆసక్తి

- మామిడిలో వరి, పామాయిల్లో మొక్కజొన్న, పత్తి, కంది సాగు
- రైతులకు అధిక లాభాలు
- వరిసాగుతో మామిడిలో ముందస్తు కాపు

(చాట్రాయి)

చాట్రాయి మండలంలో రైతులు అంతర్‌పంటల సాగుచేస్తూ లాభాలు పొందుతున్నారు. గత కొన్నేళ్ళనుంచి వ్యవసాయశాఖ అధికారులు అంతర్‌పంటల సాగువల్ల వచ్చేఫలితాల గురించి విస్తృతప్రచారం చేస్తుండటంతో రైతుల్లో ఆసక్తి పెరిగింది. మామిడిలో వరి, పామాయిల్లో మొక్కజొన్న, పత్తి, కంది మొదలైన పంటలు సాగుచేస్తున్నారు. మామిడిలో మడికట్టుకట్టి వరిసాగుచేయటం వల్ల మామిడి చెట్లు ముందుగానే కాపుకువచ్చి రైతులకు మంచి లాభాలు వస్తున్నాయి. ముందుగా మార్కెట్లోకి వచ్చిన మామిడికాయలు టన్ను రూ.50వేల నుంచి రూ.70వేలకు అమ్ముడుపోతుండటంతో రైతులు మామిడిలో వరిసాగుకు మొగ్గుచూపుతున్నారు. కూలీల కొరత కారణంగా చాలామంది రైతులు పామాయిల్ మొక్కలు నాటుతున్నారు. పామాయిల్ మొక్కలు నాటిన తరువాత 5,6ఏళ్ళపాటు మొక్కజొన్న సాగుచేస్తున్నారు. మొక్కజొన్న సాగువల్ల ఫామాయిల్ కూడా ఏపుగా పెరిగి, త్వరగా కాపుకువస్తున్నదని రైతులు అంటున్నారు. పత్తిలో కందిసాగుతో కూడా లాభాలు పొందుతున్నారు.



బూరగ్గూడెంలో పామాయిల్‌తోటలో మొక్కజొన్న సాగు



ప్రీస్కూల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌అప్పారావు

ప్రీస్కూల్స్ ప్రారంభం

నూజివీడు: ప్రైవేట్, కార్పొరేట్ ప్రీస్కూళ్ళకు దీటుగా మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలోని ప్రీస్కూళ్ళను తయారుచేయాలని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్‌అప్పారావు అన్నారు. బుధవారం నూజివీడు 2వ వార్డులో, అజరయ్యపేటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రీస్కూళ్ళను లాంఛనంగా జ్యోతిప్రజ్వలచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ పరిధిలో చిన్నారులకు ప్లేస్కూళ్ళను ఏర్పాటుచేయటం వారి మానసిక, సమగ్రాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బసవారేవతి, కమిషనర్ మల్లిఖార్జున్‌రావు, అసిస్టెంట్ సీడీపీవోభానుమతి, ముస్లీమ్ మతపెద్దలడీఈ పోలీస్‌పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

నూజివీడు టౌన్:అంగన్‌వాడీలక్ష్యానికి విరుద్ధంగాఅంగన్‌వాడీ సెంటర్లను కుదించాలని నిర్ణయాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నూజివీడు మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. మున్సిపల్ పట్టణాల్లో మొత్తం 3,126 అంగన్‌వాడీకేంద్రాలు ఉండగా, వాటిని 1026 కేంద్రాలకు కుదించాలని ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించాలని ఈ సందర్భంగా సీఐటీయూ నూజివీడు పట్టణకార్యదర్శి జి.రాజు డిమాండ్ చేశారు. ప్రస్తుతం 2060 కేంద్రాలను కుదించటం వల్ల ఆయా ప్రాంతాల్లో గర్భిణిలు, బాలింతలకు అంగన్‌వాడీసేవలు మరింత దూరమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రిష్టియానమ్మ, ఆర్.మరియదాసు, ఆ దిలక్ష్మి, మార్తమ్మ, మణిమ్మ, దుర్గ, అనురాధ, జ్యోతి పాల్గొన్నారు.



గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతకు నిరసన

నూజివీడు టౌన్: గ్యాస్‌పై సబ్సిడీని ఉపసంహరించేవిధంగా కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నూజివీడు చిన్నగాంధీబొమ్మ సెంటర్‌వద్ద ధర్నా నిర్వహించారు. పేదలపక్షపాతిఅని మోదీని పేర్కొంటుంటే ప్రధాని పేదలపై సబ్సిడీలు ఎత్తివేస్తూ మోయలేని భారాన్ని మోపుతున్నారన్నారు. ఈ సందర్భంగా గ్యాస్‌బండలను భుజాలమీద మోస్తూ తమనిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జి.రాజు, ఆర్.మరియదాసు, పి.కమల తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతుల పంటరుణాల మంజూరుకు ప్రణాళిక

ముసునూరు: అర్హులైన కౌలురైతులకు కోఆపరేటివ్ సొసైటీల ద్వారా పంటరుణాలు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధంచేస్తున్నట్లు నూజివీడు డివిజన్ కోఆపరేటివ్‌సొసైటీ అధికారి సి.హెచ్. శైలజ అన్నారు. బుధవారం ముసునూరు సొసైటీలోమండలంలోని అన్నిసొసైటీల అధ్యక్షులు, సెక్రటరీలతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలురైతు గుర్తింపు కార్డులను అర్హతలేని రైతులు కూడా తీసుకుంటున్నారన్నారు. నిజమైన కౌలురైతుల జాబితాను తయారుచేయాలని సొసైటీ అధ్యక్షులకు, సెక్రటరీలకు సూచించారు. ఈ జాబితా ప్రకారమే కౌలురైతులకు సొసైటీల ద్వారా రుణాలు అందించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరితగతిన నిజమైన కౌలురైతుల సమగ్రజాబితాను తయారుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకుమేనేజరు టి.శ్రీనివాసరావు, ఆయాగ్రామాల సొసైటీ అధ్యక్షులు, కోఆపరేటివ్‌సొసైటీల సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సి.హెచ్.శైలజ

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

నూజివీడు రూరల్: మండలంలోని కండ్రిక గొల్లగూడెం, కొన్నంగుంట, రామన్నగూడెం, అన్నవరం, సిద్ధార్థనగర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎఎం సహాయనిధినుంచి వచ్చిన రూ.1,45,000 చెక్కులను అందజేశారు. టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షుడు పొట్లూరిసత్యనారాయణ, జిల్లాఎస్టీసెల్ అధ్యక్షుడు బాణావతుభద్రు, జిల్లాపార్టీ కార్యదర్శి అబీద్‌హుసేన్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులను అందిస్తున్న ముద్దరబోయిన

నివేశన గృహాల లబ్ధిదారుల ఎంపిక

నూజివీడు రూరల్: మండలంలోని పలుగ్రామాల్లో గృహనిర్మాణాలకోసం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఎంపీడీవో ఆధ్వర్యంలో యనమదల, బత్తులవారిగూడెం, సుంకొల్లు, వెంకటాయపాలెం గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇటీవల ప్రజాసాధికారిత సర్వేలో గృహనిర్మాణం కోసం నివేశనా స్థలాలు లేని లబ్ధిదారుల జాబితా తయారుచేసినట్లు చెప్పారు. దీని ఆధారంగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, అర్హులను గుర్తించడంతో పాటు అనర్హులను తీసివేస్తున్నట్లు తెలిపారు. యనమదల్లో 305మందికి గాను 294మంది అర్హులు కాగా, 11మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. బత్తులవారిగూడెం గ్రామాల్లో 327మందికి గాను 314మందిని అర్హులుగా, 13మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. సుంకొల్లులో 313మందికి గాను 289మందినిఅర్హులుగా, 24మందిని అనర్హులుగా గుర్తించడంతో పాటు వెంకటాయపాలెంలో 274మందికి గాను, 244మందిని అర్హులుగా, 30మందిని అనర్హులుగా ప్రకటించామన్నారు.ఈ జాబితాను సంబంధిత అధికారులకు అందజేసి గృహనిర్మాణరుణాల కోసం ఆన్‌లైన్ చేస్తామన్నారు.



లబ్ధిదారుల జాబితాను వినిపిస్తున్న ఎంపీడీవో అనురాధ

ఇంటర్వ్యూ

ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు

ఈవోపీఆర్డీ సుధాకర్‌రావు

(చాట్రాయి)



ప్రశ్న: తాగునీరు కలుషితం కాకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: అన్నిగ్రామాల్లో రక్షిత పథకం ట్యాంకుశుభ్రంచేసి నీటిని క్లోరినేషన్ చేయించే కార్యక్రమం చేపట్టాం. చివరి కుళాయిదగ్గర కూడా క్లోరినేషన్ తగిన మోతాదులో ఉండాలని నిర్దేశించాం.

ప్రశ్న: పారిశుధ్యం చర్యలు అమలు జరుగుతున్నాయా?

జ: డ్రెయిన్ల పూడికతీత, నివాస ప్రాంతాల్లో మురుగునీరు తొలగింపు, దోమల మందు పిచికారి, బ్లీచింగ్, సున్నం చల్లించాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించాం.

ప్రశ్న: ప్రీస్‌సర్వే ఎంతవరకు వచ్చింది?

జ: ప్రభుత్వం ఆదేశాలప్రకారం అన్నిగ్రామాల్లో ప్రీస్ సర్వే కిందఅన్నిగృహాలు జియోట్యాగింగ్ చేయాలి, మండలంలో 18 గ్రామపంచాయతీలకు 12 గ్రామాల్లో సర్వే మొదలైంది. ఈ సర్వేని స్మార్ట్‌ఫోన్‌లు కలిగిన యువకులతో సర్వేచేయించి, పంచాయతీసాధారణ నిధులనుంచి రెమ్యునరేషన్ చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించింది.

వృద్ధాశ్రమానికి ఆర్థిక సాయం

విస్సన్నపేట: విస్సన్నపేటలో డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ వృద్ధాశ్రమానికి స్థానిక తిరుపతమ్మపేటలోని ప్రభుత్వపాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందజేశారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు కె.నాగరాజుకు రూ.2వేలు నగదును అందజేశారు. ఉపాధ్యా యులు బి.వి.రా మారావు, అంగన్‌వాడీ టీచర్‌జ్యోతి, టీడీపీ పట్టణపార్టీ అధ్యక్షుడు ఆకు లరాధాకృష్ణ, మండల టీడీపీ అధికార ప్రతినిధి అనసాని లాలయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు కె.రంగారావు, పట్టణ కార్యదర్శి రామినేని రామారావు, మాజీవార్డుసభ్యులు కృష్ణారావు పాల్గొన్నారు.

ఎమ్మార్ అప్పారావుకాలనీలో ఖాళీస్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో

నూజివీడు టౌన్: నూజివీడు ఎమ్మార్అప్పారావు కాలనీలో ఇందిరమ్మ మూడుఫేజ్‌ల్లోనూ మంజూరుచేసిన నివేశనాస్థలాల్లో నిర్మాణాలు పూర్తికాగా మిగిలిన భూమి ఎంత ఉందో సర్వేచేయాలని ఆర్డీవో సి.హెచ్. రంగయ్య ఆదేశించారు. బుధవారం ఎమ్మార్అప్పారావు కాలనీలో నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌రావు, తహసీల్దార్ వనజాక్షి, వీఆర్వోలు రమేష్, రవి, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

చెరువులను తలపిస్తున్న రహదారులు



రమణక్కపేటలో ఇంట్లోకి చేరిన వర్షపునీరు



చిన్నపాటి చెరువును తలపిస్తున్న అంతర్గత రహదారి

- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పూజ్యం
- డ్రెయినేజీ వ్యవస్థ లేక ఇళ్లల్లోకి వర్షపు నీరు
- మొక్కుబడిగా పారిశుధ్య వారోత్సవాలు
- అడుగడుగునా అపరిశుభ్రత
- ప్రజలకు నరకం
- ముసునూరు మండలంలో దుస్థితి

(ముసునూరు)

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాదిరూపాయల నిధులు మంజూరుచేస్తుండగా, అవి క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదు. గ్రామాల్లో మౌలికసదుపాయాలు కల్పించాల్సిన అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యహరించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం మండలంలో కురిసిన ఒకమోస్తారు వర్షానికే గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో రహదారులపైనే నీరుప్రవహించడంతో పాటు అంతర్గత రహదారులు బురదకూపంగా మారాయి. రమణక్కపేటలో 8వ వార్డులో అంతర్గత రహదారులకు ఇరువైపులావున్న డ్రెయినేజీలు పూడుకుపోవడంతో వర్షపునీరు పలుఇళ్ళలోకి చేరింది. దీంతో గృహాల్లోనివాసం ఉంటున్నవారు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. అలాగే గ్రామంలోని పలుకాలనీల్లో అంతర్గత రహదారులు అభివృద్ధికి నోచుకోకపోవడంతో చిన్నపాటి చెరువును తలపించే విధంగా వర్షపునీరు రహదారుల పై చేరింది. అదేవిధంగా వీధిలైట్లు, తాగునీరు తదితర సమస్యలతో గ్రామస్థులు కొట్టుమిట్టాడుతున్నారు. 14వ ఆర్థికసంఘం నుంచి గ్రామాల్లో మౌలికసదుపాయాల కల్పనకు నిధులు మంజూరవుతున్నా అధికారులు, సర్పంచ్‌లు, గ్రామాల్లోవున్న సమస్యల పై దృష్టిసారించకపోవడంతో ఇలాంటి దుస్థితి నెలకొంటోందని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యవారోత్సవాలంటూ గ్రామాల్లో పారిశుధ్య మెరుగుకు అధికారులు చేపడుతున్న కార్యక్రమాలు, తూతూమంత్రంగా సాగుతున్నాయని పలుగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో అపరిశుభ్రత తాండవం చేస్తుండటంతో పలు గ్రామాల్లో ప్రజలు సీజనల్‌వ్యాధుల బారినపడాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనాగ్రామాల్లో మౌలికసదుపాయాల కల్పనతో పారిశుధ్య మెరుగుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండలప్రాంత ప్రజలు కోరుతున్నారు.



ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో, డీఎస్పీ, టీడీపీ నాయకులు

సీఎం శంకుస్థాపన స్థలం పరిశీలన

విస్సన్నపేట: ఈనెల 3వ వారంలో ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు విస్సన్నపేట వద్ద ఎన్ఎస్పీ కాలువ వద్ద చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను మూడోజోన్‌కు తరలించే కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తారని విస్సన్నపేట మండల టీడీపీ అధ్యక్షులు నెక్కళపుశ్రీనివాసరావు (డాబాశ్రీను) తెలిపారు. ఎంతోకాలంగా నీటిఎద్దడితో కొట్టుమిట్టాడుతున్న మూడోజోన్ పరిధిలోని ప్రజలకు శుభతరుణం రానుందన్నారు. బుధవారం విస్సన్నపేట ఎన్.ఎస్.పి కాలువవద్ద అయ్యప్పస్వామి గుడిపక్కన స్థలాన్ని ఆర్డీవో రంగయ్య, డీఎస్పీ శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా నాయకులు విజయ్‌బాబు, డాబాశ్రీను, విస్సన్నపేట డీసీ ఛైర్మన్ నాదెండ్లచెన్నకేశవరావు (కేశబాబు), పుట్రేల డీసీ ఛైర్మన్ రాయలకిట్టు తదితరులు పరిశీలించారు.

మీ ఇంటికి మీభూమి ఎంతో ఉపయోగకరం

విస్సన్నపేట: రైతులసేవలో రెవెన్యూశాఖ అనేనానుడితోమీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని రెవెన్యూశాఖ చేపట్టిందనిఇది రైతులకు ఎంతో ఉపయోగకరమైన అంశమని నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య తెలిపారు. బుధవారం తాతకుంట్లలో జరిగిన మీ ఇంటికి మీభూమి కార్యక్రమానికి ఆర్డీవో హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలువురు లబ్ధిదారులకు పాస్‌పుస్తకాలు అందజేశారు. 30మంది పాస్‌పుస్తకాల్లో పేర్లుమార్పు, అడంగల్లో పేర్లుమార్పులకు సంబంధించి సమస్యలు తహసీల్దార్ రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రాజ్యలక్ష్మి వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత వీఆర్వోలకు, ఆర్ఐకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్యలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ చిట్టిబాబు పాల్గొన్నారు.



పాస్‌పుస్తకాలు అందిస్తున్న ఆర్డీవో రంగయ్య

చొప్పరమెట్ల గ్రామంలో

ఆగిరిపల్లి: మూడోవిడత మీఇంటికి మీభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం చొప్పరమెట్ల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ సి.హెచ్.ఉమామహేశ్వరరావు ఐదుగురు కౌలురైతులకు ఈ సభలో రుణఅర్హత పత్రాలు పంపిణీ చేశారు. ముగ్గురు రైతులకు ఈ పాస్‌పుస్తకాలు అందించారు. రెవెన్యూ సమస్యల పై అర్జీలు స్వీకరించారు.

జనార్ధనవరం గ్రామంలో

చాట్రాయి: జనార్ధనవరం గ్రామంలో బుధవారం మీఇంటికి మీభూమి గ్రామసభ నిర్వహించారు.భూమిరికార్డుల్లోని తప్పులుసరిదిద్దాలని, రైతులు తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం కు దరఖాస్తులు అందజేశారు.

యల్లాపురంలో

ముసునూరు: యల్లాపురంలో సర్పంచ్ జలగం పద్మజ అధ్యక్షతన బుధవారం మీ ఇంటికిమీభూమిగ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలుసమస్యలపై రైతులనుంచి 34అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ కె.బిసీతారామ్ తెలిపారు.

బీజేపీలో చేరిక

విస్సన్నపేట:కొండపర్వ, మండలంలోని మరికొన్ని గ్రామాలకు చెందిన పలువురు బీజేపీలో బుధవారం చేరినట్లు పార్టీ జాతీయకౌన్సిల్ సభ్యుడు డాక్టర్ జి.వీరభద్రరావు తెలిపారు. మండల కన్వీనర్ జనార్ధన్‌రావు, మైనార్టీమోర్చా జిల్లా అధ్యక్షుడు ఎస్.కె బాజిబాబా, నేతలు మాచిన అరవింద్, ఆడుమల్లి మల్లయ్యస్వామి సమక్షంలో పలువురు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీకండువా కప్పి పార్టీలో చేరిన వారికి సాదరంగా స్వాగతం పలికారు.



బీజేపీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ వీరభద్రరావు

నైపుణ్యం ఉంటేనే పనిలో రాణింపు

చాట్రాయి: నైపుణ్యంఉంటే పనిలో రాణిస్తారని, అన్నిరంగాల కార్మికులు నైపుణ్యం పెంచుకోవడానికి శ్రద్ధవహించాలని సి.డి.ఐ సెంటర్ఇన్‌ఛార్జులు శ్రీకాంత్, లాల్‌బహదూర్ అన్నారు. తుమ్మగూడెంలో మైనార్టీఫైనాన్స్ కార్పొరేషన్, సి.డి.ఐ ఆధ్వర్యంలో జరుగుతున్న తాపీ కార్మికుల శిక్షణలో భాగంగా బుధవారం భవననిర్మాణంలోఫిల్లర్లకు వాడవలసిన ఇనుము, సిమెంట్, ఇసుక పరిమాణాలు పటిష్ఠతకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

ముసునూరు: జాతీయపతాక రూపకర్త పింగళివెంకయ్య జయంతిని చెక్కపల్లి చైతన్య ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాగరాజు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పింగళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌నుకట్‌చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.

సీఎస్ఐ పాఠశాలను పునరుద్ధరించాలి

విస్సన్నపేట: నరసాపురం గ్రామంలో మూసివేసిన సీఎస్ఐ పాఠశాలను తిరిగి పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ కిసాన్‌మహాసభ కార్యదర్శి డి.హరినాథ్, ఐప్వా జిల్లాఅధ్యక్షురాలు మేకలకుమారి, విద్యాశాఖ అధికారులకు తెలిపారు. బుధవారం ఎంఈవో కార్యాలయంలో విద్యాశాఖ అధికారులను కలిసి సమస్యను విన్నవించారు. నరసాపురంలోని 1వ వార్డులో సీఎస్ఐ పాఠశాల మూసివేయటం వల్ల 45మంది విద్యార్థులు కిలోమీటర్నర దూరం నడిచివెళ్ళి విద్యనభ్యసించాల్సి వస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మూసివేయబడిన పాఠశాలను తిరిగి పునరుద్ధరించాలని వీరు విద్యాశాఖ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో వెంకటరత్నంకు వినతిపత్రం అందజేశారు.

రేషన్ డీలర్లకు నోటిఫికేషన్ జారీ

ఆగిరిపల్లి: ఆగిరిపల్లి మండలంలో మూడురేషన్ దుకాణాలకు డీలర్లనియామకానికి నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య నోటిఫికేషన్ జారీచేశారు. ఆగిరిపల్లి, సూరవరం, నూగొండపల్లి గ్రామాల్లో డీలర్లకోసం దరఖాస్తులు ఆహ్వానించారు. ఆగిరిపల్లి రేషన్‌దుకాణం జనరల్ కేటగిరికి, సూరవరం, నూగొండపల్లి దుకాణాలు ఎస్సీ కేటగిరికి కేటాయించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈనెల 10వ తేదీలోపు తమదరఖాస్తులను ఆర్డీవో కార్యాలయంలో అందజేయాలని కోరారు.

నోటుపుస్తకాలు, బ్యాగులు వితరణ

ముసునూరు: చింతలవల్లి పంచాయతీలోని నాలుగు పాఠశాలల్లో 200మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆశాజ్యోతిట్రస్ట్ అధినేత పాలడుగువంశీకృష్ణ వితరణగా అందించిన నోటుపుస్తకాలు, బ్యాగులు, బూట్లను బుధవారం మాజీసొసైటీ అధ్యక్షుడు పాలడుగు నాగేంద్రబాబు, ఎంపీటీసీ సభ్యుడు జి.పంగిడయ్యలతో కలిసి ఎంపీపీ మల్లిపెద్దివిజయ మధుసూద న్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావులు పంపిణీ చేశారు.





చెక్కును అందిస్తున్న అట్లూరి రమేష్

ఎల్‌ఈడీ టీవీలు వితరణ

నూజివీడు టౌన్: నూజివీడుపట్టణంలోని అంగన్‌వాడీ ప్రీస్కూళ్లకు ఉపయుక్తమయ్యేలా ఎల్‌ఈడీ టి.విలను నూజివీడు అట్లూరిరమేష్‌ఛారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో వితరణగా అందించారు. ఈ సందర్భంగా టి.వి కొనుగోళ్ళకు సంబంధించి రూ.14వేల చెక్కును మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌రావుకు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్ష, కార్యదర్శులు అట్లూరి శ్రీనివాసరావు, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి తల్లిదండ్రులకు చెక్కు అందిస్తున్న ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ దాసు


సహ విద్యార్థుల చేయూత


నూజివీడు టౌన్: నూజివీడుట్రిపుల్‌ఐటీలో ప్రమాదవశాత్తూ భవనంపై నుంచి పడి గాయపడిన విద్యార్థికి చేయూతను అందించేందుకు తోటి విద్యార్థులు మేముసైతం అంటూ ముందుకు వచ్చారు. హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడిన విద్యార్థి కిరణ్‌ప్రసాద్‌కు అవసరమయ్యే వైద్యఖర్చుల నిమిత్తం హెల్పింగ్‌హ్యాండ్స్ ద్వారా రూ.60వేలు చెక్కును ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ వి.విదాసు చేతులమీదుగా ప్రసాద్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్‌బ్రాంచి హెచ్‌వోడీ హెల్ఫింగ్‌హ్యాండ్ ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
= 70 km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
= 72 km/hr
Speed of Train N $= \frac{285}{5}$
= 57 km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
= 90 km/hr
Speed of Train P $= \frac{315}{3}$
= 105 km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
= 54.28% » 54%
4. (2) Speed of Train M on Monday
= 72 km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
= 70 km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
= 64.28% » 64%
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method

Mobile + 25%   Laptop − 15%
+5%
[5−(−15)] = 20%   [25 −5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
= 10 × 12 : 6 × 12 : 9 × 6
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
2 × 30 × 4 × 10 = 45 × 8 × d
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
= 4050
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35} =$ ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a-14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a-12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
$\Rightarrow (5b-6)(5b-12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+b) = 0$
$\Rightarrow (9a+27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 1\ 2 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర- మాయామాల్
న్యూప్యాలెస్ - దండుపాళ్యం-2
శ్రీకృష్ణ - గౌతమ్‌నంద
వెంకట్రామా - ఫిదా

భూమి హక్కు కల్పించడంలో సత్వర చర్యలు



మీ ఇంటికి మీభూమి సభలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ అనురాధ

గంపలగూడెం: అన్నంపెట్టే రైతుకు తన భూమిపై హక్కు కల్పించడంలో ఎటు వంటి ఆలస్యం చేయకూడదని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. బుధవారం మండలంలోని అనుముల్లంక గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన మీ ఇంటికి మీ భూమి గ్రామసభలో మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బంది లేకుండా చేసేందుకే వారి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలపారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి 30 రోజులపాటు మీ ఇంటికి మీ భూమి సభలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ దేశం ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాసు, జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు, వై. పుల్లయ్యచౌదరి, సర్పంచ్ వీరబాబు, తహసీల్దార్ ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

పోలిశెట్టిపాడు గ్రామంలో

ఎ.కొండూరు: పోలిశెట్టిపాడు గ్రామంలో నిర్వహించిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో ఆర్డీఓ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్డీఓ రంగయ్య మాట్లాడుతూ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు కావాలంటే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉండాలన్నారు. అన్నదమ్ములు రాసుకున్న అన్ రిజిస్ట్రేషన్ పార్టీషన్‌లు కానీ, అగ్రిమెంట్లు కానీ ఉంటే వాటిపై పట్టాదారు పాస్ పుస్తకాలు రావని స్పష్టం చేశారు. ఇప్పటికే అనేకమంది తెల్లకాగితాలతోనే పార్టీషన్‌లు రాసుకుంటున్నారని అలా కాకుండా పార్టీషన్‌లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

రైతు భూమి పరిశీలించిన ఆర్డీఓ



పోలిశెట్టిపాడు గ్రామంలో రైతు సాగుచేసుకుంటున్న భూమి వ్యవసాయేతర భూమిగా నమోదు అయ్యి గజాల్లో రిజిస్ట్రేషన్ అయ్యిందని స్థానిక రైతు సీహెచ్ వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేయడంతో ఆర్డీఓ స్వయంగా భూమిని పరిశీలించారు. గజాలల్లో నుంచి వ్యవసాయ భూమిగా మార్పు చేయిస్తామని రైతుకు హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో శ్మశాన వాటిక ఆక్రమణను తొలగించి అందులో నిర్మిస్తామని, ఆక్రమణలకు గురైన అసైన్డ్ భూములను స్వాధీనచేసుకుంటామ ని అన్నారు. ఆయనవెంట తహసీల్దార్ సురేష్‌కుమార్, ఆర్ఐ మోహనరావు, ఇతర రైతులున్నారు.

‘మీ ఇంటికి మీభూమి’లో అపరిష్కృత సమస్యల పరిష్కారం



తిరువూరు: గ్రామల్లో అపరిష్కృతంగా ఉన్న భూసమస్యలు, సరిహద్దు వివాదాలు తదితర సమస్యలు మీఇంటికి మీభూమి గ్రామ సభల్లో పరిష్కరించుకోవచ్చని తహసీల్దార్ జి.బాలకృష్ణా రెడ్డి అన్నారు. బుధవారం లక్ష్మీపురంలో మీఇంటికి మీభూమి గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. శ్మశానం అభివృద్ధిపై చర్చించారు. గ్రామంలో రైతుల సాగుభూములు ఆన్‌లైన్‌లో దేవాలయం భూములుగా చూపిస్తున్న సమస్యపై గ్రామానికి చెందిన రైతులు ఫిర్యాదు చెయ్యడంతో స్పందించిన తహసీల్దార్ రికార్డులు పరిశీలించారు. సాంకేతికపరమైన కారణంగా లక్ష్మీపురం సాగుభూములు గంపలగూడెం మండలం వినగడప వేణుగోపాలస్వామి ఆలయ భూములుగా ఆన్‌లైన్‌లో చూపిస్తున్న అంశాన్ని గుర్తించారు. ఈ సమస్య పరిష్కారంకోసం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి జరిగిన పొరపాటు వివరిస్తూ సంబంధిత అధికారులకు నివేదిక పంపేందుకు రికార్డులు సిద్ధంచేస్తున్నారన్నారు. గ్రామంలో పలువురు రైతులకు మంజూరు అయిన ఈపాస్‌పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు నెక్కడపు శ్రీనివాసరావు, డిప్యూటీతహసీల్దార్ అబ్దుల్ రఫీ. తదితరులు పాల్గొన్నారు.

చలో పార్లమెంట్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

గంపలగూడెం:: ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాం, ఆహార భద్రత చట్టం, భూసేకరణ చట్టాల అమలుపై ఆగస్టు 9న ఛలో పార్లమెంట్‌కు కదలి రండి సంబంధించిన వాల్‌పోస్టర్‌లను తోటమూల సీపీఎం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కార్మికసంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం నాయకుడు కుటుంబరావు, వెంకటేశ్వరరావు, వెంకటరత్నం, నాళ్ళ చిన్నసత్యంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తాగునీటి పంపు వద్ద మురుగు నీరు తొలగింపు



పంపువద్ద శుభ్రంచేసిన ప్రదేశం

తిరువూరు: స్థానిక రాజుపేటలో మురుగనీటిలో ఉన్న తాగునీటి పంపు దుస్థితిపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు పంపు వద్ద యుద్ధప్రాతిపదికన శుభ్రంచేశారు. గతనెల 27న మురుగునీటిలో తాగునీటిపంపు శీర్షికన కథనం ప్రచురితం అయ్యింది. ఈ కథనంపై స్పందించిన మున్సిపల్ అధికారులు ఈ ప్రాంతంలో మురుగునీరు నిల్వకుండా డ్రెయిన్ తీయ్యడంతో పాటు పంపువద్ద తాత్కాలికంగా మెరకచేసి ప్లేట్ వేశారు.

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

తిరువూరు: జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని ముష్టికుంట్ల జడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. హిందీసంఘ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత పింగళి చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం.బి.ప్రసాదరావు మాట్లాడుతూ జాతీయపతాక రూపకర్త పింగళి మన జిల్లాకుచెందిన వాడు కావటం మనకు గర్వకారణం అన్నారు. హిందీసంఘ్ అధ్యక్షుడు రేపాక రఘునందన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తోటమూల యూటీఎఫ్ కార్యాలయంలో

గంపలగూడెం: జాతీయ జెండా రూపశిల్పి పింగలి వెంకయ్య జయంతిని తోటమూల యూటీఎఫ్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసరావు, రవీంద్రబాబు, రామ్‌ప్రదీప్, కృష్ణయ్య, కోటేశ్వరరావు, వర్ధన్, ధర్మరాజు, ఆర్ మురళీ, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

ఎ.కొండూరు: మండలంలోని రేపూడి తండాలో ఇటీవల వేరేచోటకు బదిలీ అయిన ఉపాధ్యాయులను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. రేపూడి తండా పాఠశాలలో కె.కొండలరావు, పీడీ అనిల్‌కుమార్, కరీమున్నీసా, సుగుణకుమారి, రమాదేవిలు ఇటీవల జరిగిన బదిలీల్లో వేరేప్రాంతానికి బదిలీ అయ్యారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి వీరుచేస్తున్న సేవలను కొనియాడారు.

బీజేపీ నాయకుడి మృతి

తిరువూరు: బీజేపీ సీనియర్ నాయకుడు తాటికొండ కృష్ణమాచారి(70)ఆనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. భారతీయ జనసంఘ్‌లో చురుకుగా పాల్గొనేవారు, తదుపరి బీజేపీలో క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొంటు ప్రస్తుతం పట్టణంలోని అయిదో వార్డు బూత్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు, ఇతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. స్థానిక బీజేపీ నాయకులు వెంపాటి అబ్రహం, పోలేశాంతి, దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,అచ్యుతరావు తదితరులు కృష్ణమాచారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.



మున్సిపల్ కార్మికులధర్నా

తిరువూరు: మున్సిపాలిటీలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కార్మికుల జీవనోపాధిని దెబ్బతీసేలా ప్రభుత్వం జీవోల అమలుకు ప్రయత్నిస్తోందని సీఐటీయూ నాయకుడు ఆకుల రవి ఆరోపించారు. ప్రస్తుతం మున్సిపాలిటీలలో జీవోనెం.279, 159, 160 అమలుతో దీర్ఘకాలంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బందికి పనిభద్రత పోతుందన్నారు. ప్రజలపై కూడా అదనపు భారం పడుతుందన్నారు. కార్మికులకు నష్టదాయకమైన జీవోల అమలు నిలుపుదల చెయ్యాలని మున్సిపల్ కార్మికులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈఆందోళనలో బి.వెంకటేశ్వరరావు, నాగరాజు, కృష్ణవేణి,గురవయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నాగరాజుకు ఆర్థిక సాయం అందిస్తున్న సహచర మిత్రులు

విద్యార్థులు ఆర్థిక సాయం

విస్సన్నపేట: విస్సన్నపేట జిల్లాపరిషత్ హైస్కూల్లో 1996-97 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వపు విద్యార్థి ముళ్ళగిరి నాగరాజుకు సహచర విద్యార్థులు ఆర్థి సాయం అందజేసి అండగా నిలిచారు. ఇటీవల అనారోగ్యానికి గురైన నాగరాజు పరిస్థితి తెలుసుకున్న 95-96 సంవత్సరపు పూర్వవిద్యార్థులు విస్సన్నపేటలోని నాగరాజు ఇంటికి వెళ్ళి రూ.6వేలు నగదును, సరుకులు, బియ్యం మొదలైనవి అందజేసి ఆదుకున్నారు. తమ సహచరుడికి ఎటువంటి అవసరం ఏర్పడినా తామంతా అండగా నిలబడతామని ఈ సందర్భంగా నాగరాజు మిత్రులు తెలిపారు.



విజన్ సెంటర్ ఏర్పాటుకు కమిషనర్‌తో చర్చిస్తున్న సంస్థ ప్రతినిధులు

విజన్ సెంటర్ ఏర్పాటు సన్నాహాలు

తిరువూరు: పట్టణంలో ఎల్.వి.ప్రసాద్ కంటి వైద్యశాలకు చెందిన కంటి పరీక్ష కేంద్ర ఏర్పాటుకు(విజన్ సెంటర్) కమిషనర్ జి.రఘుకుమార్‌తో సంస్థ ప్రతినిధులు బుధవారం చర్చించారు. ఎంపి సుజనాచౌదరి నిధులుతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న కంటి సంబంధిత వ్యాధుల్ని పరీక్షించి అవసరం అయిన చికిత్స అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కేంద్ర ం భవనాన్ని పట్టణంలో ఏర్పాటు చేసేందుకు మున్సిపాలిటితో ఎంవోయూ ఒప్పందం తదితర అంశాలపై కమిషనర్‌తో విజన్‌సెంటర్ డెరెక్టర్ నిరంజన్‌కుమార్, కృష్ణమోహన్‌లు చర్చించారు.